సంగీత మేరు శిఖరాలు
రూ॥120/-
పేజీలు:138
నవచేతన పబ్లిషింగ్ హౌస్

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

ప్రజల దృష్టి మళ్లించడమే..
రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదును ఖండించిన కాంగ్రెస్

ఇండియన్ నేవీలోకి ఐఎన్ఎస్ నిపుణ్ జలప్రవేశం 07

శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

సంపుటి 09, సంచిక: 272 | మంగళవారం | 01-09-2026 | ఖమ్మం
Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00




ఫొటోలు కె.అనిల్ కుమార్



# పదపద.. ఢిల్లీ వెళ్దాం

## నేడు రామ్‌లీలా మైదానంలో 'బద్లావ్ జరూరీ హై' బహిరంగ సభ



రామ్ లీలా మైదానంలో సిపిఐ తెలంగాణ నేతలు

దేశం నలుమూల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్న సిపిఐ శ్రేణులు, ప్రజలు

ఒక రోజు ముందే పలు రాష్ట్రాల నుంచి దేశ రాజధానికి వేలాదిగా చేరుకున్న కార్యకర్తలు

బొమ్మగాని కిరణ్ కుమార్

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం జరగనున్న భారీ బహిరంగ సభకు రంగం సిద్ధమైంది. రామ్ లీలా మైదాన్ లో 'బద్లావ్ జరూరి హై' పేరుతో జరిగే ఈ జాతీయ స్థాయి సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అనేక సంవత్సరాల తర్వాత ఢిల్లీలో సిపిఐ ఇలాంటి భారీ బహిరంగ సభ నిర్వహిస్తుండడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే మారిన రాజకీయ పరిస్థితులలో సిపిఐ వైఖరి ఎలా ఉంటుందోనని జాతీయస్థాయిలో రాజకీయ వర్గాలు సైతం దీనిపట్ల ఆసక్తిగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశ నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారు. ఒకరోజు ముందే తరువాయి 12లో

రామ్ లీలా మైదాన్ లో మంగళవారం ఉదయం 9 గంటల నుండి బహిరంగ సభ ప్రారంభం కానుంది. తొలుత వివిధ రాష్ట్రాలకు చెందిన ఇప్టా, ప్రజానాట్య మండలి కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి. ఆ తర్వాత ఉదయం 10:30 గంటల నుంచి ప్రధాన సభ ప్రారంభమవుతుంది. సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రధానోపన్యాసం చేయనున్నారు. అలాగే సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్ జీత్ కౌర్, రామకృష్ణ పాండా, పి.సందోష్‌కుమార్, పల్లా వెంకట్‌రెడ్డి, ప్రకాష్ బాబు, గిరీష్ కుమార్ శర్మ, బీసీ కాంగో ఒక్కొక్కరు ఒక్కో అంశంపై ప్రసంగించనున్నారు.

# 6 లోగా కెసిఆర్ పదవికి రాజీనామా చేయాలి

- మండల కేంద్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు బైక్‌ర్యాలీలు నిర్వహించాలి
- 6వ తేదీన ఇందిరాపార్కు వద్ద ధర్నా చేయాలి
- వెయ్యిరోజుల్లో విధులకు హాజరు కాకుండా కెసిఆర్ రూ.1.24కోట్లు జీతం తీసుకున్నారు
- పని చేయకపోతే ఏ ఉద్యోగినైనా తీసేస్తారు
- గత పదేళ్ల పాలనపై మా వెయ్యిరోజుల పాలనపై చర్చకు సిద్ధం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- మూసీ నదిపై అంబర్‌పేట – ముసారాంబాగ్ వంతెన ప్రారంభం




ప్రజాపక్షం/హైదరాబాద్

తనకు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పోలికే లేదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. 'నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. నందికి పందికి ఉన్నంత వ్యత్యాసం ఉంది' అంటూ వ్యాఖ్యానించారు. మూసీ నదిపై నూతనంగా నిర్మించిన అంబర్‌పేట్ మూసారాంబాగ్ వంతెనను సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిహెచ్‌ఎంసి, ఎంఎంసి, సిఎంసిలకు సంబంధించిన నూతనం రూపొందించిన లోగోలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ ప్రజాపాలనకు వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బిఆర్‌ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెసిఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు. వెయ్యి రోజుల్లో గంట కూడా ప్రజల కోసం పని చేయని కెసిఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల్లో ఒక్క రోజు కూడా బయటకు రాని కెసిఆర్ ఎలాంటి విధులకు హాజరుకాకుండా కోటి 24 లక్షల జీతం తీసుకున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కెసిఆర్‌ను కాపాడటానికి సెక్యూరిటీ, తరువాయి 8లో




బిసి రిజర్వేషన్ల రోస్టర్ పాయింట్లపై ఉన్నతస్థాయి కమిటీ 03

## జాతీయ జలశక్తి సదస్సులో తెలంగాణ జలభద్రత నమూనా

దేశానికి దిశానిర్దేశం చేసేలా సమగ్ర జలవనరుల నిర్వహణా విధానం: మంత్రి ఉత్తమ్

ప్రజాపక్షం/హైదరాబాద్



దేశవ్యాప్తంగా సుస్థిర జలవనరుల నిర్వహణకు సమగ్ర కార్యాచరణ రూపొందించే లక్ష్యంతో సెప్టెంబర్ 1,2 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే జాతీయ జలశక్తి సదస్సులో తెలంగాణ తన సమగ్ర జలభద్రత నమూనాను దేశం ముందుంచనుందని నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేంద్ర–రాష్ట్రాల సమన్వయంతో సుస్థిర జలభద్రత సాధించేందుకు రాష్ట్రంలో చేపడుతున్న కార్యక్రమాలను సదస్సులో వివరించనున్నట్లు చెప్పారు. సచివాలయంలో సోమవారం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో జాతీయ సదస్సులో తెలంగాణ తరఫున సమర్పించనున్న ప్రజెంటేషన్‌పై మంత్రి చర్చించారు. రాష్ట్రంలో గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ, జలవనరుల జియోట్యాగింగ్, భూగర్భజలాల పర్యవేక్షణ, నిధుల వినియోగంలో పారదర్శకత, ఫలితాలపై జవాబుదారీతనం వంటి అంశాలను సమగ్రంగా ప్రస్తావించనున్నట్లు తెలిపారు. జియోట్యాగింగ్ ద్వారా ప్రతి పనిని పర్యవేక్షిస్తూ నిధుల వినియోగాన్ని పారదర్శకంగా ఉంచే విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపట్టిన చర్యలతో 25.70 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతో పాటు 9.70 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకుచర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. చెరువులు, కాలువలు, ఇతర జలవనరులను దీర్ఘకాలిక ప్రాతిపదికన పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకమైన గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను సమగ్రంగా సంరక్షించడం ద్వారా సాగునీరు, తరువాయి 8లో

## అగ్రిస్టాక్ అమలుకు రూ.175 కోట్ల ప్రోత్సాహకం

తెలంగాణకు నిధుల మంజూరు చేసేందుకు కేంద్రం ఆమోదం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్

అగ్రిస్టాక్ ఆధారిత డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ అమలులో తెలంగాణ మరో కీలక మైలురాయిని సాధించింది. అగ్రిస్టాక్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థలో తొలి మైలురాయిని పూర్తి చేసినందుకు రాష్ట్రానికి రూ. 175 కోట్ల ప్రోత్సాహక నిధులు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆగస్టు 31న జారీ చేసిన లేఖలో తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించి, నిర్దేశిత ప్రమాణాలు, నిబంధనలను రాష్ట్రం పూర్తి చేసిందని పేర్కొన్నట్లు మంత్రి తరువాయి 8లో



# సిఎం హోదాను కించపరచొద్దు

- స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రను మార్చే యత్నం
- ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణతో పెరిగిన ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు
- పర్మనెంట్ ఉద్యోగాలకు ఎసరు
- భాగవత్ వ్యాఖ్యలు స్వాగతిస్తున్నాం
- వ్యవస్థ వికేంద్రీకరణ జరగాలి

ప్రజాపక్షం/హైదరాబాద్

'ఎవరైనా వ్యాఖ్యలు చేసేటప్పుడు ముఖ్యమంత్రి హోదాను దృష్టిలో పెట్టుకోవాలి'. కాంగ్రెసును అధికారంలోకి తీసుకురావడానికి రేవంత్ రెడ్డి కష్టపడ్డారు. విమర్శలకు దూరంగా ఉండాలి. అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. వారికి సూచించారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం వంటి చారిత్రక ఘటనలకు కొత్త అర్థాలు ఆపాదిస్తూ రాజకీయ ఎజెండాకు అనుగుణంగా చరిత్రను మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు విద్య పూర్తైన తర్వాత కూడా యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు లభించడంలేదని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కారణంగా శాశ్వత ఉద్యోగాల స్థానంలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి చెల్లించే వేతనంతోనే పలువురు కాంట్రాక్ట్ కార్మికులను పనిచేయించుకుంటున్నారని విమర్శించారు.వీటన్నింటికి వ్యతిరేకంగా సిపిఐ 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఈ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో పాటు బిజెపి అనుసరిస్తున్న మత రాజకీయాలను నిరసిస్తూ సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో సెప్టెంబర్ 1న ఢిల్లీలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, తరువాయి 8లో

## బిజెపి కార్యాలయం ముట్టడికి యూత్ కాంగ్రెస్ యత్నం

- ఖర్గే పట్ల కాషాయపార్టీ తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు
- అమిత్‌షా రాజీనామా చేయాలంటూ డిమాండ్
- పలువురు నేతల అరెస్టు
- నల్లగొండలో కోమటిరెడ్డి నివాసంపై బిజెపి శ్రేణులు దాడి



ప్రజాపక్షం/హైదరాబాద్

బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడికి తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు యత్నించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో బిజెపి వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పట్ల బిజెపి వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాగే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించిన ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహించి తక్షణమే తన పదవికి తరువాయి 12లో

## తెలంగాణను గ్లోబల్ గ్రీన్‌హబ్‌గా తీర్చిదిద్దుతాం

- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమిట్
- ఐజిబిసి 25వ వార్షికోత్సవంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణను ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధితో పాటు సుస్థిర గ్రీన్ టెక్నాలజీలో ప్రపంచస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో పరిశ్రమలు, నిపుణులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) 25వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కొరియా, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణను తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. భారీ తరువాయి 12లో

## ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

కదులుతున్న బస్సులో 16 ఏళ్ల బాలికపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం




**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి నిర్భయ తరహా ఘటన చోటు చేసుకుంది. కదులుతున్న బస్సులో 16 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. ఆగస్టు తొలి వారంలో వర్షం పడుతున్న ఓ రాత్రి వేళ గ్రేటర్ నోయిడాలో బస్సు ఎక్కిన 16 ఏళ్ల బాలికపై కండక్టర్, డ్రైవర్ సామూహిక అత్యాచారం చేసి, సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కశ్మీరీ గేట్ వద్ద వదిలివేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో నిందితులిద్దరినీ అరెస్టు చేశారు. 2016 నాటి నిర్భయ సామూహిక అత్యాచారం, హత్య ఘటనను గుర్తుచేసే ఈ ఘటన ఆగస్టు 4 రాత్రి జరిగింది. అయితే దాదాపు 25 రోజుల తరువాత వెలుగు చూడడం గమనార్హం. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురికి చెందిన బాలిక, తన తల్లి మందలించడంతో మనస్తాపం చెంది ఇంటి నుంచి తరువాయి 12లో

# ఆర్‌ఎస్‌ఎస్ అధిపతి భాగవత్ సుభాషితాలు

''భారత్‌లో ముస్లింలు ఉండకూడదని హిందువు ఎవరైనా అనుకుంటే అతను హిందువుగా ఉండజాలడు.. ప్రజలు భిన్నమైన మతాలు అనుసరించవచ్చు. అయితే మానవాళి ఒక్కటే.. ప్రజల మత గుర్తింపుతో నిమిత్తం లేకుండా ఆశ్రయం కల్పించడమే భారతదేశ సాంప్రదాయం''. ఇవి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్‌లో ఆహుతులనుద్దేశించి శనివారం చేసిన ప్రసంగంలోని ఆణిముత్యాలు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆ సంస్థ భావజాల ప్రచారం, అపోహల తొలగింపు నిమిత్తం భాగవత్ కెనడా, బ్రిటన్ అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్ వచ్చారు. ''విశ్వజనీన ఐక్యత వేడుక'' పేరుతో బహుళ మతాలతో సంభాషణల వేదికగా అమెరికాలోని భారత సంతతిలోనే ఆర్‌ఎస్‌ఎస్ అభిమానులు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. హిందూ–అమెరికన్ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. వారిలో ఇతర మతాలవారూ ఉన్నారు. భారతీయ మూలాలున్న న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ వ్యాఖ్యలతో భాగవత్ సమావేశం ఒక సాధారణ సాయంత్రం ఇష్టాగోష్టి నుంచి భారతదేశం గూర్చిన రెండు విరుద్ధ భావాల మధ్య (హిందూ గుర్తింపు, బహుళత్వం) ఘర్షణ భావం కలుగజేసింది. 'ఆర్‌ఎస్‌ఎస్ ర్యాలీని నేను బలపరచను. కొందరిని దూరంగా ఉంచే' ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో నాకు లోతైన వ్యతిరేకత ఉంది అని ఆయన అన్నారు. అయితే సమావేశం జరుపుకోవడాన్ని ఆయన వ్యతిరేకించలేదు. 'అది ప్రైవేటు స్థలం ' అన్నారు. మమ్దానీ ముస్లిం కావడం వల్లనో, లేక గాజా, ఇజ్రాయెల్ పట్ల భారత ప్రభుత్వ వైఖరి పాలస్తీనీయన్‌లకు అనుకూలంగా లేకపోవడం వల్లనో ఆయన ఈ వ్యాఖ్యలు చేయలేదు. అతను ఇండియన్–అమెరికన్. తల్లి హిందువు –ప్రసిద్ధ సినీ నిర్మాత, దర్శకురాలు మీరా నాయర్. ఆమె ఒక ముస్లిం ప్రొఫెసర్‌ను వివాహం చేసుకున్నారు. ఆ కుటుంబం ఉగాండా నుంచి అమెరికాకు వలస వచ్చింది. మమ్దానీ న్యూయార్క్‌లో పెరిగారు, తన తండ్రి ఇస్లాం మతాన్ని స్వీకరించారు. భారతదేశం బహుళత్వం కలదని, లౌకిక రిపబ్లిక్ అని, భారత్‌కు చెందిన ప్రతీ ఒక్కరికి అందులో స్థానం ఉందని తన కుటుంబం నుంచి ఆయన నేర్చుకున్న భావాలు ఆయన ఆలోచనను ప్రభావితం చేశాయి. అయితే ఆర్‌ఎస్‌ఎస్ వారికి ఆయన పొడ గిట్టదు.

అదలా వుంచుదాం. భాగవత్ న్యూయార్క్ సమావేశానికి 39 అమెరికా రాష్ట్రాల్లోని 853 నగరాల నుంచి దాదాపు 5వేల మంది హిందు అభిమానులు హాజరైనారు. అంతర్‌మత సమావేశం అయినందున 30 దేశాల నుంచి పాల్గొన్న 180 మంది మత నాయకులు ఐదు అంశాల తీర్మానాన్ని భాగవత్‌కు అందజేసినట్లు 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వార్త తెలియజేస్తున్నది. ద్వేషాన్ని లేదా హింసను సమర్థించడానికి మతాన్ని ఉపయోగించడాన్ని ఆ తీర్మానం తిరస్కరించింది. కాగా భాగవత్ భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ డిఎన్‌ఎలోనే ఉందని అంటూ, ''ధర్మ అనేది విభేదాలు సృష్టించకుండా ప్రతిదాన్ని ఐక్యం చేసే, సమర్థించే, సమతులనం చేసే సూత్రం. భిన్నత్వాన్ని మెచ్చుకోవాలి, గౌరవించాలి. అంతా ఒక్కటే అనే భావనను సజీవంగా ఉంచుకోవాలి'' అని సెలవిచ్చారు. భిన్నత్వంలో ఏకతను భారత్ సాధించడం, ప్రపంచం సాధించేటట్లు చేయడం భారత్ కర్తవ్యం, అని స్వామి వివేకానంద చెప్పారని ఆయన ఉదహరించారు. ముస్లింలు భారతదేశంలో ఉండరాదని కోరుకునేవారు హిందువు కాజాలడని ఈ సందర్భంగా హితోపదేశం చేశారు.

మోహన్ భాగవత్‌గారు ఈ హితోపదేశాలు, సూక్తులు భారతదేశంలో ప్రచారం చేసి ఉంటే ఆర్‌ఎస్‌ఎస్‌పై హిందూ మతోన్మాద సంస్థ అనే ముద్ర పడి ఉండేది కాదు. దేశంలో, ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారం వెలగబెడుతున్న గత 12 సంవత్సరాల్లో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పరివారం సృష్టించిన మత ద్వేషం, విభజన, దౌర్జన్యాలు, కలుషిత వాతావరణం ఏర్పడి ఉండకపోను! అందువల్ల ఆర్‌ఎస్‌ఎస్ స్వభావాన్ని మసిపూసి మారేడుకాయ చేయలేరు. ఆర్‌ఎస్‌ఎస్‌ను సాధు జంతువుగా చిత్రించడానికి భాగవత్ విదేశాల్లో ఎన్ని శాకాహార మాటలు చెప్పినా స్వదేశంలో దాని సిద్ధాంతం, ఆచరణ హిందూ మతాధిపత్యం, పరమత ద్వేషం అనేది కప్పి పుచ్చజాలరు.

ముస్లింలు, క్రైస్తవులు భారత దేశంలో నివసించడాన్ని ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకించడం లేదు. వారి ఆరాధన ప్రదేశాలు విదేశాల్లో (మక్కా, జెరూసలెం) ఉన్నందున వారు ఈ దేశంలో రెండవ తరగతి పౌరులుగా ఉండాలన్న గురు గోల్వాల్కర్ హితోపదేశాన్ని భాగవత్ బహిరంగంగా త్రోసిపుచ్చగలరా? మత హింస కారణంగా పాకిస్తాన్ మినహా అరడజను ఇరుగుపొరుగు దేశాల నుంచి వలస వచ్చిన హిందువులకే పౌరసత్వం అంటున్న పౌరసత్వ (సవరణ) చట్టాన్ని ఆమోదించింది వారి నరేంద్ర మోదీ ప్రభుత్వమే కదా? గోమాంసం భక్షిస్తున్నారనో, ఆవుల్ని తరలిస్తున్నారనో ముస్లిం వ్యాపారులను దారి కాచి దాడి చేసి చంపుతున్నది వారి విహెచ్‌పి వారే కదా? కేంద్రంలో, దాదాపు 16 రాష్ట్రాల్లో స్వయంగా అధికారంలో ఉన్న బిజెపి ఒక్క ముస్లిం కైనా పార్టీ టికెట్ ఇచ్చిందా? ఉత్తరప్రదేశ్‌లో యోగి ప్రభుత్వం ముస్లింలపై బుల్డోజర్ రాజ్యం సాగిస్తుంటే, లేదా పలు రాష్ట్రాల్లో చర్చీలపై దాడులు జరుగుతుంటే భాగవత్ గారు మందలించారా? భిన్నత్వంలో ఏకత్వం బోధించారా?

అమెరికా ప్రభుత్వానికి చెందిన 'అంతర్జాతీయ మత స్వేచ్ఛపై యుఎస్ కమిషన్' (యుఎస్‌సి ఐఆర్‌ఎఫ్) ప్రతిఏటా దాని నివేదికల్లో భారత్‌లో మత స్వేచ్ఛకు జరుగుతున్న విఘాతాన్ని ఎత్తిచూపుతోంది. 'ఆందోళన కలిగిస్తున్న దేశం'గా ప్రకటించాలని అది కోరుతున్నది. భారత్‌ను మత స్వేచ్ఛ విషయంలో బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆ నివేదిక అమెరికా విదేశాంగ శాఖను కోరింది. ముస్లింలు, క్రైస్తవులు వంటి మత మైనారిటీలపై దాడులు చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, రా (గూఢచారి సంస్థ) సహా కొన్ని సంస్థలు, నాయకులపై ఆంక్షలు విధించాలని కోరింది. సిఎఎ, యుఎపిఎ, గోవధ నిషేధం, మతమార్పిడి చట్టాల వంటివి వివక్ష వాతావరణం సృష్టిస్తున్నాయని, విమర్శకుల గొంతు నొక్కుతున్నాయని పలు అమెరికన్ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యుఎస్‌సి ఐఆర్‌ఎఫ్ నివేదికలను మన విదేశాంగ శాఖ త్రోసిపుచ్చుతూ, మన ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని, బహుళ సంస్కృతుల చట్రాన్ని వక్కాణించనంత మాత్రాన అభిప్రాయాలు మారవు కదా. అందువల్ల, భాగవత్ మాడిసన్ స్క్వేర్ ప్రవచనాల్లో ఏమాత్రం నిజాయితీ ఉన్నా, వాటిని స్వదేశంలో బోధించాలి, మోదీ ప్రభుత్వ విభజనవాద విధానాలను సరిదిద్దాలి. ఆర్‌ఎస్‌ఎస్ స్వయంగా బోధిస్తున్న 'హిందూ రాష్ట్ర' ప్రచారాన్ని విరమించుకొని, భారత రాజ్యాంగం పీఠికలో ప్రకటించిన రిపబ్లిక్ లక్ష్యాలకు నిబద్ధం కావాలి. ఆయన దగాకోరుతనాన్ని అర్థం చేసుకోలేని అమాయకులు కారు ఈ దేశ ప్రజలు. ●



## బిహార్‌లో కుప్పకూలిన శాంతి భద్రతలు

**బిహార్‌లో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలాయి. మద్యపాన నిషేధిత రాష్ట్రంలో కల్తీ మద్యానికి పలువురు ప్రాణాలు కోల్పోతుండటం దురదృష్టకరం. అధికార యంత్రాంగ నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. వెనకబడిన తరగతుల పేదలే బలవుతున్నారు. కల్తీ సారా తయారు చేస్తున్నారంటూ వారినే జైలుకు పంపుతున్నారు.**

– ఆర్‌జెడి వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వి యాదవ్ ●

## ఓ వైపు 'మేక్ ఇన్ ఇండియా'.. మరోవైపు ప్రభుత్వ రంగ ఉపసంహరణ!

దేశీయ తయారీని పెంచాలి.. విదేశీ దిగుమతులపై ఆధారపడకూడదు.. దేశంలోనే పరిశ్రమలు విస్తరించాలి.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.. భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాలి. ఈ లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా'కు పెద్దపీట వేస్తోంది. దేశం స్వావలంబన దిశగా సాగుతోందని చెబుతోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతుల విస్తరణను అభివృద్ధికి సూచికలుగా చూపిస్తోంది. దేశంలో తయారీ రంగం బలపడటం, కొత్త పరిశ్రమలు రావడం, ఉద్యోగాలు పెరగడం స్వాగతించాల్సిన పరిణామాలే. అయితే ఇదే సమయంలో దశాబ్దాలుగా దేశ పారిశ్రామిక నిర్మాణానికి పునాదులుగా నిలిచిన ప్రభుత్వ రంగ సంస్థలపై అనుసరిస్తున్న విధానం మాత్రం మరో చర్చకు తావిస్తోంది. ప్రజల పన్నుల సొమ్ముతో, ప్రభుత్వ పెట్టుబడులతో, దశాబ్దాల కృషితో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించాయి. ఎల్ఐసీ, కోల్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జీఐసీ, ఐఆర్ఎఫ్‌సీ, కొచ్చిన్ షిప్‌యార్డ్ వంటి సంస్థలు కేవలం వ్యాపారసంస్థలు మాత్రమే కాదు. వ్యూహాత్మక రంగాలకు అండగా నిలుస్తూ లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న వ్యవస్థలు.అలాంటి సంస్థలను మరింత బలోపేతం చేసి, ఆధునీకరించి, దేశీయ తయారీకి ఉపయోగపడేలా చేయాల్సిన సమయంలో వాటిలో పెట్టుబడులను ఉపసంహరించడం ఎంతవరకు సమంజసం? ప్రభుత్వ రంగ సంస్థల్లో 78 శాతం వరకు పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల నగదీకరణ ద్వారా రూ.62,124 కోట్లు సమీకరించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? తక్షణ ఆర్థిక వనరుల కోసం ప్రజా ఆస్తుల వాటాను తగ్గించడం దీర్ఘకాలంలో దేశ ప్రయోజనాలకు ఎంతవరకు ఉపయోగపడుతుంది? అనేది పరిశీలిస్తే ఇక్కడే 'మేక్ ఇన్ ఇండియా' అసలు పరీక్షకు వస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థల్లో లోపాలు ఉంటే వాటిని సరిచేయాలి. నష్టాలకు కారణాలను గుర్తించాలి. నిర్వహణలో మార్పులు తీసుకురావాలి. ఆధునిక సాంకేతికతను అందించి ఉత్పాదకతను పెంచాలి. మార్కెట్‌కు అనుగుణంగా సంస్థలను తీర్చిదిద్దాలి. సంస్థను బలోపేతం చేయడం కంటే దాని వాటాను విక్రయించడం సులభమైన మార్గంగా మారకూడదు. అభివృద్ధి అంటే కేవలం జీడీపీ పెరగడం కాదు. ఆర్థిక వృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలి. కుటుంబ ఆదాయం పెరగాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రైతుకు గిట్టుబాటు ధర, కార్మికుడికి భద్రత, ప్రజలకు అందుబాటులో విద్య, వైద్యం లభించాలి. నిత్యావసరాల ధరలు కుటుంబ ఆదాయానికి అందుబాటులో ఉండాలి. అప్పుడే ఆర్థిక వృద్ధి ప్రజల జీవితాల్లో కనిపిస్తుంది. ప్రభుత్వరంగ సంస్థలను బలహీనపరచడం కాకుండా వాటిలోని లోపాలను సరిచేసి, పెట్టుబడులు పెట్టి, సాంకేతికంగా ఆధునీకరించి పోటీకి తట్టుకునే స్థాయికి తీసుకెళ్లడం కూడా 'మేక్ ఇన్ ఇండియా'లో భాగం కావాలి. అభివృద్ధి అంటే ప్రజా ఆస్తులను విక్రయించి వచ్చిన మొత్తాన్ని ఖర్చు చేయడం మాత్రమే కాదు. ఉన్న ఆస్తులను మరింత విలువైనవిగా మార్చి, తరతరాలకు సంపద, ఉపాధి, పారిశ్రామిక బలం అందించడం కూడా అభివృద్ధే. 'మేక్ ఇన్ ఇండియా'కు నిజమైన అర్థం రావాలంటే దేశంలో తయారీ పెరగడంతో పాటు దేశీయ పారిశ్రామిక సంస్థలు కూడా బలపడాలి. ప్రజా ఆస్తులపై నిర్ణయాలు తక్షణ ఆదాయాన్ని కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని ఉండాలి. అప్పుడే అభివృద్ధి నిజమైన అర్థంలో ప్రజల జీవితాల్లో కనిపిస్తుంది.

– కోగిల చంద్రమౌళి
9573187218

# అమెరికా తలుపులు మూసుకుంటున్నాయా?

అమెరికా అంటే మన పిల్లలకు ఒక దేశం కాదు.. ఒక కల. ఆ కల కోసం జగిత్యాల నుంచి జగ్గయ్యపేట వరకు.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు.. దేశంలోని ఎన్నో కుటుంబాలు తమ పిల్లల అమెరికా చదువుల కోసం పొలాలు అమ్మి, అప్పులు చేసి, బ్యాంకుల్లో విద్యా రుణాలు తీసుకుని తమ భవిష్యత్తును పణంగా పెడుతున్నాయి. చదువు.. ఆ తర్వాత ఉద్యోగం.. అక్కడే జీవితం. గత మూడు దశాబ్దాలుగా నడుస్తున్న ఈ దారిలో ఇప్పుడు బోర్డులు మారుతున్నాయి. త్వరగా రండి.. లేకపోతే కష్టం అనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

రెండు పరిణామాలు ఇప్పుడు ప్రతి ఇంట్లో చర్చకు వస్తున్నాయి. ఒకటి.. సెప్టెంబర్ 15లోపు అమెరికా చేరుకోవాలన్న హడావుడి. రెండోది.. హెచ్1బీ వీసాకు ఏకంగా 1,03,265 డాలర్ల అదనపు రుసుము ప్రతిపాదన.

ఆగస్టు 24న అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ ఫెడరల్ రిజిస్టర్‌లో ఉంచిన ప్రతిపాదన ప్రకారం, సాధారణ హెచ్1బి రుసుముకు అదనంగా ఈ భారీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. సాధారణ 65 వేల వీసాల పరిమితితోపాటు అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఉన్నత డిగ్రీ పొందిన వారికి కేటాయించే మరో 20 వేల వీసాలకూ ఇది వర్తించనుంది. అయితే వీసా పరిమితి నుంచి మినహాయింపు పొందిన దరఖాస్తులకు ఈ అదనపు రుసుము వర్తించదు. ఇది ఇంకా తుది చట్టం కాదు. 30 రోజుల ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అసలు ఆలోచించాల్సింది లక్ష డాలర్ల గురించి మాత్రమే కాదు. ఒక మనిషి ప్రతిభకు ఇంతటి ధర కడితే దాని ప్రభావం ఏమిటన్నదే.

**భారతీయులకే ఎందుకు ఎక్కువ ప్రభావం?**

హెచ్1బి వీసా దరఖాస్తుల్లో భారతీయుల వాటా అత్యధికం. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆమోదిత హెచ్1బి పిటిషన్లలో భారతీయుల వాటా దాదాపు 71 శాతంగా ఉంది. అందుకే అమెరికా వలస విధానంలో చిన్న మార్పు వచ్చినా దాని ప్రకంపనలు ముందుగా భారతదేశంలోనే కనిపిస్తాయి.

అమెరికా చిన్న దగ్గు తీసినా.. మనకు జలుబు చేసినట్టే! ఇది కేవలం వీసా సమస్య కాదు. అమెరికాలో చదువుతున్న విద్యార్థి వెనుక ఒక కుటుంబం ఉంటుంది. ఒకరి కల కోసం తల్లిదండ్రుల పొదుపు, బ్యాంకు రుణం, ఆస్తి, అప్పు.. అన్నీ పెట్టుబడిగా మారతాయి. చదువు పూర్తయ్యాక ఉద్యోగం వస్తే ఆ రుణం తీర్చుకోవచ్చు. లేకపోతే అదే కుటుంబానికి ఆర్థిక భారం అవుతుంది. అందుకే అమెరికా విధానంలో వచ్చే ప్రతి మార్పును భారతీయ కుటుంబాలు ఇంత తీవ్రంగా గమనిస్తున్నాయి.

**ఈ బంధం నిన్న మొన్నటిది కాదు**

అమెరికా–భారత విద్యాబంధానికి స్వాతంత్ర్యం తర్వాతే అధికారికంగా బలమైన పునాది పడింది. 1950లో భారత్, అమెరికాల మధ్య విద్యా మార్పిడి కార్యక్రమాలకు సంస్థాగత బాట ఏర్పడింది. ఆ తర్వాత ఉన్నత విద్య, పరిశోధన, విజ్ఞాన రంగాల్లో ఇరు దేశాల అనుబంధం పెరిగింది. మొదట కొద్దిమంది విద్యార్థుల ప్రయాణంగా మొదలైన ఈ ప్రవాహం కాలక్రమంలో భారీ విద్యా ఉద్యమంగా మారింది.

సాంకేతిక విద్య, సమాచార సాంకేతిక రంగాల విస్తరణతో అమెరికా భారతీయ యువతకు మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా మారింది. చదువు తర్వాత శిక్షణ, ఉద్యోగం, పరిశోధన, వృత్తి అవకాశాలు ఈ సంబంధాన్ని మరింత బలపరిచాయి. 2024–25 విద్యా సంవత్సరంలో అమెరికాలో 3,63,019 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారంటే ఈ అనుబంధం ఎంత విస్తరించిందో అర్థమవుతుంది. ఇప్పుడు అదే ప్రయాణం కొత్త నిబంధనల ముందు నిలబడింది.




**సెప్టెంబర్ 15.. ఎందుకీ హడావుడి?**

ఎఫ్1 విద్యార్థులు, జె1 విద్యావేత్తల ప్రవేశానికి సంబంధించి అమెరికా కొత్త విధానాన్ని తీసుకొస్తోంది. ఇప్పటి వరకు ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానానికి బదులుగా నిర్దిష్ట కాలపరిమితి విధించే నిబంధన సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి రానుంది. కొత్త విధానంలో అమెరికాలోకి ప్రవేశించే వారికి కోర్సు వ్యవధి లేదా నిర్ణయించిన గరిష్ఠ కాలానికి అనుగుణంగా గడువు ఉంటుంది. అదనపు సమయం అవసరమైతే ప్రత్యేక ప్రక్రియను అనుసరించాల్సి రావచ్చు.

అందుకే కొన్ని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ విద్యార్థులకు సెప్టెంబర్ 15లోపు అమెరికా చేరుకోవాలని సూచిస్తున్నాయి. విదేశీ చదువు అంటే కేవలం తరగతులు, పరీక్షలతో ముగిసేది కాదు. పరిశోధన, ప్రాజెక్టులు, శిక్షణ, ఉద్యోగ అన్వేషణకు సమయం అవసరం. ప్రతి దశలో కొత్త అనుమతులు, అదనపు వ్యయాలు పెరిగితే మధ్యతరగతి కుటుంబాలపై భారం తప్పదు.

దీనికి తోడు ఎఫ్1 విద్యార్థుల ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్‌పైనా భారీ రుసుము విధించే ఆలోచనపై చర్చ జరుగుతోంది. అది అమల్లోకి వస్తే చదువు తర్వాత అమెరికాలో పని అనుభవం పొందాలనుకునే విద్యార్థులకు మరో ఆర్థిక అడ్డంకి ఏర్పడుతుంది.

ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. అమెరికా ప్రపంచంలోని ప్రతిభావంతులను ఆకర్షించి దాని ఆర్థిక వ్యవస్థకు ఉపయోగించుకుంటూ వచ్చింది. ఇప్పుడు వీసా రుసుములు, కఠిన నిబంధనలు పెరిగితే ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర దేశాల వైపు మళ్లే అవకాశం కూడా ఉంది. కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. అమెరికా విధాన మార్పులు చివరకు అమెరికాకు ఎంత ప్రయోజనం ఇస్తాయో కాలమే చెప్పాలి.

**అసలు మనం మర్చిపోతున్న ప్రశ్న**

అమెరికా వెళ్లడం తప్పు కాదు. ఉన్నత విద్య చదవడం తప్పు కాదు. మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడటం కూడా తప్పు కాదు. ప్రపంచాన్ని చూడాలి. కొత్త సాంకేతికత నేర్చుకోవాలి. మంచి జీవితం నిర్మించుకోవాలి. కానీ ఆ ప్రయాణంలో మనుషులను, ముఖ్యంగా మనల్ని పెంచిన తల్లిదండ్రులను మర్చిపోవడం మాత్రం విజయానికి కొలమానం కాకూడదు.

ఒక తండ్రి తన కొడుకును అమెరికా పంపడానికి జీవితమంతా కష్టపడతాడు. పొలం అమ్ముతాడు.. అప్పు చేస్తాడు.. బ్యాంకులో విద్యారుణం తీసుకుంటాడు.. తన సౌకర్యాలను త్యాగం చేస్తాడు. కొడుకు అక్కడ స్థిరపడిన తర్వాత నెలకు రెండు వీడియో కాల్స్‌తో బంధం ముగిసిపోకూడదు.

తండ్రికి అనారోగ్యం వచ్చినా.. తల్లి ఆస్పత్రిలో ఉన్నా.. పక్కన ఉండలేని పరిస్థితి రావచ్చు. చివరికి వారు కన్ను మూస్తే చివరి చూపు కూడా చూడలేక వీడియో కాల్‌లో అంత్యక్రియలు చూసే దుస్థితి ఏ తల్లిదండ్రులకూ రాకూడదు.

అదే కొడుకు, కోడలికి సంతానం పుడితే మాత్రం తల్లిదండ్రులే గుర్తుకొస్తారు. డెలివరీ సమయంలో అమెరికా వెళ్లాలి. నెలల తరబడి వండి పెట్టాలి. మనవడిని చూసుకోవాలి. కోడలికి అండగా నిలవాలి. బాధ్యత పూర్తయ్యాక మళ్లీ స్వదేశానికి రావాలి.

ఇది కుటుంబబంధమా? లేక అవసరానికి అనుగుణంగా బంధాలను ఉపయోగించుకునే జీవనవిధానమా?

డబ్బు కావాలి.. భవిష్యత్తు కావాలి. కానీ కన్నవారిని కన్నీళ్లలో వదిలి సంపాదించే డాలర్లకు విలువ ఎంత? మన సంస్కృతిలో తల్లిదండ్రులను ప్రత్యక్ష దైవాలుగా భావిస్తాం. ఆ దైవాల చివరి రోజుల్లో పక్కన నిలబడలేని దూరం మన అభివృద్ధికి ప్రశ్నార్థకం కాకూడదా?

అమెరికా వెళ్లడం తప్పు కాదు. కానీ కన్నవారిని కన్నీళ్లలో వదిలి అక్కడ స్థిరపడటమే విజయమా? అన్న ప్రశ్న ప్రతి కుటుంబం తనను తాను అడగాలి.

**మన పిల్లలకు స్వదేశంలోనే భవిష్యత్తు లేదా?**

ఇది అమెరికాను నిందించే ప్రశ్న కాదు. మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన సమయం. మన పిల్లలు మంచి ప్రయోగశాల కోసం, మంచి విశ్వవిద్యాలయం కోసం, మంచి ఉద్యోగం కోసం ఎందుకు ఏడు సముద్రాలు దాటాలి? ప్రపంచస్థాయి విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలు, సాంకేతిక సంస్థలు, అధిక నైపుణ్య ఉద్యోగాలు మన దేశంలోనే ఎందుకు పెరగకూడదు?

ప్రభుత్వాలు విద్యపై ఖర్చు పెంచాలి. పరిశోధనకు ప్రోత్సాహం ఇవ్వాలి. విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలి. యువతకు ఉద్యోగాలు సృష్టించాలి. అప్పుడు అమెరికా వెళ్లడం ఒక తప్పనిసరి మార్గం కాకుండా ఒక ఎంపిక మాత్రమే అవుతుంది.

చివరిగా ఒక్క మాట.. అమెరికా తలుపులు పూర్తిగా మూసుకోలేదు.. కానీ వాటి నిబంధనలు మారుతున్నాయి. ఇక ముందు ప్రతిభతోపాటు ఆర్థిక స్థోమత, నిబంధనల అవగాహన, సరైన సమయ నిర్ణయం కూడా అవసరమవుతాయి. అమెరికా నిబంధనలు మన పిల్లల కలలను పరీక్షిస్తున్నాయి. కానీ అవి మనకు వేస్తున్న అసలు ప్రశ్న మరొకటి

మీ పిల్లల భవిష్యత్తును మీ దేశంలోనే మీరు నిర్మించగలరా? దీనికి సమాధానం అమెరికా చెప్పదు. మనమే చెప్పుకోవాలి.

– శ్రీశైలం దూడం
9133947176

# బిజెపి – అకాలీదళ్‌లలో 'పెద్దన్న పాత్ర'పై పోటీ

పంజాబ్‌లో పూర్వపు మిత్రపక్షాలు బిజెపి–శిరోమణి అకాలీదళ్ విడిపోయిన బంధం పునరుద్ధరణ క్రమంలో ఉన్నట్లు వార్తలు ప్రచారంలో ఉండగా, 2027 అసెంబ్లీ ఎన్నికల కోసం సీట్ల పంపిణీపై చర్చలు లాంఛనంగా ఆరంభం కాకమునుపే ఆ పునరైక్యత అవకాశం ఇబ్బందిలో పడింది.

ఆ ఇబ్బంది భావజాలం సమస్య కాదు. వ్యవసాయ చట్టాలపై విభేదాలతో 2020లో విడిపోయిన చరిత్ర కాదు. అది గణాంకం – ఎవరు సీనియర్ భాగస్వామి హోదా పొందాలన్నది అన్నిటికన్నా ముఖ్యం. పాత అలయెన్స్ పునరుద్ధరణ కోరుకుంటున్నట్లు అకాలీదళ్ సంకేతాలు పంపుతున్నది. పంజాబ్‌లో తమ దీర్ఘకాలిక రాజకీయ అస్థిత్వాన్ని గుర్తించాలని షరతు పెడుతున్నది. అయితే ఇంకెంతమాత్రం జూనియర్ భాగస్వామిగా ఉండటానికి బిజెపి సిద్ధంగా లేదు. పంజాబ్ అసెంబ్లీలోని 117 సీట్లలో ఒకప్పుడు అకాలీదళ్ 94 సీట్లకు పోటీచేయగా, బిజెపి 23కు మాత్రమే పోటీ చేసింది. కాగా, తమ పార్టీ విస్తరించిందని, అందువల్ల ఇప్పుడు 'పెద్దన్న' స్థానం కావాలని బిజెపి నాయకులు పట్టుబట్టుతున్నారు. ఈ డిమాండ్ అలయెన్స్‌కు పెద్ద ఇబ్బందిగా తయారైంది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) బి.ఎల్ సంతోష్ ఇటీవల పంజాబ్ పర్యటనలో స్పష్టమైన సంకేతం ఇచ్చారు. బిజెపి ఈ పర్యాయం మొత్తం 117 సీట్లకు పోటీ చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆగస్టు 24న పటియాలాలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ''పంజాబ్ మార్పుకు సిద్ధంగా ఉంది. ఆ మార్పును వాస్తవం చేయటానికి బిజెపి సిద్ధంగా ఉంది'' అన్నారు. అది ఆత్మవిశ్వాస ప్రకటనే కాదు, అకాలీలకు రాజకీయ సవాలు కూడా. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో 2 సీట్లు మాత్రమే గెలుపొందిన పార్టీ, 2024లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటూ దక్కించుకోలేని పార్టీ ఈ ప్రకటన చేయటం వాస్తవికత కన్నా ఎన్నికల సాహసం అనాలి. అకాలీదళ్‌కు తమ్ముడిగా ఉండటానికి బిజెపి సిద్ధంగా లేదు. పంజాబ్‌లో బిజెపి వ్యూహం దశాబ్దాలుగా



అకాలీదళ్ గ్రామీణ సిక్కు, జాట్ సిక్కు పునాదిపై ఆధారపడి ఉంది. బిజెపి ప్రధానంగా పట్టణ ఓట్లపై కేంద్రీకరించి గ్రామీణ ఓట్లకు అకాలీదళ్‌పై ఆధారపడింది. వ్యవసాయ చట్టాలపై వివాదంతో అకాలీదళ్ 2020లో ఎన్‌డిఎ నుంచి వైదొలిగినపుడు ఆ ఏర్పాటు కూలిపోయింది. ఈ తెగతెంపులకు మూల్యం చెల్లించుకోవాల్సి వుంటుందని రెండు పార్టీలు ఆ తర్వాత గుర్తించాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 117 సీట్లలో 92, ఓటులో 42 శాతం తన ఖాతాలో వేసుకుంది. కాంగ్రెస్‌కు 18, అకాలీదళ్‌కు 3, బిజెపికి 2 సీట్లు దక్కాయి. ఆ తర్వాత అకాలీలకు తోకగా ఉండదలచుకోని బిజెపి తన సొంత పార్టీ నిర్మాణానికి ప్రయత్నించింది. ఇతర పార్టీల నుంచి నాయకులను, కార్యకర్తలను ఆకర్షించింది. తమ సాంప్రదాయక పట్టణ పాకెట్లను విస్తరించుకుంటున్నది. ఆ నిర్మాణ విస్తరణ బిజెపి సీట్ల బేరానికి ఇప్పుడు ప్రాతిపదికగా ఉంది. అయితే తనకు తాను సొంతంగా మెజారిటీ తెచ్చుకోగల స్థితి బిజెపికి లేదు.

2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కనువిప్పు కలిగించే ఒక వాస్తవం వెల్లడించాయి. రాష్ట్రంలోని 13 పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ 7, ఆప్ 3, అకాలీదళ్ 1 గెలుచుకోగా ఇద్దరు ఇండిపెండెంట్లు గెలుపొందారు. అయితే బిజెపికి ఒక్క సీటు దక్కకపోయినా 18.56 శాతం ఓట్లు లభించాయి. అందువల్ల తమ ఓటు భౌగోళికంగా విస్తరించిందని, బలమైన పార్టీ నిర్మాణం ఓట్లను అసెంబ్లీ సీట్లుగా మార్చగలదని బిజెపి భావిస్తోంది. అయితే మెజారిటీ సంపాదించటానికి అవి ఏమాత్రం సరిపోవు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితి ఎంతో క్లిష్టంగా ఉంది. రాజకీయ పరిశీలకులు తరచూ వ్యాఖ్యానిస్తున్నట్లు ఇది కేవలం నాలుగు పార్టీల క్రమంగా లేదు. ఆప్, కాంగ్రెస్, ఎస్ఎడి, బిజెపిలను కచ్చితంగా 1–2–3–4 స్థానాలుగా నిర్ధారించే సాధికారికమైన ''గ్యాలప్ పోలింగ్'' లేదు. అందువల్ల పోటీలను అస్పష్టస్థితి, ఊహించలేని స్థితిగా వార్తా కథనాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఆప్ మరో పదవీకాలం కోరుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ 'ప్రభుత్వ వ్యతిరేకత'పై ఆధారపడుతోంది. అకాలీదళ్ తమ పాత పునాది తిరిగి పొందే ప్రయత్నంలో ఉంది. బిజెపి నిర్మాణం విస్తరించినా అది ఇప్పటికీ తక్కువ ప్రభావం కలిగిన పార్టీయే.

– టి.ఎస్.అశోక్

## ముఖ్యమంత్రికి నిరాకరణను

# తెలంగాణ గడ్డ సహించదు

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను కేంద్ర ప్రభుత్వం అనుమతించక పోవడం రాజకీయ దురుద్దేశపూరితమే కాకుండా, ఒక విధంగా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. ఆయన పర్యటనకు కొద్ది రోజుల ముందు గుజరాత్ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతించి, రేవంత్‌రెడ్డికి నిరాకరించడం సంకుచితత్వాన్ని సూచిస్తున్నది. ఇద్దరు ముఖ్యమంత్రుల పర్యటన ఉద్దేశం తమ తమ రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించడమే. అయినప్పటికీ ఒక రాష్ట్రాన్ని విస్మరించి కేవలం ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌కే పెట్టుబడులు రావాలని ఈ నిర్ణయం వెనుక ఆంతర్యమా? రాజ్యాంగంలో పేర్కొన్న ప్రకారం మన దేశం ఫెడరల్ స్ఫూర్తికి పెద్దపీట వేసింది. విభిన్న మతాలు, సంస్కృతులు, సాంప్రదాయాలు, భాషలు, భావాలకు నిలయమైనందున భిన్న త్వం ఏకత్వంగా పేర్కొనబడింది. కానీ ఈ మధ్యకాలంలో కేంద్రం, రాష్ట్రాల హక్కులను హరిస్తూ నియంతృత్వ పోకడలతో అణచివేతకు పూనుకుంటున్నది.

గత 40 సంవత్సరాల క్రితం కూడా కేంద్రం, రాష్ట్రాల సంబంధాలపై సర్కారియా కమిషన్ నియమించబడింది. ఆ కమిటీ చక్కటి రిపోర్ట్ ఇచ్చింది. కేంద్రం, రాష్ట్రాలతో ఎలాంటి సంబంధాలు కలిగి ఉండాలో అందులో పేర్కొనబడింది.

అయితే 12 సంవత్సరాల క్రితం కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పిదప పూర్తిగా కేంద్రీకృత, నియంతృత్వ విధానాలను అమలుపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని, సర్కారియా కమిషన్ సిఫార్సులను పాతరేస్తూ ఏకపక్ష పాలన సాగుతున్నది. మోడీ ఎంచుకున్న మార్గం ఈ దేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి విరుద్ధం. కేంద్రీకృత ప్రజాస్వామ్యం వైపు అడుగులేస్తూ, వికేంద్రీకరణ తుంగలో తొక్కేశాడు. అందుకు ఆయన పెద్ద నోట్ల రద్దు చేసి విఫలమైన తదుపరి ఒకే దేశం ఒకే విధానమనే కేంద్రీకృత నినాదంతో, లౌకిక వ్యవస్థకు విఘాతం కల్పిస్తూ ప్రతిపక్షాలు లేని ప్రజాస్వామ్యానికి రూపకల్పన చేస్తూ, ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తూ, రాజద్రోహం లాంటి కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. మరొకవైపు ప్రతిపక్షాల ప్రభుత్వాల హక్కులను హరిస్తూ కేంద్రీకృత నియంతృత్వానికి రూపకల్పన చేస్తున్నాడు. జిఎస్టి ద్వారా నిధులను కేంద్రానికి చేరిన తర్వాత రాష్ట్రాలకు విడుదల చేస్తున్నారు. ఇది నియంతృత్వానికి నిదర్శనం కాదా? అంతకుముందు రాష్ట్రాల నుండి కేంద్రానికి పంపించబడేవి. మరోవైపు డబుల్ ఇంజన్ సర్కారు అంటూ బిజెపి ఎన్డీఏ ప్రభుత్వాలు అన్ని రాష్ట్రాలలో ఉండాలని వ్యవహరిస్తున్నారు. అచ్చేదిన్ అంటూ అభివృద్ధిని అడ్డుకోవడం ఏమిటి? రాష్ట్రాలు అభివృద్ధి కాకుండా దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది? తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభు త్వం 2047 రైసింగ్ తెలంగాణ విధానంతో అనేక దేశాల నుండి పరిశ్రమలను ఆకర్షిస్తూ, ఫ్యూచర్ సిటీతో సమగ్ర అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నది. ఇప్పటికే అనేక దేశాల నుండి పారిశ్రామికవేత్తలు హైదరాబాద్ బాట పెట్టారు. అందులో భాగంగానే అమెరికా, లండన్ దేశాల పర్యటన వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం దాని నియంతృత్వ పోకడలకు నిదర్శనం. ఇప్పటికే ప్రతిపక్షాల రాష్ట్రాలకు నిధులు విడుదల చేయడంలో సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నది. రాష్ట్ర అభివృద్ధి దేశ అభివృద్ధి కి తోడ్పడుతుంది. అలాంటి ఆలోచనలకు తిలోదకాలు ఇవ్వడం దుర్మార్గమైన చర్య. ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడం అంటే తెలంగాణ రాష్ట్రం, ప్రజలపై చిన్న చూపు, నిర్లక్ష్యం, అణచివేత ఈ తెలంగాణ గడ్డ ఎవ్వరికి తలవంచదు, తలదించదు. ఆత్మగౌరవ పరిపాలన కావాలని కోరుకునే ఉద్యమాల గడ్డ అని మరువరాదు.

– చాడ వెంకట్ రెడ్డి
మాజీ శాసనసభ్యులు, సిపిఐ

# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ కక్షపూరిత కుట్ర

## టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దళితులపై జరుగుతున్న వివక్ష, అంటరానితనం, సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా గళం వినిపించిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బిజెపి కక్షపూరిత రాజకీయ కుట్రకు నిదర్శనమని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎదుర్కొన్న అవమానకర పరిస్థితులపై రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ప్రశ్నించిన రాహుల్ గాంధీపైనే కేసులు నమోదు చేయడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. దళితులపై వివక్ష, అంటరానితనాన్ని ప్రశ్నించడం నేరమా అని ఆయన ప్రశ్నించారు.
దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని, కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలైన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.

**రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ బిజెపి అహంకార, నిరంకుశ వైఖరికి నిదర్శనం : పొన్నం**

దళితులపై జరుగుతున్న వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా గళం వినిపించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఇది బిజెపి అహంకార, నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎదుర్కొన్న అవమానకర పరిస్థితులపై రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే, సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ప్రశ్నించిన రాహుల్‌పైనే కేసులు నమోదు చేయడం దురదృష్టకరమని మంత్రి అన్నారు.
అన్యాయాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడం ద్వారా అంటరానితనం, కుల వివక్షను నిర్మూలించలేరని స్పష్టం చేశారు. దళితులపై వివక్షను నిర్మూలించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న నిర్దిష్ట చర్యలేమిటో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని, కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మోహన్ భాగవత్ వ్యాఖ్యలు నిజమే అయితే స్వాగతిస్తాం

## డాక్టర్ కె.నారాయణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ అమెరికా పర్యటనలో హిందూ–ముస్లిం ఐక్యత, మానవత్వం, భారతదేశంలోని భిన్నత్వంలో ఏకత్వంపై చేసిన వ్యాఖ్యలపై సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్. కె.నారాయణ ప్రశ్నలు సంధించారు. మోహన్ భాగవత్ అమెరికాలో ఒక మాట, భారత్‌లో మరో మాట మాట్లాడుతున్నారా? ఆర్ఎస్ఎస్‌కు రెండు నాలుకలా? అని ఆయన ప్రశ్నించారు. అమెరికాలో జరిగిన 'వన్ వరల్ వన్ హ్యూమానిటీ' కార్యక్రమంలో భాగవత్ మాట్లాడుతూ భారత్‌లో ముస్లింలు ఉండకూడదని భావించే వ్యక్తి నిజమైన హిందువు కాదని, భిన్న మతాలకు వేర్వేరు మార్గాలు ఉన్నప్పటికీ మానవత్వం, సత్యం ఒక్కటేనని భాగవత్ చేసిన వ్యాఖ్యలు నిజమే అయితే తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇదే సందేశాన్ని భారత్‌లో ఎందుకు స్పష్టంగా, నిర్భయంగా చెప్పడం లేదని నారాయణ ప్రశ్నించారు. ముస్లింలు కూడా భారత పౌరులేనని, వారికి సమాన హక్కులు ఉన్నాయని, హిందూ–ముస్లిం ఐక్యతే దేశ బలమని భారత్‌లోనూ అదే స్థాయిలో ప్రకటించాలని కోరారు. అమెరికాలో పర్యటనకు వ్యతిరేకంగా నిరసనలు జరిగిన సమయంలోనే మతసామరస్యంపై మాట్లాడిన మెహన్ భాగత్ భారత్‌లోనూ హిందూ–ముస్లిం ఐక్యత, మత సామరస్యం,భిన్నత్వంలో ఏకత్వంపై ఇదే స్పష్టమైన వైఖరిని ఆర్ఎస్ఎస్ ప్రకటించాలని నారాయణ డిమాండ్ చేశారు. అమెరికాలో ఒక మాట.. భారత్‌లో మరో మాట ఉండకూడదని, ద్వంద్వ ప్రమాణాలను విడనాడాలని ఆయన పేర్కొన్నారు.

# 'బద్లావ్ జరూరీ హై' ర్యాలీతో కేంద్రాన్ని నిలదీస్తాం

## సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ



**న్యూఢిల్లీ :** దేశంలో మార్పు అనివార్యమని నినదిస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో భారీ ప్రజా ర్యాలీ నిర్వహించనున్నట్లు పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. 'బదలావ్ జరూరీ హై – చేంజ్ ఈజ్ నెసెసరీ ఫర్ ది నేషన్' పేరుతో జరిగే ఈ ర్యాలీకి దేశవ్యాప్తంగా వేలాదిమంది రైతులు, కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకుంటున్నారని తెలిపారు. ఈ ర్యాలీలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాస్వామ్య శక్తుల నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. గత 12ఏళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజల దైనందిన సమస్యలు పరిష్కారం కాలేదని రామకృష్ణ ఆరోపించారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ధరల నియంత్రణ, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన, విదేశాల్లోని నల్లధనం రప్పించడం వంటి వాగ్దానాలు అమలు కాలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడిందని, నిరుద్యోగం పెరిగి యువతలో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. అవినీతి నిరోధం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, అవినీతికి పాల్పడిన వారిని బిజెపిలో చేర్చుకుని కాపాడుతోందని ఆరోపించారు. వన్ నేషన్–వన్ ఎలక్షన్, డీలిమిటేషన్ వంటి ప్రతిపాదనల ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని రామకృష్ణ అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ, బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎన్నికల కమిషన్ పూర్తిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలు, లౌకిక వాదం దెబ్బతింటున్నాయని ఆరోపించిన ఆయన, మైనారిటీల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ సమావేశాల ముందే '22ఎ' రద్దుచేయాలి

## లేకుంటే అసెంబ్లీని అడ్డుకుంటాం
## ప్రజల కోసం జైలుకైనా వెళ్తాం..
## లాఠీ దెబ్బలైన తింటాం
## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22(ఎ)తో రాష్ట్రంలో 50లక్షల మంది బాధితులు అనేక అవస్థలు పడుతున్నారని.. అసెంబ్లీ ప్రారంభానికి ముందే 22ఎ ను రద్దు చేయాలని లేనిపక్షంలో అసెంబ్లీని అడ్డుకుంటామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. ప్రజల కోసం జైలుకెళ్లైనా, లాఠీ దెబ్బలు తినటానికి సిద్ధమని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక కుటుంబం బాగుపడితే..కాంగ్రెస్‌లో సిఎం రేవంత్‌రెడ్డి సోదరులు మాత్రమే బాగుపడ్డారని ఆరోపించారు. బిఆర్ఎస్ తెచ్చిన ధరణి కంటే భూభారతి మరింత దరిద్రంగా ఉందని బిజెపి రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. 22ఎ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 22(ఎ)లో లక్షలాది ఎకరాలు చేర్చడం పొరపాటే అని ఒప్పుకున్న సిఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు పొరపాటును సరిదిద్దే బాధ్యత లేదా అని సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కల్వకుంట్ల కుటుంబ సభ్యులు, నేటి ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి బ్రదర్స్ తప్ప ఎవ్వరు సంతోషంగా లేరన్నారు. భూ భారతితో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని జోస్యం పలికారు. 30శాతం కమిషన్లు, రియల్‌ఎస్టేట్ సంస్థ మాదిరి పాలన సాగిస్తున్న అవినీతి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 22(ఎ)లోకి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని ఎకరాల భూములు తీసుకొచ్చారో రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

## బిఆర్ఎస్‌ది బంగారు తెలంగాణ..
## నాది బహుజన తెలంగాణ
## పాంచజన్య సభలో కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ రక్షణ సేన పార్టీ ధ్యేయమని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ జిల్లా కోడలిగా నిజామాబాద్‌కు వచ్చానని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని ఆమె కోరారు. పాంచజన్య సంకల్ప సభకు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. ముందుగా ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి అక్కడి నుంచి మాధవ నగర్ సాయిబాబా ఆలయం మీదుగా బోర్గాం వరకు చేరుకున్న కవితకు మహిళలు టిఆర్ఎస్‌నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. అక్కడి నుండి ర్యాలీగా ప్రారంభమై పూలాంగ్ మీదుగా ఆర్ఆర్ చౌరస్తా, నెహ్రూ పార్కు గాంధీ చౌక్ మీదుగా ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్‌ది బంగారు తెలంగాణ... నాది బహుజన తెలంగాణ అన్నారు. ప్రశాంత్‌రెడ్డి ఎదుగుదలకు ఎంతో కృషి చేశానని, మంత్రిగా ఎదగడానికి నా పాత్ర ఉందన్నారు. ఆయన మహాభారతంలో శకునిలాగా తండ్రి కూతుర్ని విడదీశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన నెల రోజులకే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు అమెరికాలో రాయభారం నడిపారని ఆక్షేపించారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కాంగ్రెస్‌తో చేతులు కలిపిఅక్రమాస్తులను కూడగట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రబుత్వ అక్రమాలపై బిఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. ఎన్నో హామీలతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజులైనా ఒక్క హామీ నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో నిజామాబాద్‌లో ఐదు నియోజకవర్గాల్లో తెలంగాణ రక్షణసేన అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. ఏడేళ్లుగా నిజామాబాద్ ఎంపీగా ఉండి ధర్మపురి అరవింద్ మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఒక్క పైసా నిధులు కూడా తీసుకరాలేదన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్పోరేట్ విద్య వైద్యంతో పాటుయువతకు 20 కోట్ల వరకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సభలో టీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి అలీంబాయి, నవీనచారి, లక్ష్మీ నారాయణ భరద్వాజ్, నవీన్‌రెడ్డి, విజయలక్ష్మి, ప్రవీన్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జపాన్‌లో తెలంగాణ నర్సులకు మంచి ఉపాధి అవకాశాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జపనీస్ భాష నేర్చుకున్న తెలంగాణ నర్సులకు జపాన్‌లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. జపాన్‌లో పనిచేస్తున్న తెలంగాణకు చెందిన నర్సులతో మంత్రి టోక్యోలో సోమవారం భేటీ అయ్యారు. టామ్‌కామ్ బృందంతో కలిసి జపాన్ పర్యటనకు వెళ్లిన మంత్రి, అక్కడ పనిచేస్తున్న తెలంగాణ నర్సుల ఉద్యోగ పరిస్థితులు, పని వాతావరణం, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. టామ్‌కామ్ ద్వారా రెండేళ్ల క్రితం జపాన్‌కు వెళ్లిన తొలి బ్యాచ్‌కు చెందిన నర్సులు తమ ఉద్యోగ అనుభవాలను మంత్రితో పంచుకున్నారు.
జపాన్‌లో తమకు అనుకూలమైన పని వాతావరణం ఉందని, ఉద్యోగం పట్ల సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జర్మన్, జపాన్ భాషల్లో యువతకు శిక్షణ అందిస్తున్నామని, టామ్‌కామ్ ఆధ్వర్యంలో విదేశీ భాషల శిక్షణతో పాటు శిక్షణ పొందిన వారికి విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నైపుణ్యం, భాషా పరిజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

# జీ టివి అధినేత సుభాష్ చంద్ర రాజీనామా చేయాలి

## వి.ఎస్.బోస్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపి ఎంపి, జీ టివి అధినేత సుభాష్ చంద్ర తన పదవికి రాజీనామా చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో ఆర్థిక అరాచకాలు పెరిగిపోతున్నాయని, ప్రధాని నరేంద్ర మోదీ నీతి, నిజాయితీ గురించి మాట్లాడుతున్నప్పటికీ, ఆయన మాటల్లో ఉన్న నిజాయితీ 'నేతి బీరకాయలో నెయ్యి' మాదిరిగానే ఉందని ఎద్దేవా చేశారు. బిజెపి ఎంపిగా ఉన్న సుభాష్ చంద్ర బ్యాంకుల నుంచి సుమారు రూ.2 వేల కోట్ల రుణం తీసుకుని, కేవలం రూ.6.5 కోట్లకే చెల్లింపులు పరిమితం చేసే విధంగా వ్యవహరించారన్న ఆరోపణలపై బోస్ తీవ్రంగా స్పందించారు. తన పదవిని, ప్రభుత్వ పరపతిని ఉపయోగించుకుని ప్రజాధనాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం ప్రజాద్రోహ చర్య అని అన్నారు. ప్రజలు దాచుకున్న సొమ్ముతో నడిచే ప్రభుత్వ రంగ బ్యాంకులను మోసం చేసిన ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుని, బకాయిలను పూర్తిగా వసూలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రూ.25 లక్షల కోట్ల మేర కార్పొరేట్ రుణాలు మాఫీ చేశారన్న విమర్శలు ఉన్నాయని, ఇది అధికార దుర్వినియోగానికి నిదర్శనమన్నారు.

# బిసి రిజర్వేషన్ల రోస్టర్ పాయింట్లపై ఉన్నతస్థాయి కమిటీ

## 33 జిల్లాల్లో బహిరంగ విచారణలు.. డిసెంబర్ వరకు కొనసాగింపు: రాష్ట్ర బిసి కమిషన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో అమలవుతున్న రిజర్వేషన్ల రోస్టర్ పాయింట్ల నిబంధనలతో వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతోందన్న ఫిర్యాదులపై సమీక్షకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరాలని తెలంగాణ బిసి కమిషన్ నిర్ణయించింది. ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో సోమవారం చైర్మన్ జి.నిరంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన జిఓ నంబర్ 46లోని వివిధ అంశాలపై అధ్యయనంలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో బహిరంగ విచారణలు నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. సెప్టెంబర్ చివరి వారంలో ప్రారంభమయ్యే ఈ విచారణలు డిసెంబర్ వరకు కొనసాగనున్నాయి. ఆయా జిల్లాల్లో బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి సుస్థిర ఆదాయ మార్గాల కల్పన, కులవృత్తుల ఆధునీకరణ అంశాలపై కమిషన్ అధ్యయనం చేయనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బిసి జాబితా నుంచి తొలగించిన కొన్ని కులాలకు ఇప్పటికీ బిసి సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు కమిషన్ గుర్తించింది. దీనిపై ముఖ్య భూ పరిపాలన అధికారి నుంచి పూర్తి వివరణ, సంబంధిత సమాచారాన్ని కోరాలని నిర్ణయించింది. మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యానిధి పథకంలో ఇప్పటివరకు మొత్తం సీట్లలో ఇబిసిలకు 5 శాతం మాత్రమే కేటాయిస్తుండగా, ప్రస్తుతం ఆ సంఖ్యను 28 శాతానికి పెంచడానికి గల ప్రాతిపదిక ఏమిటో వివరించాలని బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిని కోరాలని నిర్ణయించింది. వివరణ అందే వరకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల మంజూరు ప్రక్రియను నిలిపివేయాలని కమిషన్ ఆదేశించింది. సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, మెంబర్ సెక్రటరీ బి.బాలమాయాదేవి, ప్రత్యేక అధికారి ఎన్.సునీత, సెక్షన్ అధికారులు జి.సతీష్‌కుమార్, ఇర్ఫాన్ బిన్ ఖలీద్, రీసెర్చ్ ఆఫీసర్ జి.లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షురాలిగా పి.ప్రేంపావని, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పూసాల రమేష్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షురాలు పి.ప్రేంపావని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కన్వీనింగ్ కమిటీ సమావేశం సోమవారం హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 16న వంటలు బంద్ చేసి నిరాహార దీక్షలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ హాజరై, మాట్లాడుతూ కరీంనగర్‌లో ఈ నెల 6,7,8 తేదీలలో జరిగే ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం గౌరవాధ్యక్షులుగా కొరివి సుగుణ, అధ్యక్షురాలిగా పి. ప్రేంపావని, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పూసాల రమేష్, ఉపాధ్యక్షులుగా మీసం లక్ష్మణ్, ధర్మల రాంమూర్తి, నిమ్మటూరి రామకృష్ణ, స్వరూప, పి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా జంపాల రవీందర్, ఉప ప్రధాన కార్యదర్శులుగా సత్తెనపల్లి విజయలక్ష్మి, టి. చక్రపాణి, కార్యదర్శులుగా కొండా రజిత, వై. ప్రభావతి, కె. గంగయ్య, వి. మహేష్, బోయిన ప్రసాద్, ఆర్. స్వరూప, గండం భారతి, కోశాధికారిగా ముంతాజ్ బేగంలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎపి ప్రభుత్వం కృష్ణా జలాల అడ్డగోలు తరలింపుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి

## బిఆర్ఎస్ఎల్‌పి ఉప నాయకుడు హరీశ్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే, మరోవైపు ఎపి ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి, కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోందని బిఆర్ఎస్ఎల్‌పి ఉప నాయకుడు తన్నీరు హరీశ్ రావు మండిపడ్డారు. దీనిపైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే స్పందించి, కెఆర్ఎంబిపైన ఒత్తిడి తీసుకొచ్చి, తెలంగాణ రాష్ట్రంలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపేలా చూడాలని, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఏపీ అడ్డగోలుగా నీటి దోపిడీకి పాల్పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపకపోవడం తెలంగాణ రైతాంగానికి చేస్తున్న తీరని ద్రోహమని ధ్వజమెత్తారు.ఈ మేరకు హరీశ్ రావు ట్విట్టర్('ఎక్స్')లో పోస్టు చేశారు.నీటి కేటాయింపులు లేకపోయినా,వరద జలాలు రాకపోయినా,వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఎపిప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సిఎం రేవంత్ రెడ్డి చోద్యం చూడడం తెలంగాణకు తీరని ద్రోహం చేయడమేనన్నారు. ఒకవైపు కృష్ణా బేసిన్‌లో భాగమైన బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టులు ఎండిపోతుంటే, మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎపి ప్రభుత్వం యథేచ్ఛగా నీటిని తరలిస్తోందని విమర్శించారు. కెఆర్ఎంబి కూడా తమకు ఏమీ పట్టనట్టుగా వ్యవహరించడం దుర్మార్గమని పేర్కొన్నారు.




# దేశ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వామపక్ష, లౌకిక శక్తుల ఐక్యత అవసరం

## జస్టిస్ బి. చంద్రకుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాజంలోని వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక, సామాజిక శక్తుల ఐక్యత అవసరం ఎంతైనా ఉందని వామపక్ష ప్రజాతంత్ర శక్తులవేదిక కన్వీనర్ జస్టిస్ బి.చంద్రకుమార్ పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ రెడ్డి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం పెరిగి నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో ప్రజల్లో నెలకొన్న నైరుశ్యాన్ని ఎదురుకునేందుకు ప్రజాస్వామికవాదులు కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందన్నారు. సమాజ హితం కోసం పనిచేసే కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యవాదులు ప్రజల ప్రయోజనాల కోసం ఏకమై ముందుకు సాగాలన్నారు. కమ్యూనిస్టులు డెమోక్రటిక్ తమ మధ్య ఉన్న విభేదాలను విస్మరించి సమాజ హితం కోసం పేద ప్రజలు అభాగ్యుల అభివృద్ధి కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అన్ని ప్రజాసంఘాలతో వామపక్ష పార్టీలతో డెమోక్రటిక్‌లతో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించి అన్ని సంఘాల ఐక్యత కొరకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కందిమల్ల ప్రతాపరెడ్డి, కోల జనార్ధన్, ప్రొఫెసర్లు అన్వర్ ఖాన్, వెంకటస్వామి, మైనార్టీ సంఘాల నాయకుడు అహమ్మదుద్దీన్ షకీల్, దళిత ప్రజా సంఘాల నాయకుడు వినోద్ కుమార్, ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనాల శాఖ**
EoI No. 1/EE/(R&B)/STL/Sports-Madira/2026-27, Dt: 31/08/2026
**ప్రతిపాదనల ఆహ్వాన ప్రకటన**
(ఆర్కిటెక్చరల్ & ఇంజనీరింగ్ సేవలు)
ఖమ్మం సర్కిల్ పరిధిలోని సత్తుపల్లి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్ "తెలంగాణలోని ఖమ్మం జిల్లా, మధిర (గ్రామం & మండలం)లో క్రీడా మౌలిక సదుపాయాల ఆధునీకరణ మరియు అభివృద్ధి"కి సంబంధించి సమగ్ర డిజైన్ కన్సల్టెన్సీ సేవలను అందించేందుకు, ప్రతిష్ఠాత్మకమైన ఆర్కిటెక్చరల్ మరియు స్ట్రక్చరల్ సంస్థల నుండి ప్రతిపాదనలను ఆహ్వానించడమైనది.
RFP డాక్యుమెంట్ రోడ్లు మరియు భవనాల శాఖ వెబ్‌సైట్ https://roadbuild.telangana.gov.in లో 01.09.2026 ఉదయం 11.00 గంటల నుండి అందుబాటులో ఉంటుంది. ప్రతిపాదనలను సమర్పించడానికి చివరి తేదీ: 03/09/2026 మధ్యాహ్నం 3.30 గంటలు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
(R&B) డివిజన్, సత్తుపల్లి
DIPR R.O. No. : 8982-PP/CL/ADVT/2026-27, Date: 31-08-2026

**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (M) కార్యాలయం, ఉప్పల్ జోన్, ఎంఎంసి.
ఇ-మెయిల్: eecircle9.ghmc@gmail.com
**కొటేషన్ నోటీసు**
కొటేషన్ నోటీసు: NIT నం. 07/EE/Uppal Circle-09/2026-27/Quotations, తేదీ: 29-08-2026
దిగువ పేర్కొన్న అంశాలకు సంబంధించి పేరున్న సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనవి. కొటేషన్లు 01-09-2026న మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్వీకరించబడతాయి మరియు అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు తెరవబడతాయి. ఇతర వివరాలను కార్యాలయ వేళల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-09 వారి కార్యాలయం నుండి పొందవచ్చు.

| క్ర.సం. | యూనిట్లు | వివరాలు |
|---|---|---|
| 1 | రవాణాతో సహా అన్ని ఖర్చులు కలుపుకొని లిఫ్టింగ్ మరియు లోడింగ్ కోసం డోజర్‌తో కూడిన JCB / ట్రాక్టర్‌ను వినియోగించడం | (Per/Hr) |

షరతులు:
1. కొటేషన్లు 01-09-2026న మధ్యాహ్నం 3.00 గంటల లోపు అందాలి మరియు అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-09, ఉప్పల్ కార్యాలయంలో తెరవబడతాయి.
2. ఎటువంటి కారణం చూపకుండానే కొటేషన్లను రద్దు చేసే అధికారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-09, ఉప్పల్ వారికి ఉంటుంది.
సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె. రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-09, ఉప్పల్, హైదరాబాద్.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఉప్పల్ సర్కిల్-09, ఎంఎంసి.
DIPR R.O. No. : 8968-PP/CL/ADVT/2026-27, Date: 31-08-2026

## ఢిల్లీకి తరలిన సిపిఐ శ్రేణులు




**ప్రజాపక్షం/ ఖమ్మం :** బద్లావ్ జరూరీ హై పేరుతో నేడు ఢిల్లీలో సిపిఐ తలపెట్టిన ప్రదర్శన, బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. గడిచిన రెండు రోజులుగా ప్రత్యేక రైళ్లలో ఢిల్లీకి వందలాది మంది కార్యకర్తలు సోమవారం ఏపీ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఢిల్లీకి తరలి వెళ్లారు. సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, ఎస్‌కె. సాబీర్‌పాషా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులు నేతృత్వం వహించారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కారం: కలెక్టర్ అంకిత్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత అధికారలుఉ సత్వరమే పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## పోలీస్ అధికారులకు ప్రతిభా పురస్కారాలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర పోలీస్ సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించిన పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. ఉత్తమ సేవా పతకాలు అడిషనల్ డిసిపి బి. రామానుజం, హెడ్ కానిస్టేబుల్ వి. భిక్షపతి, కె. సూర్య ప్రకాష్‌రెడ్డి లు సాధించారు. ఉత్తమ సేవా పతకాలను సాధించిన వారితో పాటు సేవా పతకాలు సాధించిన 12 మంది కి సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పో లీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 15 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉత్తమ సేవా పతకం అడిషనల్ డిసిపి బి రామాను జం, హెడ్ కానిస్టేబుళ్లు వి. భిక్షపతి, కె. సూర్యప్రకాష్‌రెడ్డి, సేవా పతకం ఎస్ఐ కె. నాగేంద్రరావు, ఎఎస్ఐలు ఎన్. రామిరెడ్డి, బి. సుందర్‌రావు, ఏఆర్ ఎస్ఐలు ఎండి హలీమ్, జి. భాస్కర్‌రావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎం. వెంకటేశ్వర్లు, టి. హరిచరణ్‌సింగ్, ఎస్‌కె మదార్ సాహెబ్, ఐ. ప్రభాకర్‌రావు, సిహెచ్ రామారావు, కానిస్టేబుల్ కృష్ణ, సుశీల్‌కుమార్ సాధించారు.

## నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్‌టిసి సిబ్బంది




**ప్రజాపక్షం/మధిర:** మధిర డిపో బస్సు నెంబర్ టిఎస్04యుఇ1394 ఎక్స్‌ప్రెస్ బస్సు మధిర నుండి హైదరాబాద్‌కు వెళుతుండగా తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఓ ప్రయాణికుడు ఖమ్మం నుండి ఎల్‌బి నగర్‌కు ప్రయాణం చేస్తూ తాను కూర్చున్న సీట్‌లో తన మొబైల్ ఫోన్‌ను మరిచిపోయి ఎల్‌బి నగర్ వద్ద బస్సు దిగి వెళ్లాడు. బస్సు ఎంజిబిఎస్ బస్టాండ్‌కు చేరిన తర్వాత బస్సులో మొబైల్ ఫోన్ పడి ఉండటం గమనించిన కండక్టర్ ఎం.నాగుల్‌మీరా ఇ827064 డ్రైవర్ శ్రీకాంత్ మొబైల్‌లోని నెంబర్ ద్వారా సదరు ప్రయాణికుడికి సమాచారం ఇచ్చారు. హైదరాబాద్ బస్ స్టేషన్ మేనేజర్ సమక్షంలో మొబైల్ ఫోన్లను సదరు ప్రయాణికుడికి అప్పగించారు. పోయిన తన మొబైల్ ఫోన్లను తిరిగి అందజేసినందుకు కండక్టర్, డ్రైవర్‌కి, డిపో మేనేజర్ టి.దేవరాజుకి, మధిర డిపో సిబ్బందికి సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాము కాటుకు గురై మహిళ మృతి

**ప్రజాపక్షం/పెనుబలి:** పెనుబల్లి మండల కేంద్రానికి చెందిన కట్టముడి భారతమ్మ (60) అనే మహిళ సోమవారం మధ్యాహ్నం పాముకాటుకు గురైంది. అనారోగ్యంగా ఉన్న భారతమ్మను నల్లత్రాసు కరవడంతో వెంటనే అపస్మారక స్థితిలోకి చేరుకుంది. కుటుంబసభ్యులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. భారతమ్మను కరిచిన పామును స్థానికులు ఇంట్లో వెతికి పట్టుకొని చంపివేశారు.


## 'మార్పు' స్వచ్ఛంద సంస్థ చేయూత



ప్రజాపక్షం/ తల్లాడ : మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగ దంపతులు తేలపొట్టు కృష్ణయ్య, ప్రమీల కుటుంబానికి సోమవారం పండ్లు, ఐదువేల రూపాయల నగదు పంపిణీ చేశారు. సైకిళ్లకు పంచర్లు వేసుకుంటూ జీవనం సాగిస్తున్న కృష్ణయ్య పుట్టుకతోనే దివ్యాంగుడు అలాగే దివ్యాంగురాలు అయిన ప్ర మీలను వివాహం చేసుకుని ఇద్దరు పిల్లలతో గొల్లగూడెం గ్రామంలో జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాలంలో కృష్ణయ్యకు కాళ్లు, చేతులు చచ్చుబడి ఆర్థిక భారంతో కుటుంబం గడవడం కష్టంగా ఉండడంతో మార్పు స్వ చ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మోహన్‌రావుకు విషయం తెలియజేయడంతో గొల్లగూడెంలోని కృష్ణయ్య స్వగృహంకు వెళ్లి కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సాయం, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గోపాలకృష్ణ, యాలాద్రి, చంద్రం, తిరుపతిరావు, శ్రీనవాసరావు, శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతోనే పదవులు

**సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం**
**అభివృద్ధిలో ఆదర్శంగా ఖమ్మం జిల్లా**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** టికెట్, పదవుల కోసం తాను ఏనాడు ప్రాధేయపడలేదని ప్రజల ఆశీర్వాదంతోనే తనకు పదవులు లభించాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్‌లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాష్ నగర్ మీదుగా ఎస్‌విఎం స్కూల్, ధంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బిటి రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని తాను ఎప్పుడూ పదవులను ఆశించ లేదన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని వారి రుణం అభివృద్ధి రూపంలో తీర్చుకుంటానన్నారు. ఖమ్మంజిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, రైతు కూలీల సమస్యల కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నియోజక వర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు విద్య, వైద్యం, రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. తన దృష్టికి వచ్చిన, ప్రజల కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తన కోరిక అన్నారు. ఖమ్మం నియోజక వర్గంలో రవాణా, తాగునీరు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం ఖమ్మం అని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, వ్యక్తిగతంగా అభివృ ద్ధి చెందేలా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రజల సహకరిస్తే వందేళ్ల భవిష్యత్తు అ వసరాలకు సరిపడేలా రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఖ మ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారన్నారు. 24 గంటల పాటు తా గునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. కబ్జాలు, ఆక్రమణలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్‌బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఖమ్మం ఆర్‌డిఒ ఎన్. శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, నగర అధ్యక్షుడు దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

### గౌడల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**రఘునాథపాలెం :** గౌడల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన రఘునాథపాలెంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఖమ్మం గౌడ సంఘానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 30 కుంటల స్థలంలో రూ.ఐదు కోట్లతో నిర్మించనున్న గౌడ సంక్షేమ భవన్ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గౌడల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఖమ్మంలో నిర్మించే కమ్యూనిటీ హాల్ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. గౌడల చిరకాల కల సాకారం కాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, వడ్డెబోయిన నర్సింహారావు, గోపాల్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాసరావు, గౌడ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తి నెహ్రూ, లింగయ్య, బండి నాగేశ్వరరావు, తిరుమలరావు, బోయనపల్లి లక్ష్మ ణ్, ఊడుగు రమేష్, సురేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

# వంట నీటి ట్యాంకులో కుళ్లిన బల్లి!

**అదే నీటితో భోజనం తయారీ**
**విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారంటూ ఎఐవైఎఫ్ ఆందోళన**



**ప్రజాపక్షం/చుంచుపల్లి:** చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. విద్యార్థులకు భోజనం తయారు చేసేందుకు వినియోగించే నీటి ట్యాంకులో చనిపోయి, కుళ్లిపోయిన బల్లి ఉన్నప్పటికీ అదే నీటితో వంట చేసిన ఘటన సోమవారం వెలుగుచూసింది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతున్న సమయంలో విద్యార్థి సంఘం ఎఐవైఎఫ్ నాయకులు వంటశాలను సందర్శించగా నీటి ట్యాంకులో బల్లి ఉన్న విషయం గుర్తించారు. దీంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆరోపిస్తూ పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపించిందని, వంట సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఏఐవైఎఫ్ నాయకులు విమర్శించారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనానికి వినియోగించే నూనె, కూరగాయల నాణ్యతపైనా అనుమానాలు వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎంఇఒ నీరజను వివరణ కోరగా.. నీటి ట్యాంకులో బల్లి పడిన విషయాన్ని వంట సిబ్బంది గమనించలేదని తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని, మధ్యాహ్న భోజనం తయారీపై పర్యవేక్షణను మరింత పెంచుతామని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో పాఠశాలలో వంటగది, నీటి ట్యాంకులు, ఆహార పదార్థాల నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఎల్‌ఒసి అందజేసిన పాయం



**ప్రజాపక్షం/మణుగూరు:** పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన యానబోయిన రాజేశ్వరికి వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల విలువైన ఎల్‌ఒసి మంజూరైంది. ఈ మేరకు మంజూరైన ఎల్‌ఒసిని సోమవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె కుమారుడు యానబోయిన సాంబశివరావుకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. యానబోయిన రాజేశ్వరి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విముక్తి జాతుల అభివృద్ధికి సమష్టి కృషి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వివక్షకు గురైన విముక్తి జాతుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం, సమాజం కలిసి కట్టుగా కృషి చేయాలని జిల్లా సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఐ. గ్రేసమ్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో విముక్తి జాతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేసమ్మ మాట్లాడుతూ చారిత్రకంగా వెనకబడిన విముక్తి, సంచార, అర్థ సంచార జాతులకు విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక భద్రత రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. యువతకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పించి వారిని స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపు సోమరాజు, డాక్టర్ కెవి కృష్ణారావు, దేరంగుల బ్రహ్మం, పొదిల నర్సింహారావు, షేక్ మస్తాన్, పఠాన్ బడేఖాన్, బత్తుల గోపాల్, మల్లూరి కృష్ణయ్య, ఓర్సు కృష్ణ, నర్సింహారావు, వెంకన్న, ఉస్మాన్, మస్తాన్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తుంటాయి

**ఎస్‌పి రోహిత్ రాజ్**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:** పోలీసులు విధి నిర్వహణలో ప్రజా శ్రేయస్సు కోసం చేసిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయని ఎస్‌పి రోహిత్ రాజ్ అభిప్రాయపడ్డారు. పోలీస్ శాఖలో 37 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎఎస్ఐలు పసునూరి నాగరాజు, షేక్ మహబూబ్ అలీ, చాచు వెంకటేశ్వర్లను ఎస్‌పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేసి పదవీ కాలాన్ని పూర్తిచేసి విరమణ పొందడం అభినందనీయమన్నారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో హాయిగా గడుపుతూ సమాజంలో మరింత పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**ఎఐటియుసి వినతి**




**ప్రజాపక్షం/కల్లూరు:** 9 నెలలుగా మున్సిపాలిటీ కార్మికుల వేతనాలు లేక కుటుంబ జీవన భారంతో జీవనం అస్తవ్యస్తంగా తయారైందని కోరుతూ సోమవారం కల్లూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వేము రాంబాబు మాట్లాడుతూ.. కల్లూరులో కార్మికుల వేతనాలు వాయిదాలతో వారి జీవితాలను ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారి నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని పేర్కొన్నారు. తొమ్మిది నెలల వేతనాలు రూ.1 80 కోట్లు పెండింగ్ ఉందని ఈ విధంగా పెండింగ్ ఉండడం పట్ల కార్మికుల కుటుంబాలు జీవనం ఏ విధంగా ముందు కు వెళ్తాయన్నారు. 16 నుంచి నిరవధిక సమ్మెలో భాగంగా పూర్తి స్థాయిలో అన్ని బంద్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఓడల కృష్ణ మూర్తి, కార్యదర్శి వజీర్మియా, ప్రకాష్, మని రాజు, చింతపల్లి శ్రీను, మహిళా కార్మికులు అంజలి, యశోద, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

**మరణించిన ఆరు గంటల్లోపు నేత్రదానం చేయాలి**
**అదనపు కలెక్టర్లు**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నేత్రదానం చేయడం వల్ల మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చునని అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం ప్రాధాన్యత, అర్హతలు, నేత్రదానం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఖమ్మం నేత్రనిధి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ ఎనిమిది వరకు నిర్వహించే నేత్రదాన అవగాహన కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. నేత్రదానం ఎవరైనా చేయవచ్చునని కండ్ల అద్దాలు వాడే వారు, మధుమేహం, బిపి, అస్తమా వంటి వ్యాధులతో బాధపడే వారు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చునని తెలిపారు. కామెర్లు, ఎయిడ్స్, బ్లడ్ క్యాన్సర్ కారణంగా మరణించిన వారు నేత్రదానానికి అనర్హులన్నారు. ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంటుందన్నారు. నేత్రదానం సమయంలో కంటి పై పొర అయినా కార్నియాను మాత్రమే సేకరిస్తారని తెలిపారు. మృతి చెందిన ఎనిమిది గంటల లోపు నేత్రాలను సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. నేత్రదానం చేసిన వారి భౌతికాయాన్ని ఆసుపత్రి నుంచి వారి స్వస్థలానికి తరలించేందుకు ఖమ్మం నేత్రనిధి ఆధ్వర్యంలో ఉచిత వ్యాన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. అంతిమ యాత్ర సమయంలో కూడా ఉచిత వ్యాన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. నేత్రదానం చేయదాల్చిన వారు ఖమ్మం నేత్రనిధి సెల్ నెంబర్లు 9397191919, 9247571995ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, వెంకటనర్సయ్య, అప్తాలమిక్ సిబ్బంది ప్రవీణ్, నరేష్, కౌన్సిలర్ హరిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్, రిక్రియేషనల్ స్థలం ఏర్పాటు చేయాలి

**ఎంపిడిఒకు మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ వినతి**




**ప్రజాపక్షం/వైరా:** పట్టణ ప్రజల ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని దృష్టిలో ఉంచుకొని వైరాలో ప్రత్యేక వాకింగ్ ట్రాక్, రిక్రియేషనల్ స్థలం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ కోరారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో ఎంపిడిఒకు వినతిపత్రం సమర్పించారు. సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువత ఉదయం, సాయంత్రం నడక, వ్యాయామం చేసుకునేందుకు, విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక స్థలం అవసరమని ఆమె పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్‌తో పాటు ఓపెన్ జిమ్, బెంచీలు, పిల్లలకు వినోద సదుపాయాలు, పచ్చదనం వంటి సౌకర్యాలతో స్థలాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చంద్రకళ తెలిపారు. అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి అందుబాటులోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో చర్చిస్తున్నారని చెప్పారు. రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరలో ప్రజలకు ఉపయోగపడేలా వాకింగ్, రిక్రియేషనల్ స్థలం ఏర్పాటు చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, పుంద్రు శ్యామ్‌బాబు, తోటకూర శ్రీకాంత్, బీక్యా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ సమస్యలు పరిష్కరించాలి

**ఐటిడిఎ పిఒ రాహుల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన దర్బార్‌లో గిరిజనులు సమర్పించే దరఖాస్తులను సత్వరమే పరిశీలించి, వారి సమస్యలను పరిష్కరించాలని ఐటిడిఎ పిఒ రాహుల్ అధికారులను ఆదేశించారు. గిరిజనుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత మేరకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు సకాలంలో అం దేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిఒ రాహుల్ సూచించారు.

# కాంగ్రెస్‌ను విమర్శించడమే బిజెపి, బిఆర్ఎస్ పని

మా పాలనలో వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధం
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ:** కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే రాజకీయంగా పెట్టుకున్న కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకోకుండా, విషయం లేని ఆరోపణలు చేయడం సరికాదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తప్ప తమకు పూట గడవదన్నట్టుగా కొందరు నేతలు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు. వచ్చీరాని భాషతో, సబ్జెక్ట్ లేని కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ విమర్శలు చేయాలంటే ఆధారాలతో, వాస్తవాలతో మాట్లాడాలని సూచించారు. గత ప్రభుత్వాల హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్న విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని నాయిని అన్నారు. ఉద్యోగులు, ప్రభుత్వ వ్యవస్థలకు సంబంధించిన అనేక అంశాలను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా బీజేపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంపై చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ అభివృద్ధికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సుమారు రూ.5,300 కోట్లు, శాశ్వత తాగునీటి వసతుల కోసం రూ.550 కోట్లకు పైగా నిధులతో పనులు చేపడుతున్నామని చెప్పారు. నగర ప్రజలకు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి సరఫరా వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. నిజాం కాలం నాటి ఫిల్టర్ బెడ్ల స్థానంలో ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పాత పైప్‌లైన్ల సామర్థ్యాన్ని కూడా పెంచుతున్నామని చెప్పారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అంశంపై గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నాయిని అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఎయిర్‌పోర్ట్‌కు కనీసం అనుమతులు తీసుకురాలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన అనుమతుల కోసం కృషి చేయడంతో పాటు భూసేకరణకు భారీగా నిధులు కేటాయించి ముందుకు తీసుకెళ్లిందన్నారు.వరంగల్ అభివృద్ధిలో భాగంగా రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల అభివృద్ధికి ఇటీవల రూ.25 కోట్లు మంజూరు చేయించామని, పాలిటెక్నిక్ కళాశాల కోసం కూడా నిధులు తీసుకొచ్చామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని, తాను అడిగిన అభివృద్ధి పనులకు సానుకూలంగా స్పందిస్తున్నారని నాయిని పేర్కొన్నారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నాయిని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం భూసేకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, విభజన చట్టంలో ఉన్న హామీని అమలు చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు.కాజీపేట, వరంగల్ అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశంపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని, గత పదేళ్లలో వారు ఏం చేశారో, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేసిందో ప్రజల ముందే తేల్చుకుందామని సవాల్ విసిరారు.కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కొందరు నేతలు ప్రజల్లోకి వచ్చి రాజకీయాలు చేయడం ప్రారంభించారని నాయిని విమర్శించారు. ఈ సమావేశంలో టీఆర్ఎసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు జక్కుల రవిందర్, పోతుల శ్రీమాన్, గుంటి శ్రీనివాస్, మామిళ్ల రాజు, నెక్కొండ కిషన్, బంకా సరళ, సాంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, అంకుస్,తోట రాజ్ కుమార్, మార్కు విజయ్, కూర వెంకట్ ,పెరుమాండ్ల రామకృష్ణ,పులి రాజు , ఆరూరి సాంబయ్యా, కట్ల శ్రీనివాస్,వీరగంటి రవీందర్,గుంటి స్వప్న , రహిమున్నీసా,తడుక సుమన్,సుమన్ ,అనిల్ , అశోక్ రెడ్డి , ఆజాం, క్రాంతిబరత్, కొండ నాగరాజు, రహమతుల్లా,దొంగల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే పల్లా



**ప్రజాపక్ష /తరిగొప్పుల:** మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామంలోని వివో భవనం, అంగన్వాడి భవనం నిర్మాణానికి చేపట్టనున్న అభివృద్ధి పనులకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పల్లా మాట్లాడుతూ రూ.22లక్షల అంచనా వ్యయంతో వివో భవనం, అంగన్వాడి భవనం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. స్థానిక సర్పంచ్ కుర్ర మల్లన్న, పాలకవర్గం పట్టుదలతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. గ్రామానికి అవసరమైన రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయాలు తావులేకుండా అర్హత, పేదరికం ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి తప్ప తనకు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు. బొంతగట్టు నాగారం గ్రామానికి రాబోయే రోజులలో మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలు గ్రామాలలో వివో భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పద్మజా వెంకట్ రెడ్డి, లింగం, రాజు, రవి, ధనుష్, శ్రీనివాస్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నల్లబెల్లి:** రాష్ట్ర ప్రభుత్వం పథకాలతో పేదల సంక్షేమానికి పెద్ద ఫీట వేస్తు ప్రజా పాలనాలో ప్రజలకు మేలు చేసే విధంగా పని చేస్తుందని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు . సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని మాసనపెల్లి వనజ అఖిల్ నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గోని మాట్లాడారు . ఈ సందర్బంగా ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజక వర్గంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి ఇచ్చి అదుకున్నదని గూడు లేని పేద ప్రజలను అదుకోవడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు . నల్లబెల్లి మండలంలో మొదటి విడత 450 ఇందిరమ్మ ఇండ్లుకు మంజూరి చేయడం జరిగిందని పూర్తి స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందన్నారు . పేద ప్రజల సొంత ఇల్లు కళ నేరవేర్చందుకు కాంగ్రేస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు . రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తు ,గ్రామాల అభివృద్ధి చేస్తుందని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పారదర్శకత పాటిస్తుందన్నారు . పేద ప్రజల ఆర్థిక భరోసాకు కాంగ్రేస్ ప్రభుత్వం ఆసర పెన్షన్స్ అందించుకు ఇప్పటికే ధరఖాస్తులు అధికారులు సేకరించడం జరిగిందని అర్హులైన ప్రతి పేదవారికి అందేల కృషి చేస్తామని చెప్పారు . గ్రామాలలో ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేల చర్యలు తీసుకుంటమని సంక్షేమంతో పాటు గ్రామాల్లో మౌళిక వసతుల కల్పిం,చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు . ఇప్పటికే కొత్త రేషన్ కార్డులు మంజూరి ఇచ్చి స్మార్టు రేషన్ కార్డులు అందించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ ,జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు , డైరెక్టర్లు బత్తిని మల్లయ్య ,చార్ల శివారెడ్డి ,గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ,కాంగ్రేస్ పార్టీ నాయకులు మనోహర్‌రావు , బేతి భరత్ ,పురుషోత్తం సురేష్ ,దండెం రవీందర్ తదితరులు పాల్గోన్నారు .

## ఉద్యోగికి పదవీ విరమణ సహజం: ఎస్‌పి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రతి ఉద్యోగి కి పదవి విరమణ సహజమని జిల్లా ఎస్పీ సరిశెట్టి సంకీర్త్ అన్నారు.భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న పోలీసు అధికారులును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు. పదవి విరమణ పొందుతున్న ఎస్. ఈశ్వరయ్య,ఎన్. సత్యనారాయణ రావు, పి.రవికుమార్, సిహెచ్.కుమారస్వామి, పి.అశోక్ లకు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అనే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమని, ఎలాంటి ప్రతికూల రిమార్కులు లేకుండా సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగి విజయవంతంగా విధులు నిర్వర్తించడంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది పోలీసు శాఖకు అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని, వారి అనుభవాలు పోలీసు శాఖకు విలువైనవని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, భూపాలపల్లి సిఐ శ్రీనివాస్, పోలీసు సంఘం అధ్యక్షుడు నరేష్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ వాహనాల వేలం రూ.3.28లక్షల ఆదాయం

36 వాహనాల వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను సోమవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం 36 వాహనాలను వేలం వేసినట్లు ములుగు ఎక్సైజ్ సిఐ ఎం సుధీర్‌కుమార్ తెలిపారు. వీటిలో 27 వాహనాలను తుక్కు కింద, తొమ్మిది వాహనాలను రోడ్ వర్తీ కేటగిరీలో వేలం వేశారు. తక్కు వాహనాల వేలం ద్వారా రూ.1.30 లక్షలు, రోడ్‌వర్తీ వాహనాల ద్వారా రూ.1.98లక్షలు ప్రభుత్వ ఖజానాకు సమకూరినట్లు తెలిపారు. అదనంగా జీఎస్‌టి రూపంలో రూ.59,040 వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు సిఐ వెల్లడించారు.

## సమస్య తెలిసిన వెంటనే స్పందించిన ఎంపి కావ్య

క్యాన్సర్ చికిత్స కోసం సదాల సంతోషికి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** క్యాన్సర్ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నామిలిగొండకు చెందిన సదాల సంతోషికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పిఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.2,50,000 ఆర్థిక సహాయాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అందజేశారు.సదాల సంతోషి క్యాన్సర్ చికిత్సకు ఆర్థిక సహాయం అవసరమన్న విషయం తన దృష్టికి రాగానే ఎంపీ డాక్టర్ కడియం కావ్య వెంటనే స్పందించి, ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, తెలిపారు. క్యాన్సర్ చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపిన ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు సదాల సంతోషి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్ల సమావేశానికి హాజరైన జనగామ కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమయంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన కలెక్టర్ల సమావేశానికి జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరయ్యారు. గృహ నిర్మాణం, భూములు, ఇతర అంశాలపై జరిగిన ఈ సమావేశంలో జిల్లాకు సంబందించిన అంశాలపై ఆయన మాట్లాడారు. మంత్రి పొంగులేటితో పాటు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ఎంపిలు కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్వినిరెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు.

## 2న పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ

తెలంగాణ పూర్వ జెఏసి నాయకుల విజ్ఞప్తి



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ ఉద్యమకారుడు, అమరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ సెప్టెంబర్ 2న హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించబడుతున్నదని, నాటి ఉద్యమ సహచరులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అభిమానులు యాది సభలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ పూర్వ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో పెద్ది నిర్వహించిన పాత్ర మరువరానిదన్నారు. పోరాటాల పురిటి గడ్డ ఓరుగల్లు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి విస్తరింప చేసిన ఘనత పెద్దికే దక్కుతుందన్నారు. విద్యార్థి ,యువజన, రైతు , ఉద్యోగ కార్మిక, కుల, ప్రజా సంఘాలను ఐక్యపరచి రాష్ట్రాన్ని సాధించే వరకు అకుంఠిత దీక్షతో కృషి చేశారన్నారు. వారి ఆకస్మిక మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ సిహెచ్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పెద్ది నిబద్ధత కలిగిన నాయకుడని, అనేక కష్టాలను ఆటంకాలను ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన మహా నాయకుడన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పోరాటాలలో ముందుండి నడిపిన ఆయన మరణం మనందరిని కలచివేసిందన్నారు.టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో సమన్వయం చేయడంలో పెద్ది కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రజల కోసం పోరాడిన నాయకులు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారన్నారు. తెలంగాణ ఆకాంక్ష వేదిక నాయకులు ఎన్ . సూరన్న మాట్లాడుతూ తెలంగాణ మలిదశ పోరాటంలో పెద్ది సాహసోపేతమైన పాత్ర నిర్వహించి పెద్దన్నగా నిలిచాడన్నారు. రాష్ట్ర సాధన అనంతరం జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్నా అప్పారావు మాట్లాడుతూ పెద్ది యాది సభలో రాజకీయాలకతీతంగా అన్ని ప్రజా సంఘాల నాయకులు, సహచర ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, ఉద్యమకారులు డాక్టర్ సాధు రాజేష్ ,జై సింగ్ రాథోడ్ ,జోరిక రమేష్ ,మంద వీరస్వామి, డాక్టర్ సూత్రపు అనిల్ , భిక్షపతి నాయక్ ,డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ వలీవుల్లా ఖాద్రీ ,నీలం రాజ్ కిషోర్, డాక్టర్ సురాసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

## ఎరువుల బుకింగ్‌కు ఎఫ్ఎఫ్ఎస్ యాప్

రైతులు ఈ కొత్త విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ:** జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువుల్ని సకాలంలో అందించేందుకు ఫార్మ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) ద్వారా ఎరువుల్ని ఉకింగ్ చేసుకు విధానాన్ని ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి తీసుకొస్తుందని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలులో ఉన్న యూరియా బుకింగ్ యాప్‌లో రైతులు ఎరువులు బుకింగ్ చేసుకుంటున్నారన్నారు. యూరియా బుకింగ్ స్థానంలోనే ఎఫ్ఎఫ్ఎస్ యా ప్ అమల్లోకి రానుందని ఈ యాప్‌లో రైతులకు అవసరమైన యూరియా, డిఎపి, ఎంఓపి, కాం ప్లెక్స్ తదితర సబ్సిడీ ఎరువులను డిజిటల్ విధానంలో పారదర్శకంగా అందించేందకు ఈ వ్యవస్థ ఉపయోగ పడుతుందన్నారు. రైతులు తమ మొబైల్‌లో ఎఫ్ఎఫ్ఎస్ యాప్ వినియోగించి ఫార్మర్ వివరాల ఆధారంగా అవసరమైన ఎరువు రకం, పరిమాణం, ఎరువు అందుబాటులో ఉన్న విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసుకొనే అవకాశం ఉందన్నారు. బుకింగ్ పూర్తయిన తరువాత జనరేట్ అయ్యే క్యూర్ కోడ్ ఎంపిక చేసిన ఎరువులు విక్రయ కేంద్రానికి వెళ్లి సంబంధిత ధృవీకరణ పూర్తి చేసి ఎరువులు పొందవచ్చునన్నారు. ఎఫ్ఎఫ్ఎస్ విధానం ద్వారా రైతులకు ఎరువుల లభ్యతపై ముందుగానే సమాచారం అందడంతో పాటు, అనవసరమైన విక్రయ కేంద్రాల చుట్టు తిరగాల్సిన పరిస్థితి తగ్గుతుందన్నారు. అదే సమయంలో ఎరువుల నిల్వలు, బుకింగ్, విక్రయాలను పర్యవేక్షించడం ద్వారా ఎరువుల పంపిణీలో మరింత పారదర్శకత సాధ్యమవుతుందన్నారు. రైతులు తమ సాగు విస్తీర్ణం పంట, అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల విక్రయదారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎఫ్ఎఫ్ఎస్ వినియోగంపై సందేహాలు, సాంకేతిక సహాయం అవసరమైన రైతులకు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.

## పకడ్బందీగా భూముల రీ సర్వే వివరాలు నమోదు

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలోని గ్రామాలలో చేపట్టిన భూ రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని భూములు కొలతలు శాఖ కార్యాలయంలో జిల్లాలోని 70 గ్రామాలలో చేపట్టిన రిసర్వే వివరాలను సాఫ్ట్వేర్ లో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూముల రీ సర్వే ను 5 దశల్లో చేపట్టిన వివరాలను భూములు, కొలతలు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, డీఐ సారంగపాణి తెలిపారు. రీసర్వే లో ముందుగా గ్రామ సరిహద్దు నిర్ధారణకు సర్వే, గ్రామకంఠం సరిహద్దుల సర్వే, ప్రభుత్వ కాలువలు రోడ్లు శిఖం భూముల సర్వే, ప్రభుత్వ ఆస్తులు, పాఠశాలలు, ఆసుపత్రులు, అసన్ చేసిన భూముల రీ సర్వే, పట్టాదారు భూముల రీ సర్వేను చేపట్టినట్లు కలెక్టర్ కు వివరించారు.ఈ సర్వే కు సంబంధించి డేటాను సాఫ్ట్ వేర్ లో క్షేత్రస్థాయిలో భూముల రీ సర్వే వివరాలను, ల్యాండ్ పార్సల్ మ్యాప్స్( ఎల్ పి ఎ) సిద్ధం చేస్తున్నారా అని కలెక్టర్ అడిగారు. రైతుల వారీగా పాలిగన్ మ్యాప్ ల నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీ సర్వే సమగ్ర వివరాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా సర్వేయర్లు స్టాలిన్, విజయ్, సుజాత, ఉన్నారు.

**జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను అందజేయగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ... ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సిఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/రాయపర్తి :** పేద ప్రజల ఆరోగ్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ భరోసా లాంటిదని పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు అనారోగ్యం కోసం చికిత్స తీసుకొని అప్పుల పాలు కాకుండా వారిని అందరిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతి అర్హత గల కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా అనారోగ్యంతో బాధపడొద్దని అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, నాయకులు మందాటి సుదర్శన్‌రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఇంతల వీరన్న, కూస మహేందర్, చెవ్వు కాశీనాథం, ప్రశాంత్, రాందాస్, గుగులోత్ శ్రీనివాస్, జనగాం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వైవి గణేష్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వైవి గణేష్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణికి మొత్తం 136 దరఖాస్తులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 42, జీడబ్ల్యూఎంసీ కి 26 , హౌసింగ్ శాఖకు 21, డిఆర్డీవో 16, ఇతర శాఖలకు సంబంధించిన 31 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జిడబ్ల్యూఎంసి, డిఆర్డీవో పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డిఆర్డీవో నాగ పద్మజ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గూడూరు రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల రైతుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం తో పాటు సాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ డీసీసీ అధ్యక్షురాలు ఉమా ము రళి నాయక్ గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గూడూరు గ్రామ రైతులకు రెండు పంటలు పండేలా పాకాల వాగు నుంచి పైప్‌లైన్ ద్వారా చంద్రు చెరువుకు నీటీని తరలించి లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో కోడి చెరువు బొంబాయి కుంట తాళ్లతండా పరిధిలోని చెరువులకు సాగునీరు అందించే ప్రాజెక్టును మంజూరు చేయాలని కోరారు.ఈపథకం అమలైతే గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వాత పరిష్కారం అభించడంతో పాటు రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పాడుతుందని వివరించారు. గూడూరు గ్రామ రైతులు చాలా కాలంగా ఎదుర్కోంటున్న భూమి పట్టాల సమస్యను పరిష్కరించి అర్హులైన రైతులకు పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడిని కోరారు. గూడూరు అభివృద్ధికి అవసరమైన సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీలు తదితర మౌలిక వసతులు పనులకు నిధులు మంజూరు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను రాజ్యసభ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సాగునీటి సమస్యలు భూమి పట్టాల సమస్యతో పాటు గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన సహకారం అందించాలని నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి జిల్లా మండల నాయకులు మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి బీరం శ్రీపాల్ రెడ్డి దామరవంచ సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్ ఓర్సు రాజేందర్ సేరేష్ నాయకులు పాల్గోన్నారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పి అశోక్



ప్రజాపక్షం/జగిత్యాల : శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పో లీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు .దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు ,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్‌లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్ధంగా డి.జె వినియోగించరాదని తెలిపారు.శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జి ల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రత ల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## గోదావరి వద్ద చెత్త డంపింగ్‌పై బిఆర్ఎస్ ఆగ్రహం



ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి వద్ద గోదావరి నది సమీపంలో చెత్తను డంపింగ్ చేయడంపై బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం చెత్త డంపింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,పార్టీ మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్‌కుమార్, సీనియర్ నాయకులు సంగి శేఖర్ మాట్లాడుతూ గతంలో చెత్త డంపింగ్‌కు మూడు స్థలాలను గుర్తించి జిఒ కాపీలు మున్సిపాలిటీకి అందించినప్పటికీ వాటిని వినియోగించడం లేదని విమర్శించారు. వెంటనే ప్రత్యామ్నాయ డంపింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసి గోదావరిని పరిరక్షించాలని, సమస్యను పరిష్కరించకపోతే బిఆర్ఎస్ తరుపున మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31 మంది సర్వేయర్ల లైసెన్సులు రద్దు అన్యాయం



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి జిల్లాలో 31 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయడం అన్యాయమని ఆరోపించారు.లైసెన్సుల రద్దుతో ఉపాధి కోల్పోయిన సర్వేయర్లకు ఆమె సంఘీభావం ప్రకటించారు.ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రద్దు చేసిన లైసెన్సుల విషయంలో ప్రభుత్వం పునరాలోచించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో లైసెన్సెడ్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరవింద్,రాష్ట్ర సలహాదారు గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుపతి, సురేష్, గోపి,అభిలాష్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలే లక్ష్యం



ప్రజాపక్షం/కోరుట్ల: కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను మెట్‌పల్లి డిఎస్‌పిరాములు సోమవారం వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డిఎస్‌పికి పో లీస్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని వివిధ విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల ఫైల్స్, వివిధ రకాల రిజిస్టర్లు, స్టేషన్ రికార్డులు, దర్యాప్తుకు సంబంధించిన పత్రాలు, ఇతర ముఖ్యమైన దస్తావేజులను డీఎస్పీ ఏ. రా ములు పరిశీలించారు. దర్యాప్తు పూర్తయిన కేసులకు సంబంధించి రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి, స్టేషన్ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా పోలీసుల దృ ష్టికి తీసుకువచ్చే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు.ఈ స ందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ పోలీసు విధులు ఎంతో బాధ్యతతో కూడుకున్నవని, విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, అప్రమత్తత ఎంతో అవసరమని డిఎస్‌పి ఏ. రాములు పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిఘా పెంచడంతో పాటు రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహి ంచే ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమనిడిఎస్‌పి పేర్కొన్నారు.ఈ వార్షిక తనిఖీలో కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ,ఎస్ఐ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్రిమెంట్లపై గుడ్డి వ్యతిరేకతతో దుష్ప్రచారం :రంగు శ్రీను

ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణి సమ్మె ప్రధాన డిమాండ్లలో ఒకటైన అలవెన్సులపై పడే టాక్స్ ను యాజమాన్యమే భరించే విధంగా అగ్రిమెంట్ చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలేని కొన్ని కార్మిక సంఘాలు గుర్తింపు సంఘంపై విషం చిమ్ముతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను ఒక ప్రకటన లో విమర్శించారు.శాశ్వతంగా గని కార్మికులు ఉన్నంతవరకు ఈ హక్కు శాశ్వత హక్కులలో ఒకటిగా చరిత్రలో నిలిచిపోతుందని,దీని ద్వారా ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులకు సుమారు 50 వేల పై చిలుకు వరకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్మిక ద్రోహానికి టీబీజీకేఎస్ పాల్పడిన నేపథ్యంలో సింగరేణి ఎన్నికలలో పోటీ చేస్తే ఓడిపోతామనే భయంతో గత ఎన్నికలలో పోటీలో కూడా నిలబడలేని దుస్థితి ఈ సంఘానిదని , టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కోల్ బెల్ట్ ప్రాంతమంతా తీవ్ర వ్యతిరేకత మూటకట్టుకున్న నేపథ్యంలో 11 అసెంబ్లీ నియోజకవర్గాలకు 11 నియోజకవర్గాలు ఓటమిని చవిచూసి ప్రభుత్వాన్నే కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు.సింగరేణి లో ప్రభుత్వ పాలక సంఘ నాయకులు కార్మిక వర్గానికి శాశ్వత సంఘాలు కావని,దీనిని దృష్టిలో ఉంచుకొని కార్మిక వర్గ దృక్పథంతో శాశ్వత హక్కులు తెచ్చిన సంఘంగా ఉన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పై విశ్వాసం ఉంచాలని ఆయన కార్మిక వర్గానికి గుర్తు చేశారు.

# పర్యాటక ప్రాంతంగా హుస్నాబాద్

*గౌరవెళ్ళిని త్వరతగతిన పూర్తి చేస్తాం
* 'పిఎం సూర్య ఘర్ 'తో అక్కన్నపేటలో ఇంటింట 'సోలార్ వెలుగులు'
* రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజాపక్షం/అక్కన్నపేట/ హుస్నాబాద్ : హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతీ పల్లెను,గిరిజన తండాలను ఆదర్శనీయంగా తీర్చిదిద్దేలా ప్రజా పాలన సాగిస్తామని, సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో అభివృద్ధికి కేరాఫ్‌గా హుస్నాబాద్‌ను అగ్రగామిగా నిలిచేలా దృష్టిసారిస్తామని రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.'పల్లె పల్లెకు పొన్నం అన్న..పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్,అక్కన్నపేటలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ అభివృద్ధికి కేం ద్రం నుంచి రావాల్సిన నిధులు,ప్రాజెక్టులు,అనుమతుల విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెం దుతుందని మంత్రి పేర్కొన్నారు.ప్రధానమంత్రి చెబుతు న్న వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే ప్రతీ రాష్ట్రం అ భివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలో ఉన్నప్పటికీ దేశ అభివృద్ధి విషయ ంలో కేంద్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉ న్నామని,తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడం, అ ంతర్జాతీయ వేదికలపై రాష్ట్ర సామర్థ్యాన్నీ ప్రపంచానికి పరిచయం చేయడం,అన్ని వర్గాలను కలుపుకొని సమగ్ర అభివృద్ధి సాధించడం ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు

ప్రజాపాలనలో సంస్కరణల హోరు

**త్వరలోనే అక్కన్నపేటలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు**


గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,త్వరలోనే హుస్నాబాద్ ని యోజకవర్గ రైతాంగానికి సాగునీరందించే దిశగా గౌరవె ళ్లి రిజర్వాయర్ పనులను త్వరతగతిన పూర్తి చేసే బా ధ్యత తనదేనని గడువులోగా పూర్తి చేయకపోతే వచ్చే ఎ న్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొ న్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు.సోమవారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని కట్కూర్, దుబ్బతండా,దాసుతండా,చాపగానితండా,పంతుల్ తండా,కన్నారం గ్రా మాల్లో 'పల్లె పల్లెల్లో ప్రజాపాలన' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడారు.గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రజల్లోకి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తూ వినతులు స్వీకరించారు.ప్రజల సమక్షంలో అధికారులతో సంక్షేమ,అభివృద్ధి పనులపై సమీక్షించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ వంటి పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయదని..కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.రైతులను ప్రోత్సహించేందుకు ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తద్వారా అధిక ఆదాయాన్నీ పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల స్థాయి అ ధికారులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,గ్రామస్థులు, మ హిళా సంఘాల ప్రతినిధులు,పాల్గొన్నారు.

## ఎఐటియుసి రాష్ట్ర మహాసభల ప్రాంగణాన్ని పరిశీలించిన సిపిఐ నేత చాడ



ప్రజాపక్షం/కరీంనగర్: ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు సె ప్టెంబర్ 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు కరీంనగర్ నగరంలో జ రగనున్న పద్మనాయక కల్యాణ మంట పాన్ని సిపిఐ, ఎఐటియుసి నాయకులతో కలసి సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారి కరీంనగర్ లో ఎఐటియుసి రాష్ట్ర మహాసభలు కరీంనగర్ లో నిర్వహిస్తున్నామని 33 జిల్లాల నుండి ఎఐటి యుసి అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధు లు దాదాపుగా 700 మంది హాజరుకానున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే మహాసభల్లో పాల్గొనే ప్రతినిధులకు వసతి, ప ద్మనాయక కల్యాణ మండపంలో ఏర్పాట్లు పూ ర్తి కావస్తున్నాయని తెలిపారు.6వ తేదీన సర్కస్ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగుతుందని,మహాసభల విజయవంతం కోసం కార్మిక లోకం కరీంనగర్‌లో కదం తొక్కాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మహాసభల ప్రాంగణాన్ని పరిలిశీలించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ప ంజాల శ్రీనివాస్,ఎఐటియుసిజిల్లా ప్రధాన కా ర్యదర్శి సమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ స భ్యులు కొయ్యడ సృజన్ కుమార్,న్యాలపట్ల రా జు,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిప ల్లి రాజు,నాయకులు నునావత్ శ్రీనివాస్, సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ గృహ ప్రవేశాల్లో ఎమ్మెల్యే



ప్రజాపక్షం /రాయికల్ : రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన కండ్లపల్లి భీమరాజు నర్సయ్య,రామాజీపేట గ్రామానికి చెందిన సూర మౌనిక విజయ్,కమీరె లక్ష్మీ రాజం,ఇటిక్యాల గ్రామానికి చెందిన నేరేళ్ల కిష్టమ్మ లస్మయ్య లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి సోమవారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీరలను కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ అనేది గొప్ప కార్యక్రమమని,జగిత్యాల నియోజకవర్గనికి 10 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యే విదంగా కృషి చేస్తానని అన్నారు.మొదటి విడత 3500 2వ విడత 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు.గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.జగిత్యాల పట్టణానికి 4500 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేసిన కేసీఆర్ కి అదేవిదంగా మౌలిక సదుపాయాలు కల్పన కోసం 36 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఇండ్ల మంజూరు చేయలేక పోయామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగారెడ్డి,కోల శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి, తంగెళ్ల రమేష్,సర్పంచ్ వనిత రమేష్ మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్,మోహన్ రావు,ఉప సర్పంచ్ నరసయ్య,వి ఎస్ ఎస్ చైర్మన్ ప్రణయ్,సర్పంచులు అంజన్న, మల్లేశం,సాయి,చంద్రశేఖర్,శేఖర్,మాజీ సర్పంచులు పాలకుర్తి రవి,పాదం రాజు,రాజేశం,రాజు,గ్రామ నాయకులు కిషన్ నాయక్,నర్సయ్య లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే కచ్చితత్వంతో పూర్తి

కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల: జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో కచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ, భూ భారతి, సాదాబైనామా, ఎస్ ఐ ఆర్, 22 ఏ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ముందుగా మండలాల వారిగా భూముల రీ సర్వే ప్రక్రియ, వివిధ అంశాలపై తహసీల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భూముల రీ సర్వేలో భాగంగా భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ఆయా భూముల సర్వే నంబర్ల వివరాల సమాచారం చేరవేయాలని తెలిపారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో నిత్యం పరిశీలించాలని సూచించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే చేసేప్పుడు రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ అధికారులు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్ భూముల రీ సర్వే, భూ భారతి, సాదాబైనామా, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పనులను పకడ్బందీగా చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



ప్రజాపక్షం/ సిద్దిపేట : బడి తెరిచి 3 నెలలైనా యూనిఫామ్స్ లేవని, ఆ బట్టల కాంట్రాక్టును మఫత్‌లాల్ అనే గుజరాత్ కంపెనీకి కట్టబెట్టారనీ, ఆ గుజరాత్ నుంచి బట్టలు ఎప్పుడొస్తాయో, పిల్లలకు ఎప్పుడు కుట్టిస్తారో తెలియని దయనీయ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందనీ, యూనిఫామ్స్, స్కూల్ బ్యాగ్, టై, షూస్ అన్నీ వెంటనే విద్యార్థులకు అందించాలనీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. సోమావారం సిద్దిపేటలోని న్యూ హై స్కూల్ కరీంనగర్ రోడ్ లో శనివారం జరిగిన జూనియర్ అసిస్టెంట్ కనకయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రిహరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వడంలో, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. ఈ మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారనీ, మరోవైపు జీవో 97 తీసుకువచ్చి వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థులను రోడ్డు మీదకు తెచ్చారనీ, బడుల నిర్వహణకు ఇచ్చే స్కూల్ గ్రాంట్స్ కూడా విడుదల కావడం లేదనీ అన్నారు. పదిలో మంచి మార్కులు సాధించే ఉత్తమ విద్యార్థులకు నా సొంత డబ్బులతో ఐప్యాడ్లు బహుమతిగా ఇప్పిస్తాననీ అన్నారు.

**ప్రభుత్వ బడులను మూసివేసేందుకు కాంగ్రెస్ కుట్ర**

రాష్ట్రంలోని 27వేల పాఠశాలలను 4వేల పాఠశాలలుగా తగ్గిస్తామని సాక్షాత్తు సిఎ రేవంత్‌రెడ్డి చెపుతున్నారని. అంటే బడులు మూసివేయడమే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. జీవితకాలం పనిచేసి రిటైర్ అవుతున్న ఉద్యోగులకు వారు సొంతంగా దాచుకున్న జిపిఎఫ్,ఇన్స్‌రెన్స్ డబ్బులు ఇవ్వటానికి సైతం ప్రభుత్వం ముప్పుతిప్పలు పెడుతుందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా తడ్కపల్లిలో జోగు వెంకటేశం ఉపాధ్యాయుడు పదవి విరమణ కార్యక్రమంలో మాట్లాడారు. ఆరు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని,పిఆర్‌సి ఊసేలేదని, సిపిఎస్ రద్దు చేసి,ఓపిఎస్ తెస్తామని ఎన్నికల్లో చెప్పి మూడేళ్లయిన కనీసం కమిటీ కూడ వేయలేదని,చర్చలు జరుపలేదని హరీష్‌రావు ఎద్దేవా చేశారు. వచ్చె నెల 7 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యలపై లేవనేత్తి ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో సాధించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫాం సర్వీసెస్ ఉద్యోగాల భర్తీలో పెద్దపల్లి జిల్లాకు చెందిన అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం కరీంనగర్‌లోని రేకుర్తి సమీపంలోని కిమ్స్ పి.జి. కళాశాలలో పెద్దపల్లి జిల్లా అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న యువశక్తి పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ తరగతులను పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ప్రత్యేకంగా ముచ్చటించి, శిక్షణ విధానం, బోధన, వసతి, భోజనం తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు క్రమశిక్షణ,పట్టుదలతో నిరంతరం శ్రమించాలని సూచించారు.జిల్లా యంత్రాంగం కల్పిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదవాలి.శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమర్థవంతంగా అందించాలని సంబంధిత అధికారులు, శిక్షణ నిర్వాహకులకు సూచించారు.పెద్దపల్లి జిల్లా అభ్యర్థుల కోసం కరీంనగర్‌లోని శౌర్య డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నారు.జూలై 27, 2026న ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం 100 రోజుల పాటు కొనసాగనుంది. యూనిఫాం సర్వీసెస్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షలకు అభ్యర్థులను సమర్థవంతంగా సన్నద్ధం చేయడమే శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం 100 మంది బాలికలు, 150 మంది బాలురు కలిపి మొత్తం 250 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎక్స్ సర్వీస్‌మెన్ ఎల్. మహిపాల్ రెడ్డి,శౌర్య డిఫెన్స్ అకాడమీ అధ్యాపకులు,కోఆర్డినేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సమగ్ర అభివృద్ధే ధ్యేయం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



ప్రజాపక్షం/కరీంనగర్: నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ తెలిపారు.కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్‌లో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులతో చేపట్టనున్న నూతన సిసిరోడ్డు , పైప్ డ్రైన్ నిర్మాణ పనులకు కేంద్ర మంత్రి, మేయర్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. నగరంలోని అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం, నాణ్యమైన సిసిరోడ్ల నిర్మాణం ద్వారా కాలనీవాసుల దశాబ్దాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు లోపించకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావ్, స్థానిక కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, ఇతర డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాలనీ ప్రముఖులు , డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ఎఐ'తో ఎన్నో లాభాలు

ఆల్ఫోర్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రారంభం




ప్రజాపక్షం/కరీంనగర్: ఆర్టిఫిషియల్ ఇంటలిజె న్స్ ద్వారా పనులను వేగవంతం చేయవచ్చని, నిఘా సైతం పెట్టి వ్యక్తుల యొక్క పనిచేసే విధానాన్ని తెలుసుకోవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లి లోని ఆద్య క్యాంపస్‌లో ఆల్ఫోర్స్ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ వలన మానవాళికి ఎన్నో లాభాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ దీనిని సరియైన పద్ధతిలో ఉపయోగించుకుని విజయాలను సొంతం చేసుకోవాలని అన్నారు. చాలా పనులు త్వరగా పూర్తి చేయవచ్చని, సమయాన్ని సైతం వృధా కాకుండా చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని వివిధ రకాల విషయాలకు సమాచాన్ని ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా సేకరించవచ్చని, ప్రతి ఒక్కరికి దీని మీద అవగాహన ఉండాలని తెలిపారు. కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలకు సంబంధించిన విశ్లేషణ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెంట్ ద్వారా తెలుసుకోవచ్చని, తెలంగాణ రాష్ట్రంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలవారు ప్రథమంగా ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్‌ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు కీలకమైన సమాచారం ఇవ్వడంలో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ వ్యవహరిస్తుందన్నారు. ప్రధానంగా ఐఐటి ,నీట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు గొప్ప వరం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సాఫ్ట్వేర్ ప్రతినిధులు, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు

తెలంగాణా ప్రభుత్వము

ఫారం-6

(ప్రాథమిక ప్రకటన)

(చట్టం -30/2013 లోని 11(1) మరియు సబ్ రూల్-1, రూల్ 19 ప్రకారం)

| | |
|---|---|
| ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్&ఆర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యస్.ఆర్.ఎల్.ఐ.పి.యూనిట్-I, పాల్వంచ ఆర్.సి.నెం. సి /109/2024 | తేది: 19.08.2026 |
| జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారి ఉత్తర్వులు నెం. జి/2497/2026 | తేది: 20.08.2026 |
| భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజ పత్రము నెం. బి3/60/2026 | తేది: 24.08.2026 |

ఈ దిగువ నిర్దిష్ట పరచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం, పెద్దిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.75-35 గుంటలు ప్రజా ప్రయోజనం నిమ్మిత్తం అనగా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ క్రింద డిస్ట్రిబ్యూటరి కెనాల్-12L-RM, ప్యాకేజి నెం.2, పెద్దిరెడ్డిగూడెం గ్రామము వద్ద ఈ దిగువ చూపిన భూమి అవసరమై ఉన్నదని భావించినందున భూసేకరణ, పుణరావాస, పునఃనిర్మాణం కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కుచట్టం 30/2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారిచేయనైనది.

భూసేకరణ వలన భూనిర్వాసితులయ్యే కుటుంబాలు ఏమియులేవు. నిర్వాసిత కుటుంబాల పుణరావాస, పునఃనిర్మాణం అంశాలకు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అధికారిగా నియమించబడినారు. కావున ఈ ప్రాజెక్ట్ క్రింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం, పెద్దిరెడ్డిగూడెం గ్రామంలోని విస్తీర్ణం ఎ.75-35 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధంగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచయనైనది.

షెడ్యూల్

గ్రామం:: పెద్దిరెడ్డిగూడెం మండలం:: అన్నపురెడ్డిపల్లి జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం

| క్ర.సం. | సర్వే నెం. (సబ్ డివిజన్ ప్రకారం) | సర్వే నెం. (పహాణి ప్రకారం) | సర్వే నెం. (భూభారతి ప్రకారం) | భూమి (యాజమాన్యం) | భూమి యొక్క రకం (మెట్ట/తరి) | సేకరించవలసిన విస్తీర్ణం | ఆసక్తి గల వ్యక్తి పేర్లు మరియు చిరునామా: భూమి (యాజమాన్యం) | ఆసక్తి గల వ్యక్తి పేర్లు మరియు చిరునామా: అనుభవదారుని పేరు | చెట్లు & కట్టడములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 19/2 | 19/1/Ao/3 | 19/1/అం/3 | అసైన్డ్ పట్టా | మెట్ట | 0-06 | సడియం గంగరాజు ముత్యాలు | సడియం గంగరాజు త: ముత్యాలు | జామాయిల్ |
| 2 | 19/2 | 19/1/A:/2 | 19/1అః/2 | అసైన్డ్ పట్టా | మెట్ట | 0-08 | కారం వెంకటేశ్వర్లు త: దర్మలు | కారం వెంకటేశ్వర్లు త: దర్మలు | జామాయిల్ |
| 3 | 19/2 | 19/2/A/AA | 19/2/ఏ/4 | పట్టా | మెట్ట | 0-19 | జోగు కృష్ణయ్య త: మల్లయ్య | జోగు కృష్ణయ్య త: మల్లయ్య | మామిడి -11 |
| 4 | 19/2 | 19/2/ఏ/A | 19/2/ఏ/2 | పట్టా | మెట్ట | 0-19 | జోగు వెంకటరమణ భ: రాంబాబు | జోగు వెంకటరమణ భ: రాంబాబు | మామిడి-12 టేకు-08 |
| 5 | 19/2 | 19/2/A/AA | 19/2/ఏ/4 | పట్టా | మెట్ట | 0-23 | జోగు కృష్ణయ్య త : మల్లయ్య | జోగు కృష్ణయ్య త : మల్లయ్య | మామిడి టేకు |
| 6 | 19/2 | 19/1/E | - | - | మెట్ట | 0-07 | ప్రభుత్వ భూమి | పద్దం రాధాకృష్ణ త: పోతప్ప | జామాయిల్ |
| 7 | 19/2 | 19/1/Ao/1 | 19/1/అం/1 | అసైన్డ్ పట్టా | మెట్ట | 02-08 | సడియం గాంధీ త: ముత్యాలు | సడియం గాంధీ త: ముత్యాలు | జామాయిల్ |
| 8 | 19/2 | 19/2/AA/2/3 | 19/2/ఆ/1/3/1 | పట్టా | మెట్ట | 0-24 | పద్ధం మల్లయ్య త: పుల్లయ్య | పద్ధం మల్లయ్య త: పుల్లయ్య | జామాయిల్ |
| 9 | 19/2 | 19/2/A/1A | 19/2/అ/1అ/3/1/2 | అసైన్డ్ పట్టా | మెట్ట | 01-07 | చీమల నరసమ్మ భ: బోజ్జయ్య | చీమల నరసమ్మ భ: బోజ్జయ్య | జామాయిల్ |
| 10 | 19/2 | 19/1A:/3 | 19/1అః/3/2 | అసైన్డ్ పట్టా | మెట్ట | 0-04 | మీడియం పార్వతి భ: తిరుపతి రావు | మీడియం పార్వతి భ: తిరుపతి రావు | జామాయిల్ |
| 11 | 19/2 | 19/1/EE/2 | 19/1/EE/2 | అసైన్డ్ పట్టా | మెట్ట | 01-00 | సడియం పోతురాజు త: వీరస్వామి | సడియం చంద్ర లేఖ భ: పోతు రాజు | లేవు |
| 12 | 19/2 | 19/1/EE/2 19/2/A:/4 AA | 19/1/EE/2 19/2/A:/4 AA | అసైన్డ్ పట్టా | మెట్ట | 0-32 | సడియం పోతురాజు త: వీరస్వామి | సడియం పోతురాజు త: వీరస్వామి | లేవు |
| 13 | 19/2 | 19/1Kha/2/1 | 19/1/3 | అసైన్డ్ పట్టా | మెట్ట | 0-01 | సడియం శిరీష భ: బాలకృష్ణ | సడియం శిరీష భ: బాలకృష్ణ | లేవు |
| 14 | 19/2 | 19/2/A:/1A | 19/1/ఊ/1 | అసైన్డ్ పట్టా | మెట్ట | 01-05 | సడియం గోపయ్య త :వీరస్వామి | సడియం గోపయ్య త :వీరస్వామి | లేవు |
| 15 | 19/4 | - | - | - | మెట్ట | 0-20 | రోడ్ | రోడ్ | లేవు |
| 16 | 102/1/2 | 102/1 | 102/1 | - | మెట్ట | 0-01 1/2 | ప్రభుత్వ భూమి | షేక్ ఖాన్ సాహెబ్ త: దర్గా సాహెబ్ | జామాయిల్ |
| 17 | 107/2 | 107 | 107 | - | మెట్ట | 0-07 | ప్రభుత్వ భూమి | పద్ధం సామ్రాజ్యం భ: నాగేశ్వర రావు | లేవు |
| 18 | 107/2 | 107 | 107 | - | మెట్ట | 0-04 | ప్రభుత్వ భూమి | పద్ధం చుక్కమ్మ భ: లక్ష్మ య్య | లేవు |
| 19 | 107/2 | 107 | 107 | - | మెట్ట | 0-07 | రోడ్ | రోడ్ | లేవు |
| 20 | 116/2 | 116/A/2 117/A | 116/A/2 117/A | పట్టా | మెట్ట | 01-21 | వేముల వెంకటేశ్వర రావు త: లక్ష్మ య్య | వేముల వెంకటేశ్వర రావు త: లక్ష్మ య్య | మామిడి-52 |
| 21 | 117/2 | 117/A | 117/A | పట్టా | మెట్ట | 03-32 | వేముల వెంకటేశ్వర రావు త: లక్ష్మ య్య | వేముల వెంకటేశ్వర రావు త: లక్ష్మ య్య | మామిడి-101 |
| 22 | 117/2 | 117/AA | 117/ఆ/1 | పట్టా | మెట్ట | 03-29 | వేముల జగన్ మోహన్ రావు త: సుబ్బయ్య | వేముల జగన్ మోహన్ రావు త: సుబ్బయ్య | పామాయిల్ |
| 23 | 117/2 | 117/A/1 | 117/అ/1 | పట్టా | మెట్ట | | వేముల సురేష్ కుమార్ త: జగన్ మోహన్ రావు | వేముల సురేష్ కుమార్ త: జగన్ మోహన్ రావు | పామాయిల్ |
| 24 | 117/2 | 117/A/2 | 117/A/2 | పట్టా | మెట్ట | 01-01 | వేముల చల్లమ్మ భ: కృష్ణారావు | వేముల చల్లమ్మ భ: కృష్ణారావు | పామాయిల్, బోర్-01 |
| 25 | 117/2 | 117/A | 117/A | పట్టా | మెట్ట | 0-18 | వేముల వేంకటేశ్వర రావు త : లక్ష్మ య్య | షేక్ ఖాన్ సాహెబ్ త; దర్గా సాహెబ్ | జామాయిల్, పైప్ లైన్ |
| 26 | 118/2 | 118/A/4 | 118/A/4 | పట్టా | మెట్ట | 01-08 | వేముల చల్లమ్మ భ: కృష్ణారావు | వేముల చల్లమ్మ భ: కృష్ణారావు | పామాయిల్, బోర్-01 |
| 27 | 118/2 | 118/E/1 | 118/ఇ/1 118/ఈ/1 | పట్టా | మెట్ట | 01-38 | ఇమ్మానేని సాంబ శివ రావు త: నారాయణ | ఇమ్మానేని సాంబ శివ రావు త: నారాయణ | జామాయిల్ టేకు-20 |
| 28 | 118/2 | 118/EE | 118/EE | పట్టా | మెట్ట | 0-02 | జోగు వెంకట రమణ త: రాంబాబు | జోగు వెంకట రమణ త: రాంబాబు | మామిడి -- |
| 29 | 133/2 | 133/A/1 | 133/A/2 | పట్టా | మెట్ట | 0-19 | బోయినపల్లి తిరుపతి రావు త: గోపాల రావు | బోయినపల్లి తిరుపతి రావు త: గోపాల రావు | మామిడి-16 టేకు-45 వేప-05 |
| 30 | 147/2 | 147/A/A | 147/అ/అ | పట్టా | మెట్ట | 01-27 | బోయినపల్లి ఉమా మహేశ్వర రావు త: ప్రకాష్ రావు | బోయినపల్లి ఉమా మహేశ్వర రావు త: ప్రకాష్ రావు | జామాయిల్, పైప్ లైన్ |
| 31 | 147/2 | 147/AA/E | 147/A/E | పట్టా | మెట్ట | 01-39 | బోయినపల్లి అరుణ భ: వెంకట సత్యనారాయణ | బోయినపల్లి అరుణ భ: వెంకట సత్యనారాయణ | జామాయిల్, పైప్ లైన్ |
| 32 | 148/2 | 148 | 148/2 | పట్టా | మెట్ట | 02-11 | రంగినేని సూర్యకుమారి భ : సుబ్బారావు | రంగినేని సూర్యకుమారి భ : సుబ్బారావు | పామాయిల్-103 |
| 33 | 161/2 | 161 | - | - | మెట్ట | 0-15 | షేక్ ఫకీర్ అహమద్ త:అలీ | పటాన్ రహీం ఖాన్ త: ఖాసీం ఖాన్ | జామాయిల్ |
| 34 | 161/2 | 161 | - | - | మెట్ట | 0-15 | షేక్ ఫకీర్ అహమద్ త:అలీ | పటాన్ రషీద్ ఖాన్ త: ఖాసీం ఖాన్ | జామాయిల్ |
| 35 | 161/2 | 161 | - | - | మెట్ట | 0-22 | షేక్ ఫకీర్ అహమద్ త:అలీ | పటాన్ యాకుబ్ ఖాన్ త: జానీఖాన్ | టేకు-3 |
| 36 | 161/2 | 161 | 161/3 | పట్టా | మెట్ట | 0-01 | వేముల జగన్ మోహన్ రావు త: సుబ్బయ్య | వేముల జగన్ మోహన్ రావు త: సుబ్బయ్య | జామాయిల్ |
| 37 | 162/2 | 162/A | 162/A | పట్టా | మెట్ట | 01-13 | దామెర రమాదేవి భ: వెంకట హనుమ సత్య ప్రసాద్ | దామెర రమాదేవి భ: వెంకట హనుమ సత్య ప్రసాద్ | మామిడి జామాయిల్ |
| 38 | 162/2 | 162/AA 162/E/2 | 162/E/2 | - | మెట్ట | 05-27 | వేముల రామయ్య త: రంగయ్య, వేముల వెంకటేశ్వర్ రావు త: సీతారామయ్య | బొల్లంపల్లి వెంకటేశ్వర్ రావు త : కృష్ణయ్య | జామాయిల్ |
| 39 | 162/2 | 162/E/1 | 162/E/1 | పట్టా | మెట్ట | 1-00 | రంగినేని సూర్యకుమారి భ: సుబ్బా రావు | రంగినేని సూర్యకుమారి భ: సుబ్బా రావు | పామాయిల్ -47 |
| 40 | 162/2 | 162/E/1 | 162/E/1 | పట్టా | మెట్ట | 0-26 | రంగినేని సూర్యకుమారి భ: సుబ్బా రావు | రంగినేని సూర్యకుమారి భ: సుబ్బా రావు | జామాయిల్ |
| 41 | - | - | - | - | మెట్ట | 0-04 | రోడ్ | రోడ్ | లేవు |
| 42 | 163/2 | 163EE/1 | 163/EE/1 | పట్టా | మెట్ట | 0-28 | బోయినపల్లి ఉమా మహేశ్వర రావు త: ప్రకాష్ రావు | బోయినపల్లి ఉమా మహేశ్వర రావు త: ప్రకాష్ రావు | జామాయిల్, పైప్ లైన్ |
| 43 | 163/2 | 163/EE/2 | 163/EE 2/1 | పట్టా | మెట్ట | 0-10 | బోయినపల్లి వెంకట సత్యనారాయణ త: తిరుపతయ్య | బోయినపల్లి వెంకట సత్యనారాయణ త: తిరుపతయ్య | జామాయిల్ టేకు-02, పైప్ లైన్ |
| 44 | 164/2 | 164/A | 164/E/1/1 | పట్టా | మెట్ట | 0-15 | దామెర రజినిష్ త: వెంకట హనుమ సత్య ప్రసాద్ | దామెర రజినిష్ త: వెంకట హనుమ సత్య ప్రసాద్ | జామాయిల్ |
| 45 | 164/2 | 164/E | 164/AA | పట్టా | మెట్ట | | దామెర రమదేవి భ: వెంకట హనుమ సత్య ప్రసాద్ | దామెర రమదేవి భ: వెంకట హనుమ సత్య ప్రసాద్ | జామాయిల్ |
| 46 | 164/3 | - | - | - | మెట్ట | 0-11 | రైల్వే లైన్ | రైల్వే లైన్ | -- |
| 47 | 164/4 | 164/E | 164/E/1/1 | పట్టా | మెట్ట | 0-10 | దామెర రజినిష్ త: వెంకట హనుమ సత్య ప్రసాద్ | దామెర రజినిష్ త: వెంకట హనుమ సత్య ప్రసాద్ | జామాయిల్ |
| 48 | 164/4 | 164/E | 164/AA | పట్టా | మెట్ట | | దామెర రమ దేవి త: వెంకట హనుమ సత్య ప్రసాద్ | దామెర రమ దేవి త: వెంకట హనుమ సత్య ప్రసాద్ | జామాయిల్ |
| 49 | 164/4 | 165/1/A | 165/1/1 | పట్టా | మెట్ట | 0-18 | షేక్ అబ్దుల్ హుస్సేన్ త: సిద్దిక్ | షేక్ అబ్దుల్ హుస్సేన్ త: సిద్దిక్ | లేవు |
| 50 | 165/2 | 168/1 | 168/1 | పట్టా | మెట్ట | 02-10 | షేక్ అబ్దుల్ హుస్సేన్ త: సిద్దిక్ | షేక్ అబ్దుల్ హుస్సేన్ త: సిద్దిక్ | జామాయిల్ |
| 51 | 165/2 | 165/1/AA | 165/1/2 | పట్టా | మెట్ట | 0-10 | షేక్ రహీమున్నిస బేగం భ: మొహమ్మద్ హుస్సేన్ | షేక్ రహీమున్నిస బేగం భ: మొహమ్మద్ హుస్సేన్ | జామాయిల్ |
| 52 | 165/2 | 165 | 165/2/2 | పట్టా | మెట్ట | 0-24 | షేక్ మొహమ్మద్ రఫీ త: హుస్సేన్ | షేక్ మొహమ్మద్ రఫీ త: హుస్సేన్ | జామాయిల్ |
| 53 | 165/2 | 165 | 165/2/1 | పట్టా | మెట్ట | 0-18 | షేక్ జాకీర్ హుస్సేన్ త: మొహమ్మద్ హుస్సేన్ | షేక్ జాకీర్ హుస్సేన్ త: మొహమ్మద్ హుస్సేన్ | జామాయిల్ |
| 54 | 165/3 | - | 165/3 | పట్టా | మెట్ట | 0-16 | రైల్వే లైన్ | రైల్వే లైన్ | - |
| 55 | 165/4 | 165 | 164/A/2 | పట్టా | మెట్ట | 0-07 | షేక్ రిజ్వన బేగం భ: గఫ్ఫర్ | షేక్ రిజ్వన బేగం భ: గఫ్ఫర్ | జామాయిల్ |
| 56 | 166/2 | 166/A1 | 166/A1 | పట్టా | మెట్ట | 0-05 | అజ్మీర శ్రీనివాస్ రావు త: వీరభద్రం | అజ్మీర శ్రీనివాస్ రావు త: వీరభద్రం | జామాయిల్ |
| 57 | 173/2 | 173/E | 173/AA/2 | పట్టా | మెట్ట | 0-08 | యలగ కృష్ణయ్య త: రామయ్య | యలగ కృష్ణయ్య త: రామయ్య | జామాయిల్ |
| 58 | 173/2 | 173/A | 173/A | పట్టా | మెట్ట | 01-34 | యలగ చంద్రయ్య త: వీరయ్య | యలగ చంద్రయ్య త: వీరయ్య | లేవు |
| 59 | 173/2 | 173/AA/3 | 173/AA/5 | పట్టా | మెట్ట | 00-20 | అన్న కోమలి భ: బాలరాజు | అన్న కోమలి భ: బాలరాజు | లేవు |
| 60 | 173/2 | 173/AA/1 | 173/AA/4 | పట్టా | మెట్ట | 01-00 | యలగ శ్రీనివాస్ రావు త: రామయ్య | యలగ శ్రీనివాస్ రావు త: రామయ్య | - |
| 61 | 173/2 | 173/AA/5 173/E | 173/AA/2 173/E 173/AA/6 | పట్టా | మెట్ట | 01-02 | యలగ కృష్ణయ్య త: రామయ్య | యలగ కృష్ణయ్య త: రామయ్య | జామాయిల్ |
| 62 | 173/3 | - | 173/AA/1 | - | మెట్ట | 0-31 | నేషనల్ హైవే | నేషనల్ హైవే | లేవు |
| 63 | 173/4 | 173/AA | - | పట్టా | మెట్ట | 0-27 | యలగ రామయ్య త: వీరయ్య | తెల్లురి కుమారి భ:వెంకటేశ్వర్లు | లేవు |
| 64 | 173/4 | 173/AA | - | పట్టా | మెట్ట | | | తెల్లురి రాంబాబు త: నగేష్ | లేవు |
| 65 | 173/4 | 173/AA | - | పట్టా | మెట్ట | | | తెల్లురి లజర్ త: ప్రకాశం | లేవు |
| 66 | 173/4 | 173/AA | - | పట్టా | మెట్ట | | | తెల్లురి యాకుబ్ త; ప్రకాశం | లేవు |
| 67 | 174/2 | 174/EE | 174/EE/1/1/1 | పట్టా | మెట్ట | 0-01 | ఇమ్మానేని మమత భ: శ్రీనివాస రావు | ఇమ్మనేని మమత భ: శ్రీనివాస రావు | పామాయిల్ |
| 68 | 179/2 | 179 | - 179 | పట్టా | మెట్ట | 0-04 1/2 | చందవాత్ సక్కుబాయి భ: నాగేశ్వర రావు | చందవాత్ సక్కుబాయి భ: నాగేశ్వర రావు | జామాయిల్ |
| 69 | 179/2 | 179/1 | 179/1 | పట్టా | మెట్ట | 0-09 | మంచినీళ్ళ వెంకటేశ్వర్లు త: పుల్లయ్య | వేల్పుల సురేష్ త: వెంకులు | లేవు |
| 70 | 179/2 | 179/1 | 179/1 | పట్టా | మెట్ట | 0-10 | మంచినీళ్ళ వెంకటేశ్వర్లు త: పుల్లయ్య | వేల్పుల కొండయ్య త: వెంకులు | లేవు |
| 71 | 179/2 | 180 | 180 | పట్టా | మెట్ట | 0-12 1/2 | షేక్ రియజుధిన్ త: మహబూబ్ అలీ | షేక్ రియజుధిన్ త: మహబూబ్ అలీ | లేవు |
| 72 | 180/2 | 180 | - | పట్టా | మెట్ట | 0-07 | మంచినీళ్ళ వెంకటేశ్వర్లు త: పుల్లయ్య | పటాన్ ఖాదర్ ఖాన్ త: మహబూబ్ ఖాన్ | లేవు |
| 73 | 180/2 | 180 | 180 | పట్టా | మెట్ట | 0-22 | యస్.కె. రియజుదిన్ త: మహబూబ్ అలీ | యస్.కె. రియజుదిన్ త: మహబూబ్ అలీ | లేవు |
| 74 | 181/2 | 180 | - | పట్టా | మెట్ట | 0-00 1/2 | మంచినీళ్ళ వెంకటేశ్వర్లు త: పుల్లయ్య | అమితాబచన్ త: శబీర్ | లేవు |
| 75 | 181/2 | 181 | 181 | పట్టా | మెట్ట | 01-07 1/2 | మంచినీళ్ళ వెంకటేశ్వర్లు త: పుల్లయ్య | పటాన్ ఖాదర్ ఖాన్ త: మహబూబ్ ఖాన్ | బోర్ 01 |
| 76 | 182/2 | 181 | 181 | పట్టా | మెట్ట | 0-11 | మంచినీళ్ళ వెంకటేశ్వర్లు త: పుల్లయ్య | పటాన్ ఖాదర్ ఖాన్ త: మహబూబ్ ఖాన్ | లేవు |
| 77 | 182/2 | 182 | - 182 | పట్టా | మెట్ట | 0-24 | ఆళ్ళ వెంకట నరసమ్మ భ: వెంకయ్య | ఎస్ డి. షబ్బీర్ త: ముశాఫ్ | లేవు |
| 78 | 182/2 | 182 | 182 | పట్టా | మెట్ట | 0-12 | ఆళ్ళ వెంకట నరసమ్మ భ: వెంకయ్య | తేళ్లూరి రాంబాబు త: నగేష్ | లేవు |
| 79 | 182/2 | 182 | 182 | పట్టా | మెట్ట | 02-19 | ఆళ్ళ వెంకట నరసమ్మ భ: వెంకయ్య | తేళ్లూరి కుమారి త: వెంకటేశ్వర్లు | లేవు |
| 80 | 182/2 | 182 | 182 | పట్టా | మెట్ట | | ఆళ్ళ వెంకట నరసమ్మ భ: వెంకయ్య | తేళ్లూరి రాంబాబు త: నగేష్ | లేవు |
| 81 | 182/2 | 182 | 182 | పట్టా | మెట్ట | | ఆళ్ళ వెంకట నరసమ్మ భ: వెంకయ్య | తేళ్లూరి లాజర్ త: ప్రకాశం | లేవు |
| 82 | 182/2 | 182 | 182 | పట్టా | మెట్ట | | ఆళ్ళ వెంకట నరసమ్మ భ: వెంకయ్య | తేళ్లూరి యాకుబ్ ప్రకాశం | లేవు |
| 83 | 182/5 | --- | -- | - | | 0.04 | రోడ్ | రోడ్ | లేవు |
| 84 | Road | - | - | - | మెట్ట | 0-06 | రోడ్ | రోడ్ | లేవు |
| 85 | 187/2 | 187/A/1 | 187/A/1/2 | పట్టా | మెట్ట | 0-03 | ఎస్.డి. అన్వర్ త: జనిమియా | ఎస్.డి. అన్వర్ త: జానిమియా | లేవు |
| 86 | 188/2 | 188/A 188/AA | 188/A. 188/AA | పట్టా | మెట్ట | 01-27 | నున్న సీతారామమ్మ భ; సత్యనారాయణ | నున్న సీతారామమ్మ భ: సత్యనారాయణ | లేవు |
| 87 | 192/2 | 192/A/1 | 192/A | పట్టా | మెట్ట | 01-00 | షేక్ నజీర్ త: ఇస్మాయిల్ | షేక్ నజీర్ త: ఇస్మాయిల్ | మామిడి -63 |
| 88 | 192/2 | 192/A/2 | 192/A/1 | పట్టా | మెట్ట | 0-17 | చాంద్ పాషా త: ఇమాం | చాంద్ పాషా త: ఇమాం | మామిడి12 టేకు-2 |
| 89 | 194/2 | 194/A | 194/A | పట్టా | మెట్ట | 0-00 1/2 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | శిక్ అబ్బాస్ త: హుస్సేన్ | మామిడి |
| 90 | 195/2 | 195 | 195 | పట్టా | మెట్ట | 0-02 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ హుస్సేన్ | మామిడి |
| 91 | 196/2 | 196/A | 196/A | పట్టా | మెట్ట | 0-04 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | మామిడి |
| 92 | 197/full | 197 | 197 | పట్టా | మెట్ట | 0-06 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | మామిడి |
| 93 | 198/full | 198 | 198 | పట్టా | మెట్ట | 0-08 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | జామాయిల్ |
| 94 | 199/2 | 199/A | 199/EE | పట్టా | మెట్ట | 0-06 1/2 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | జామాయిల్ |
| 95 | 199/2 | 199/E | 199/E | పట్టా | మెట్ట | 0-25 1/2 | షేక్ ఖతిజబి భ: పేద్ద ఇమాం | తగిర్సాల బాబు రావు త: చిన్న వీరయ్య | మామిడి-20 |
| 96 | 199/2 | 199/EE | 199/EE | పట్టా | మెట్ట | 0-09 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | మామిడి-12 |
| 97 | 200/Full | 200 | 200 | పట్టా | మెట్ట | 1-15 | షేక్ తాహెర బేగం భ: బుదేమియా | షేక్ తాహెర బేగం భ: బుదేమియా | జామాయిల్ |
| 98 | village site/2 | - | - | - | మెట్ట | 0-01 | గ్రామ ఖంట్టం | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | లేవు |
| 99 | village site/2 | - | - | - | మెట్ట | 0-04 | గ్రామ ఖంట్టం | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | లేవు |
| 100 | 202/2 | 202 | 202 | పట్టా | మెట్ట | 0-21 | షేక్ తహెర బేగం భ: బుదేమియా | షేక్ తహెర బేగం భ: బుదేమియా | జామాయిల్ |
| 101 | Road/3 | -- | -- | - | మెట్ట | 0.09 | రోడ్ | రోడ్ | |
| 102 | 213/2 | - | 213/2ఏ/అ/3 | పట్టా | మెట్ట | 01-04 | షేక్ మహి పాషా త: అబ్దుల్ హుస్సేన్ | షేక్ మహి పాషా త: అబ్దుల్ హుస్సేన్ | జామాయిల్ |
| 103 | 213/2 | - | 213/2ఏ/ఆ/2 | పట్టా | మెట్ట | 0-01 | షేక్ జాకీర్ హుస్సేన్ త: యం.డి. హుస్సేన్ | షేక్ జాకీర్ హుస్సేన్ త: యం.డి. హుస్సేన్ | లేవు |
| 104 | 213/2 | - | 213/2A/5/1 | పట్టా | మెట్ట | 0-09 | షేక్ అబ్దుల్ ఖాదర్ త: మహబూబ్ అలీ | షేక్ అబ్దుల్ ఖాదర్ త: మహబూబ్ అలీ | లేవు |
| 105 | 213/2 | - | 213/2A/5/3 | పట్టా | మెట్ట | 0-20 | షేక్ మలన్ బీ త: తాలిబ్ అలి | షేక్ మలన్ బీ త: తాలిబ్ అలి | లేవు |
| 106 | 213/2 | - | 213/2A/5/1 | పట్టా | మెట్ట | 0-18 | షేక్ అబ్దుల్ ఖాదర్ త: మహబూబ్ అలీ | షేక్ అబ్దుల్ ఖాదర్ త: మహబూబ్ అలీ | లేవు |
| 107 | 213/2 | - | 213/2A/5/2 | పట్టా | మెట్ట | 0-08 | షేక్ ఖాదర్ బీ త: దస్తగిరి | షేక్ ఖాదర్ బీ త: దస్తగిరి | లేవు |
| 108 | 213/3 | 213/2Cha/1 | 213/2/CHA/1 | పట్టా | మెట్ట | 0-25 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | జామాయిల్ |
| 109 | 213/3 | 213/1 | - | - | మెట్ట | 0-14 | ప్రభుత్వ భూమి | పటాన్ గఫ్ఫార్ ఖాన్ త: మహబూబ్ ఖాన్ | మామిడి-15 |
| 110 | 213/3 | 213/2Cha/1 | 213/2/CHA/1 | పట్టా | మెట్ట | 0-05 | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | షేక్ అబ్బాస్ త: హుస్సేన్ | మామిడి |
| 111 | 213/3 | 213/1 | - | - | మెట్ట | 0-11 | ప్రభుత్వ భూమి | షేక్ ఉస్మాన్ త: హుస్సేన్ | జామాయిల్ |
| 112 | 213/3 | 213/1 | - | - | మెట్ట | 0-13 | ప్రభుత్వ భూమి | షేక్ అహ్మద్ త: హుస్సేన్ | మామిడి-21 |
| 113 | 213/3 | 213/1 | - | - | మెట్ట | 0-26 | ప్రభుత్వ భూమి | షేక్ జనిమియా త: ఇమాం సాహెబ్ | జామాయిల్ |
| 114 | 213/3 | 213/2/Ao/14 | 213/2 అం/14 | పట్టా | మెట్ట | 0-04 | షేక్ సత్తార్ త: దస్తగిరి | షేక్ సత్తార్ త: దస్తగిరి | జామాయిల్ |
| 115 | 213/3 | 213/2Ba | 213/2B a/1 | పట్టా | మెట్ట | 0-21 | షేక్ మీరాబి త: సర్వరాజ్ అలీ | షేక్ ఖాదర్‌బాబా త: చిన్న ఉదేనా | జామాయిల్ |
| 116 | 213/3 | 213/4/AA/1 | 213/4/AA/1 | పట్టా | మెట్ట | 0-29 | షేక్ జహింగీర్ గోరి త: సుల్తాన్ గోరి | షేక్ లాల్ అహ్మద్ త: చిన్న ఉదేనా | జామాయిల్ |
| 117 | 213/3 | 214/1 | 214/1 | పట్టా | మెట్ట | 0-23 | షేక్ ఇమాం త: ఖాసిం | షేక్ హైమత్ త; మమ్మాద్ కాసిం | జామాయిల్ |
| 118 | 213/3 | 214/1 | 214/1 | పట్టా | మెట్ట | 0-01 | షేక్ ఇమాం త: ఖాసిం | షేక్ మునఫ్స్ త; ఇమాం | జామాయిల్ |
| 119 | 213/3 | 214/1 | 214/1 | పట్టా | మెట్ట | 0-05 | షేక్ ఇమాం త: ఖాసిం | ఎస్.డి. బహదూర్ త: మీరా | జామాయిల్ |
| 120 | 213/3 | - | - | - | మెట్ట | 0-08 | రోడ్ | రోడ్ | - |
| 121 | 214/2 | - | 215/1 | పట్టా | మెట్ట | 0-12 1/2 | షేక్ మహబుబి భ:ఇమాం | సేక్ మహబుబీ భ: ఇమాం | -- |
| 122 | 214/2 | 214/1 | 214/1 | పట్టా | మెట్ట | 0-01 1/2 | షేక్ ఇమాం త: ఖాసిం | షేక్ హైమత్ త: ఖాసిం | జామాయిల్ |
| 123 | 215/2 | 214/1 215/2 | 215/2. 214/2 | పట్టా | మెట్ట | 0-09 | షేక్ నజీర్ త: ఇస్మాయిల్ | మహమ్మద్ షేక్ నజీర్ త: ఇస్మాఎల్ | లేవు |
| 124 | 215/2 | 214/2 | 214/A/1 214/3 | పట్టా | మెట్ట | 0-12 | షేక్ చాంద్ పాషా త: ఇమాం | షేక్ చాంద్ పాషా త; ఇమాం | లేవు |
| 125 | 215/2 | 214/3 | 214/A/2 | పట్టా | మెట్ట | 0-10 | షేక్ మీరా సాహెబ్ త: ఇమాం | షేక్ మీరా సాహెబ్ త: ఇమాం | లేవు |
| 126 | 216/2 | 216/E | 216/E | పట్టా | మెట్ట | 0-05 | చందవాత్ బాలాజీ త: లాలు | చందవాత్ బాలాజీ త: లాలు | లేవు |
| 127 | 218/2 | 218/E | 218/E | పట్టా | మెట్ట | 0-32 | చందవాత్ బాలాజీ త: లాలు | చందవాత్ బాలాజీ త: లాలు | లేవు |
| 128 | 218/2 | 218/AA/8 | 217/A/1 | పట్టా | మెట్ట | 0-02 | చందవత్ సక్కు భ: సోమ్లు | చందవత్ సక్కు భ: సోమ్లు | లేవు |
| 129 | 218/2 | 218/AA/8 | 218/AA/2 | పట్టా | మెట్ట | 0-03 | చందవత్ రాములు త: సోమ్లు | చందవత్ రాములు త: సోమ్లు | లేవు |
| | | | | విస్తీర్ణం | | 75-35 | | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాశితులు పునరావాసం మరియు పునఃనిర్మాణం చట్టం, 2013 (నెం.30/2013 సెక్షన్ 11(1) ప్రకారం సంబదిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారిచేయనైనది. భూమీయొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్ & ఆర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యస్.ఆర్.ఎల్.ఐ.పి. యూనిట్-I, పాల్వంచ గారి కార్యాలయంలో ఉంచనైనది సంబధిత వ్యక్తులు ఏదైన పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖి చేసుకోవచ్చును.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్ & ఆర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యస్.ఆర్.ఎల్.ఐ.పి.యూనిట్-I, పాల్వంచ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణ సంబంధిత సెక్షన్12 ప్రకారం పైతెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టాడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారిచేసిన తేదినుండి ఆ ప్రకటనలో ఉదాహరింపబడిన భూమి హక్కు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టారాదు.

భూసేకరణ విషయాలో సంబందించిన భూయజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టం 15వ విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం/భూసేకరణ అధికారి ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్&ఆర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యస్.ఆర్.ఎల్.ఐ.పి. యూనిట్-I, పాల్వంచ వారికి ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినములలోపల ఏమైనా అభ్యంతరములున్న/ యెడల తమ అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి ఉన్నది.

సం/- కె.వెంకటరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్&ఆర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, సీతరామ ఎత్తిపోతల ప్రాజెక్ట్, యూనిట్-1, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా


సం/- డి.వేణుగోపాల్, అదనపు కలెక్టర్(రెవిన్యూ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సం/- అంకిత్ ఐ.ఏ.ఎస్., కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

DIPR RO NO. 789/LA/PP/Advt/Pub/2026-27


# ప్రజల దృష్టి మళ్లించడమే..

● ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే.. ● రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదును ఖండించిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ :** 'శుద్ధీకరణ' చర్యకు సంబంధించి బిజెపిపై కాంగ్రెస్ విమర్శల పర్వం కొనసాగుతోంది. ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన సభాస్థలాన్ని శుద్ధీకరణ చేయడం నేరమని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రాల్లో రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. ఈ చర్య ప్రజల దృష్టిని మళ్లించడానికి, గొంతులను అణచివేయడానికి చేసిన ప్రయత్నమని బిజెపిపై తీవ్రంగా విరుచుకుపడింది. ప్రజాస్వామ్య, చట్టపరమైన మార్గాల ద్వారా దీనికి తగిన విధంగా స్పందిస్తామని ప్రతిపక్ష పార్టీ పేర్కొంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ తన పత్రికా సమావేశంలో దళితులు ఎదుర్కొంటున్న అన్యాయం, అవమానం, వివక్ష వంటి సమస్యలను లేవనెత్తారని, 24 గంటలలోపే బిజెపి–ఆర్ఎస్ఎస్ ఆయన వాదనను నిజమని నిరూపించాయన్నారు. ఖర్గే ర్యాలీ అనంతరం 'శుద్ధీకరణ' పేరుతో జరుగుతున్న అంటరానితనం, అవమానాల సమస్యను గాంధీ ప్రముఖంగా ప్రస్తావించారని, ఇందులో ప్రమేయం ఉన్న బిజెపి కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారని రమేష్ తెలిపారు. 'కానీ ఇది ఉత్తరాఖండ్ లోని బిజెపి–ఆర్ఎస్ఎస్ ద్వంద్వ ఇంజిన్ ప్రభుత్వానికి నచ్చలేదు... అందుకే, ఈ రోజు వరకు కూడా నిందితులపై ఎలాంటి చర్య తీసుకోలేదు, కానీ న్యాయం కోరుతున్న రాహుల్ గాంధీజీపై మరుసటి రోజే ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు' అని రమేశ్ ఎక్స్‌లో హిందీలో పోస్టు చేశారు. ఇలాంటి మనస్తత్వానికే వ్యతిరేకంగానే బాబా సాహెబ్ రాజ్యాంగం ఒక గొప్ప గోడలా నిలుస్తుందన్నారు. ఇలాంటి ఆలోచనా విధానం వల్లే రాజ్యాంగం బిజెపికి చికాకు తెప్పిస్తోందని, అందుకే ఆ పార్టీ దానిని మార్చాలని కోరుకుంటోందని ఆరోపించారు. 'శుద్ధీకరణ'లో పాల్గొన్న బిజెపి కార్యకర్తలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ 'ధైర్యంగా' విలేకరుల సమావేశం నిర్వహించిన తర్వాత పోలీసులకు ఫిర్యాదు అందిందని కాంగ్రెస్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్నారు. 'ఇది దొంగే దొంగ అని అరిచినట్లు ఉంది!, దారుణమైన విషయం ఏమిటంటే, ఈ హేయమైన కులతత్వ ప్రవర్తనను సమర్థించడానికి బిజెపి రంగంలోకి దిగింది. తద్వారా నేడు సామాజిక అన్యాయానికి పాల్పడుతున్న అతిపెద్ద కారకులు తామేనని యావత్ ప్రపంచానికి చాటిచెబుతోంది' అని వేణుగోపాల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఖర్గేజీని అవమానించిన అసలు దోషులకు శిక్ష పడే వరకు, రాహుల్జీపై నమోదైన ఈ పనికిమాలిన ఎఫ్ఐఆర్‌ను చెత్తబుట్టలో పడేసే వరకు విశ్రమించమని హెచ్చరించారు.

## ఇండియన్ నేవీలోకి
# ఐఎన్ఎస్ నిపుణ్ జలప్రవేశం



**ముంబయి :** భారత నౌకాదళ అమ్ములపొదిలోకి మరో అత్యాధునిక స్వదేశీ అస్త్రం వచ్చి చేరింది. డీప్ సి డైవింగ్ సపోర్ట్ వెస్సెల్ ఐఎన్ఎస్ నిపుణ్ ఇండియన్ నేవీలో జలప్రవేశం చేసింది. విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ సంస్థ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని నిర్మించింది. సముద్ర జలాల్లో సరికొత్త సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు చేయగల నిపుణ్ రాకతో ఇండియన్ నేవీ సామర్థ్యం మరింత పటిష్టమైంది. డీప్ సి డైవింగ్ సపోర్ట్ వెస్సెల్ (డిఎస్‌వి) ఐఎన్ఎస్ నిపుణ్ ముంబయి నావల్ డాక్‌యార్డులో అధికారికంగా ఇండియన్ నేవీలోకి ప్రవేశించించింది. నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ సమక్షంలో ఈ నౌక జల ప్రవేశం చేసింది. భారత నౌకాదళంలో చేరిన ఈ తరహా రెండో డీప్‌సీ డైవింగ్ వెస్సెల్ ఇదే కావడం విశేషం. విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ స్వదేశీ ఈ నౌకను నిర్మించింది. 120 మీటర్ల పొడవుతో ఉన్న నిపుణ్ 10,500 టన్నుల బరువు మోసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సముద్రగర్భంలో 300 మీటర్ల లోతు వరకు డైవింగ్ ఆపరేషన్లకు ఇది నిరంతర మద్దతు ఇవ్వగలదు. నిపుణ్ కమిషనింగ్‌లో పాల్గొన్న సందర్భంగా భారత నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్ర గర్భంలో నిపుణ్ 300 మీటర్ల లోతు వరకు డైవింగ్ ఆపరేషన్లకు నిరంతర మద్దతు ఇవ్వగలదని ఆయన వివరించారు. సముద్రజలాల్లో ఎదురయ్యే ముప్పు స్వభావం నిరంతరం మారుతోందని, సరికొత్త రూపాల్లో క్లిష్టమైన సవాళ్లు వచ్చిపడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సంక్షోభాలను ఎదుర్కోవడంలో స్వదేశీ నౌకల చేరిక ఎంతో కీలకమని నేవీ చీఫ్ పేర్కొన్నారు. ఈ నౌక వెస్ట్రన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో పశ్చిమ తీరంలో మోహరించి ఉంటుందని నేవీ చీఫ్ అడ్మిరల్ స్వామినాథన్ వెల్లడించారు. 'పశ్చిమాసియా అల్లకల్లోలంగా ఉండటం, ప్రపంచ సముద్ర మార్గాలు ముప్పునకు గురికావడం, ఈ ప్రాంతంలోని దేశాలు వేగంతో తిరిగి ఆయుధాలు సమకూర్చుకుంటున్న నేపథ్యంలో పశ్చిమ సముద్ర తీరం వెంబడి మనం ఎదుర్కొనే అన్ని సవాళ్లను ఎదుర్కోవడానికి వెస్ట్రన్ నేవల్ కమాండ్ ముందంజలో కొనసాగుతుంది. ముఖ్యంగా జలాంతర్గామిని రక్షించడం అనేది ఒక కీలకమైన రంగం. ఇక్కడ సన్నద్ధతలో జాప్యానికి చాలా తక్కువ ఆస్కారం ఉంటుంది. డిఎస్ఆర్‌విని ఎక్కించుకుని, నడపగల నిపుణ్ సామర్థ్యం. మనదైనా లేదా భాగస్వామ్య నౌకాదళానికి చెందినదైనా, ప్రమాదంలో ఉన్న జలాంతర్గామికి సహాయం చేసే మన సామర్థ్యాన్ని గణనీయంగా విస్తరిస్తుంది.' అని నౌకాదళ అధిపతి అన్నారు.

# శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

సిజెపి నిరసనలపై నిషేధానికి 'సుప్రీం' నిరాకరణ



**న్యూఢిల్లీ :** 'కాక్రోచ్ జనతా పార్టీ' (సిజెపి) సెప్టెంబరు 5న నిరసనలకు పిలుపునిచ్చింది. అయితే నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. అత్యవసరంగా జోక్యం చేసుకోవాలంటూ దాఖలైన పిల్‌పై ఉత్తర్వులు జారీ చేసేందుకు విముఖత వ్యక్తం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణ ప్రభుత్వం, పోలీసుల బాధ్యత అని పేర్కొంది. ఈ ప్రదర్శన ఏదైనా అవాంఛనీయ ఘటనకు దారితీస్తుందని భావించడానికి ఈ దశలో ఎటువంటి కారణం లేదని అభిప్రాయపడింది. నీట్ నిరసనల సమయంలో పోలీసుల హింస ఆరోపణలను పరిశీలించేందుకు తాము ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి విచారణ కమిటీకి తన పిటిషన్‌ను సమర్పించాలని పిటిషనర్‌కు సూచించింది. విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా వేసింది. 'ఇప్పటికైతే, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ప్రవర్తిస్తారని మేము భావిస్తున్నాం. ప్రస్తుతం ఏదైనా అవాంఛనీయ ఘటన జరుగుతుందని భావించడానికి బలమైన పరిస్థితులు ఏవీ లేవు. శాంతిభద్రతలను కాపాడటం వారి బాధ్యత. ఏది చట్టవిరుద్ధమో, ఏది అనుమతించేదో చెబుతూ శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత అమలు చేసే ఏజెన్సీకి ఉంది. వారు ఆ పరిధిలోనే వ్యవహరిస్తారని మేము ఆశిస్తున్నాం. ఇరుపక్షాలు దేశ చట్టాన్ని గౌరవిస్తాయి. దానికి అనుగుణంగా ప్రవర్తిస్తాయని, పాటిస్తాయని మేము ఆశిస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో పాటు దీనిని కూడా జాబితాలో చేర్చండి. సెప్టెంబర్ 10న విచారణ జరపాలి' అని ధర్మాసనం పేర్కొంది. రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఇండియా గేట్, సెంట్రల్ విస్టా, సమీప ప్రాంతాలతో సహా భద్రతా పరంగా సున్నితమైన ప్రదేశాల్లో పెద్ద ఎత్తున జన సమీకరణ, ర్యాలీ, ప్రదర్శన కోసం ఇచ్చే ఏ బహిరంగ పిలుపుపైనా, నిర్వాహకులు ముందుగా అవసరమైన అనుమతులు పొందే వరకు చర్యలు తీసుకోరాదని ఆదేశించాలని కోరారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ముగిసే వరకు లూటియన్స్ ఢిల్లీలో ప్రతిపాదిత నిరసనలను నియంత్రించాలని, వాయిదా వేయాలని లేదా తగిన విధంగా మార్చాలంటూ కూడా ఈ పిటిషన్‌లో కోరారు. సదస్సు సమయంలో ఢిల్లీలో అంతర్జాతీయ ప్రముఖులు, మీడియా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రారంభంలో నీట్ రద్దు, తదనంతర రీటెస్ట్ పరిణామాల వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలు, అలాగే జులై నెలలో జరిగిన ఆందోళనల సమయంలో పోలీసుల దుశ్చర్యలకు గురైన వారు ఇందులో పాల్గొననున్నారు. సిజెపి ర్యాలీ ప్రణాళికలను ప్రకటించినప్పటికీ, ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఊరేగింపు కోసం తమకు ఎలాంటి విజ్ఞప్తి అందలేదని నగర పోలీసులు చెప్పారు.

# ఢిల్లీలో 47 లక్షల ఓట్లు హాంఫట్

● ప్రతి ముగ్గురులో ఒకరి పేరు తొలగింపు ● 'సర్'కు ముందు 1.45 కోట్ల మంది ఓటర్లు

**న్యూఢిల్లీ:** ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్) తరువాత పలు రాష్ట్రాల్లో లక్షలాది ఓటర్లను తొలగిస్తున్నారు. తాజాగా ఢిల్లీలో ఢిల్లీ ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం ప్రచురించారు. 1.45 కోట్ల మంది ఓటర్లలో 47 లక్షలకు పైగా ఓటర్లను తొలగించారు. ప్రతి ముగ్గురిలో ఒకరిని జాబితా నుండి మినహాయించారు. జాబితా నుంచి మినహాయించబడిన వారు ఫారం 6, సహాయక పత్రాల ద్వారా సెప్టెంబర్ 30 వరకు తమ అభ్యంతరాలను దాఖలు చేయవచ్చని, తుది జాబితా నవంబర్ 4న వెలువడుతుందని ఢిల్లీ సిఇఒ కార్యాలయ అధికారులు తెలిపారు. సవరించిన ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలిస్తారు. నోటీసు ఇచ్చి పరిష్కరించే ప్రక్రియ అక్టోబర్ 29 వరకు కొనసాగుతుంది. ఎస్ఐఆర్ చేపట్టిన అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలతో పోలిస్తే ముసాయిదా జాబితాలో ఢిల్లీలోనే అత్యధికంగా 33 శాతం తొలగింపులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. దేశ రాజధాని అయిన ఢిల్లీలో అధిక సంఖ్యలో తాత్కాలిక జనాభా ఉండటం వల్ల అధిక సంఖ్యలో తొలగింపులు జరిగి ఉండవచ్చు అని ఎన్నికల అధికారి సమర్థించుకున్నారు. కర్ణాటకలో, 4.46 కోట్ల మంది ఓటర్లలో 1.07 కోట్ల మంది పేర్లను ముసాయిదా జాబితా నుండి మినహాయించారు. ఆంధ్రప్రదేశ్ ఈ సంఖ్య 44.89 లక్షలుగా ఉంది. సర్ కింద ప్రచురించిన ముసాయిదా జాబితాలలో దాద్రా అండ్ నగర్ హవేలీ, ఢిల్లీలోని 70 అసెంబ్లీ ని యోజకవర్గాలలో నమోదైన 97,53,577 మంది ఓటర్ల పేర్లు ఈ ముసాయిదా జాబితాలో ఉండగా, 47,56,722 మంది పేర్లను మినహాయించారు.

## పిఎం అభ్యర్థిగా రాహుల్‌ను అంగీకరించకుంటే
# కేబినెట్ నుంచి బయటకొచ్చేస్తాం

టివికె ప్రభుత్వానికి కాంగ్రెస్ అల్టిమేటం

**నాగర్‌కోయిల్ :** తమిళనాడులో అధికార టివికె ప్రభుత్వానికి కాంగ్రెస్ అల్టిమేటం జారీ చేసింది. 2029 పార్లమెంటరీ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అభ్యర్థిగా తమ కూటమి భాగస్వామ్య పక్షమైన టివికె అంగీకరించకపోతే, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు రాష్ట్ర మంత్రివర్గం నుండి రాజీనామా చేస్తారని తమిళనాడు మంత్రి ఎస్. రాజేష్ కుమార్ ప్రకటించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌ను ప్రధానమంత్రి అభ్యర్థిగా నిలపాలని అధికార 'తమిళగ వెట్రి కజగం' (టివికె) పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సభ్యులు గట్టిగా వాదిస్తున్న తరుణంలో రాజేష్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో తమ కూటమి భాగస్వామి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వకపోతే, తాను, తన సహచర మంత్రి పి. విశ్వనాథన్ (ఉన్నత విద్యాశాఖ మంత్రి) తమ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. మే నెలలో జరిగిన ప్రభుత్వం ఏర్పాటులో విజయ్ నేతృత్వంలోని టివికెకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించిన తర్వాత, ఆ పార్టీకి మంత్రివర్గంలో చోటు కల్పించారు. కాగా, ఆదివారం కన్యాకుమారిలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజేష్ కుమార్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్‌కు డిఎంకె మద్దతు

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌పై రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి అభ్యర్థిగా నిలబెట్టాలన్న కాంగ్రెస్ వైఖరికి డిఎంకె నాయకుడు టికెఎస్. ఎలాంగోవన్ మద్దతు తెలిపారు. సోమవారం ఆయన పిటిఐ వీయోస్‌తో మాట్లాడుతూ ప్రధానమంత్రి అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ నాయకుడు రాజేష్ కుమార్ చేసిన వ్యాఖ్యలను సమర్థించారు.

# జలవిద్యుత్ ప్రాజెక్టులకు చెందిన
# 933 మంది కార్మికులు, ఉద్యోగులు గల్లంతు



**ఖాట్మండు:** నేపాల్‌లో గత వారం సంభవించిన భారీ ఆకస్మిక వరదలతో జలవిద్యుత్ ప్రాజెక్టుల వద్ద పనిచేస్తున్న 933 మంది కార్మికులు, ఉద్యోగుల ఆచూకీ గల్లంతైంది. ఆగస్టు 26 నుంచి వీరితో సంబంధాలు తెగిపోయాయని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఆర్ఆర్ఎంఎ) సోమవారం తెలిపింది. వీరిలో 600 మందికి పైగా వివిధ జలవిద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లో చిక్కుకుని ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. సహాయక చర్యలకు భారత్, చైనాకు చెందిన నిపుణుల బృందాలు సహకరిస్తున్నాయి. నేపాల్‌టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు, రాళ్లు కూలడంతో పాటు హిమపాతం కూడా జతకావడంతో ఈ వరదలు మొదలైనట్లు అధికారులు భావిస్తున్నారు. భోటేకోషి నది ఉద్ధృతంగా ప్రవహించడంతో ఇళ్లు, వాహనాలు, రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. జలవిద్యుత్ ప్రాజెక్టులు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విపత్తులో 900 మందికి పైగా మరణించగా, సుమారు 4,500 మంది గల్లంతయ్యారు. ఇప్పటివరకు వివిధ ప్రాజెక్టుల సొరంగాల నుంచి 279 మందిని రక్షించారు. వీరిలో అప్పర్ త్రిశూలీ1 ప్రాజెక్టు నుంచి 254 మంది, లాంగ్‌టాంగ్ ఖోలా ప్రాజెక్టు నుంచి 18 మంది ఉన్నారు. మిగిలిన వారి పరిస్థితిపై సమాచారం లేదు. నిర్మాణంలో ఉన్న 216 మెగావాట్ల అప్పర్ త్రిశూలీ1 ప్రాజెక్టులో 500 మందికి పైగా ఉద్యోగులు, కార్మికులు, ఇంజినీర్ల ఆచూకీ తెలియడం లేదు. వీరిలో సుమారు 400 మంది సొరంగాల్లో చిక్కుకుని ఉండవచ్చని స్థానిక మీడియా తెలిపింది. నువాకోట్‌లోని అప్పర్ త్రిశూలీ3ఏ ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్నవారిని రక్షించేందుకు నేపాల్ సైన్యం భారీ యంత్రాలతో పాటు పేలుడు పదార్థాలను ఉపయోగించి మార్గాన్ని విస్తరిస్తోంది. 66 మంది సైనికులు, శిక్షణ పొందిన శునకాలతో కూడిన ప్రత్యేక బృందం, 18 మంది సాయుధ పోలీసు సిబ్బంది, ఆరుగురు పోలీసులు కలిపి 90 మందితో కూడిన సంయుక్త బృందం అక్కడ పనిచేస్తోంది. సొరంగంలోని ప్రధాన భాగానికి చేరుకున్న రక్షణ సిబ్బంది ఆరు చదరపు అడుగుల రంధ్రం ఏర్పాటు చేసి లోపల ఉన్నవారిని పిలిచినా స్పందన రాలేదు. రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు సైన్యం ఎక్స్‌వేటర్లు, బుల్డోజర్లను హెలికాప్టర్ల ద్వారా నువాకోట్‌కు తరలించింది.

### 903 శవాల వెలికితీత.. 4,247 మంది ఆచూకీ కోసం గాలింపు

నేపాల్ ఆకస్మిక వరదల్లో మృతి చెందిన వారి సంఖ్య 903కు చేరుకోగా, ఇంకా 4,247 మంది ఆచూకీ తెలియడం లేదు. వారి కోసం ముమ్మర గాలింపు కొనసాగిస్తున్నారు. ఆచూకీ తెలియని వారిలో 99 మంది భద్రతా సిబ్బంది, 591 మంది విదేశీయులు ఉన్నారు. కాగా, చాత్వాన్ నుంచి 272, తూర్పు నవాల్పరాసి నుంచి 207, పశ్చిమ నవాల్పరాసి నుంచి 151, గోర్ఖా జిల్లాల నుంచి 207 మృత దేహాలను నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఆర్ఆర్ఎంఎ) బృందాలు వెలికితీశాయి. అదే విధంగా నవాన్ కోట్‌లో 95, ధాండింగ్‌లో 55, తేఆహులో 37, రసువాలో 24 మృత దేహాలను కనుగొన్నారు. ఈ వరదల కారణంగా, చైనా సరిహద్దులోనూ పలువురు గల్లంతైనట్టు సమాచారం. 16 మంది మృతి చెందినట్టు అధికారికారులు ధ్రువీకరించారు. ఇంత వరకూ ఎన్‌డిఆర్ఆర్ఎంఎ దళాలు సుమారు 550 మందిని రక్షించినట్టు తెలుస్తోంది.

### ముగ్గురు భారతీయులను రక్షించిన నేపాల్ సైన్యం

నేపాల్‌లో ఈనెల26న సంభవించిన ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయిన ముగ్గురు భారతీయులు, ఒక నేపాలీ సహచరుడిని రసువా జిల్లాలోని చిలిమే గ్రామం వద్ద నేపాల్ సైన్యం రక్షించింది. ఈ విషయాన్ని నేపాల్‌లో భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ సోమవారం వెల్లడించారు. రక్షించిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. బాధితులను గుర్తించేందుకు భారత్ 19 మంది సభ్యుల ఫోరెన్సిక్ బృందాన్ని, సొరంగాల్లో చిక్కుకున్నవారి కోసం ప్రత్యేక రెస్క్యూ బృందాన్ని పంపింది.

## నేపాల్ జలప్రళయానికి మంచురాతి హిమపాతమే కారణం



**ఖాట్మండు:** నేపాల్‌లోని భోటేకోషి–త్రిశూలీ నదీ పరివాహక ప్రాంతంలో సంభవించిన విధ్వంసకర జలప్రళయానికి సాధారణంగా కురిసే భారీ వర్షాలు కారణం కాదని, హిమాలయాల్లో జరిగిన భారీ మంచురాతి హిమపాతం ప్రధాన కారణమని నేపాల్ శాస్త్రవేత్తల ప్రాథమిక అధ్యయనం వెల్లడించింది. నేపాల్ ఎన్విరాన్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అధ్యయన నివేదికను ఆదివారం విడుదల చేశారు. రసువా జిల్లాలోని లాంగ్‌టాంగ్–లిరుంగ్ ప్రాంతంలో సుమారు 5,200 మీటర్ల ఎత్తు నుంచి మంచు, రాళ్లు, ఇతర శిథిలాలతో కూడిన భారీ ఫలకం కిందికి జారిపడి లెహెండే నదిలో పడింది. అక్కడి నుంచి వరద ప్రవాహం భోటేకోషి, అనంతరం త్రిశూలీ నదుల్లోకి దూసుకెళ్లింది. దీనివల్ల భారీగా రాళ్లు, మట్టి, ఇసుకను మోసుకెళ్లిన అత్యంత శక్తివంతమైన వరద ఏర్పడింది. ఈ విపత్తులో ఇప్పటివరకు 903 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనను గ్లేషియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్(జిఎల్ఓఎఫ్)గా పేర్కొంటారు. ఇది హిమ సరస్సు అకస్మాత్తుగా తెగడం వల్ల వచ్చే వరద కాదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఉపగ్రహ చిత్రాలు, వాతావరణ, జలవిజ్ఞాన సమాచారంతో పాటు భూభాగ ఆకృతి, ఎత్తు, వాలులో వచ్చిన మార్పులను పరిశీలించిన తర్వాత ఈ నిర్ధారణకు వచ్చారు. ఆ రోజు ఎగువ నదీ పరివాహక ప్రాంతంలో అసాధారణ స్థాయిలో భారీ వర్షం కురిసిన ఆధారాలు కూడా లభించలేదు. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం మంచురాతి ఫలకం సుమారు 22 కిలోమీటర్ల దూరాన్ని కేవలం ఏడు నిమిషాల్లో దాటింది. ఆ సమయంలో సగటు వేగం గంటకు 167 కిలోమీటర్లు. రసువాగఢి నుంచి బెత్రావతి వరకు వేగం గంటకు 73 కిలోమీటర్లకు, ఆ తర్వాత దిగువ ప్రాంతాల్లో 22 కిలోమీటర్లకు తగ్గింది. అయినప్పటికీ ప్రవాహం భారీగా రాళ్లు, మట్టి, అవక్షేపాలను మోసుకెళ్లింది. ఉపగ్రహ చిత్రాల్లో సుమారు 10 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో భౌగోళిక మార్పులు కనిపించాయి. దాదాపు 0.56 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని హిమనద భాగం విడిపోయినట్లు గుర్తించారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన ఖచ్చితమైన భౌగోళిక ప్రక్రియ, మంచు కరగడం ప్రభావం, ఎగువ ప్రాంతంలో నది తాత్కాలికంగా ఆగిందా అనే అంశాలను నిర్ధారించేందుకు మరింత క్షేత్ర స్థాయి పరిశోధన అవసరమని శాస్త్రవేత్తలు తెలిపారు. వరదలతో 13 జలవిద్యుత్ ప్రాజెక్టులు, ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టు దెబ్బతిన్నాయి. సుమారు 431 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం వ్యవస్థకు దూరమైంది. ప్రాథమిక ప్రభుత్వ అంచనా ప్రకారం మొత్తం ఆర్థిక నష్టం సుమారు రూ.3 లక్షల కోట్లుగా ఉంది.

## కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో భారత ప్రధాని మోదీ భేటీ



**బిష్కెక్:** కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో సమావేశమయ్యారు. భారత్, ఇరాన్ మధ్య దీర్ఘకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇరు దేశాల వాణిజ్య పరిధిని విస్తరించి, విభిన్న రంగాలకు తీసుకెళ్లాలని మోదీ ఆకాంక్షించారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై కూడా ఇరువురు చర్చించారు. ప్రాంతంలో శాశ్వత శాంతి కోసం జరిగే అన్ని ప్రయత్నాలకు భారత్ కొనసాగింపుగా మద్దతు ఇస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఇదే సదస్సు సందర్భంగా మోదీ ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ సమావేశమయ్యారు. రక్షణ, ఐటీ, అంతరిక్షం, విద్య, ఔషధాలు వంటి రంగాల్లో భారత్–ఆర్మేనియా సహకారాన్ని మరింత పెంచాలని ఇరువురు నిర్ణయించారు.

## ఇరాన్ డ్రోన్‌ను అడ్డుకున్నాం

యుఎఇ రక్షణ శాఖ ప్రకటన

**దుబాయ్:** ప్రాదేశిక జలాల్లోకి ప్రవేశించిన ఇరాన్ డ్రోన్‌ను సోమవారం తమ వైమానిక దళం అడ్డుకున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్ నుంచి వస్తున్న డ్రోన్‌ను గుర్తించి దానిపై చర్య తీసుకున్నామని, ఎలాంటి నష్టం జరగలేదని పేర్కొంది. దుబాయ్‌లోని అల్ మిన్‌హాద్ వైమానిక స్థావరంపై దాడి చేశామన్న ఇరాన్ సైన్యం వాదనను యుఎఇ ఖండించింది. వారాంతంలో అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ సైనిక ఘర్షణలు మొదలైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికా దళాలు హోర్ముజ్ జలసంధిలో సముద్రపు మైన్లు వేయడానికి సిద్ధమవుతున్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ దళాల రాకెట్ లాంచర్లపై దాడి చేశాయి. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ జోర్డాన్‌లోని అమెరికా స్థావరాలపై క్షిపణులు ప్రయోగించింది. జోర్డాన్ సైన్యం ఎనిమిది క్షిపణులను అడ్డుకున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్ హోర్ముజ్ జలసంధిలో నౌకా రాకపోకలను తీవ్రంగా పరిమితం చేసింది. సాధారణ పరిస్థితుల్లో ప్రపంచ చమురు వాణిజ్యంలో ఐదో వంతు ఈ మార్గం మీదుగా సాగుతుంది. తాజా ఉద్రిక్తతలతో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 90 డాలర్లను దాటింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ధర సుమారు 25 శాతం పెరిగింది. ఇలావుంటే, తమ దేశం యుద్ధాన్ని కోరుకోవడం లేదని, అయితే సైనిక దాడులకు నిర్ణయాత్మకంగా స్పందిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఇరాన్‌ను చర్చలకు తీసుకురావడంలో తాను తొందరపడటం లేదని అంటున్నారు. తాజా పరిణామాలు పశ్చిమాసియాలో మళ్లీ విస్తృత సైనిక ఘర్షణలు చెలరేగే ప్రమాదాన్ని పెంచుతున్నాయి.

## కీవ్‌పై వరుసగా ఐదో రోజు రష్యా వైమానిక దాడి

**కీవ్:** రష్యా సోమవారం వరుసగా ఐదో రోజు కీవ్, పరిసర ప్రాంతాలపై భారీ వైమానిక దాడులు కొనసాగించింది. రష్యా ప్రయోగిస్తున్న వేగవంతమైన జెట్ ఇంజిన్ డ్రోన్లు ఉక్రేన్ రక్షణ వ్యవస్థకు కొత్త సవాలుగా మారాయి. గత గురువారం నుంచి ఆదివారం వరకు రష్యా దాదాపు 1,500 డ్రోన్లను ప్రయోగించగా, వాటిలో సుమారు 800 జెట్‌శక్తితో నడిచేవని అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ తెలిపారు. కీవ్ సమీపంలోని బ్రోవరీ, బోరిస్పిల్ ప్రాంతాల్లో గిడ్డంగులపై దాడులు జరగడంతో నలుగురు గాయపడ్డారు. ఆహార పంపిణీ కేంద్రాలు, రిటైల్ గిడ్డంగులపై వరుస దాడులతో సరఫరా వ్యవస్థ దెబ్బతిని కొన్ని సూపర్ మార్కెట్లలో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడింది. అయితే ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జెలెన్స్కీ సలహాదారు సెర్హీ బెస్క్రెస్ట్నోవ్ చెప్పారు. అవసరమైతే యూరప్ నుంచి ఆహార సరఫరాలను భర్తీ చేసుకునే అవకాశం ఉందన్నారు.

## రక్షణ సామర్థ్యాన్ని పెంచుకుంటున్న జపాన్

**టోక్యో:** జపాన్ తన రక్షణ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నది. డ్రోన్లు, కృత్రిమ మేధ (ఎఐ), దీర్ఘశ్రేణి క్షిపణులతో భారీగా ఆధునీకరించేందుకు సిద్ధమవుతోంది. 2027 ఆర్థిక సంవత్సరానికి రక్షణ మంత్రిత్వ శాఖ 8.9 ట్రిలియన్ యెన్ (సుమారు 55.6 బిలియన్ డాలర్లు) బడ్జెట్‌ను కోరింది. ఉక్రెయిన్ యుద్ధంలో డ్రోన్ల వినియోగం పెరిగిన నేపథ్యంలో తక్కువ ఖర్చుతో భారీ సంఖ్యలో మానవరహిత ఆయుధాలను తయారు చేయాలని జపాన్ భావిస్తోంది. నీటి అడుగు నుంచి, గాల్లో నుంచి ప్రయోగించే దాడి డ్రోన్లతో పాటు దీర్ఘశ్రేణి క్రూయిజ్ క్షిపణులను వినియోగించనుంది. జలాంతర్గాముల నుంచి ప్రయోగించే హైపర్‌సోనిక్ క్షిపణుల అభివృద్ధికీ ప్రణాళిక రూపొందించింది. రక్షణ నిర్ణయాల్లో వేగం, కచ్చితత్వం పెంచేందుకు ఎఐ ఆధారిత కమాండ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మంత్రిత్వ శాఖ భావిస్తోంది. పలు ఎఐ వ్యవస్థలను సమన్వయం చేసే 'ఎఐ ఆర్కెస్ట్రేటర్'ను అభివృద్ధి చేయనుంది. అత్యంత సున్నితమైన సమాచార మార్పిడికి ప్రత్యేక రక్షణ క్లౌడ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయనుంది. చైనా సైనిక శక్తి పెరుగుతున్న నేపథ్యంలో జపాన్ 2022లో రూపొందించిన ఐదేళ్ల రక్షణ ప్రణాళిక ప్రకారం రక్షణ వ్యయాన్ని స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 2 శాతానికి పెంచిందని అంటున్నారు. సైనిక సిబ్బంది సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో డ్రోన్లు ఆ లోటును కొంత భర్తీ చేస్తాయని జపాన్ భావిస్తోంది. రక్షణ పరిశ్రమకు ప్రభుత్వ మద్దతు పెంచి ఆయుధాల ఉత్పత్తి, పరిశోధన సామర్థ్యాన్ని కూడా బలోపేతం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కోసం కలిపి ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. ఏ ఉద్యోగైనా పని చేయకపోతే తీసేస్తారని ఆయన అన్నారు. సెప్టెంబర్ 6 వరకు కెసిఆర్ రాజీనామా డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ కార్యకర్తలు మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 6వ తేదీన దీక్షలు పిక్కటిల్లేలా హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలను వి.హనుమంత్‌రావు, ఎంపి అనిల్ కుమార్‌లు పర్యవేక్షించాలని, జిల్లాలు పర్యటించాలని సూచించారు. కెసిఆర్‌కు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని, పదేళ్ల ఆయన పాలనపై, తన వెయ్యి రోజుల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. చెంచాలు, చెప్పులు మోసిన వారికి కెసిఆర్ పదవులు ఇస్తే, తాను బడుగు బలహీన వర్గాలకు పదవులు ఇచ్చానని చెప్పుకొచ్చారు. అల్వాల్‌లోని ఆస్పత్రికి మాజీ సిఎం టి.అంజయ్య పేరు, కొత్తపేట్‌లోని ఆసుపత్రికి కొండా లక్ష్మణ్ బాపూజీల పేర్లు పెడతామని సిఎం వెల్లడించారు.

**విశ్వనగరంగా హైదరాబాద్ అభివృద్ధి**

హైదరాబాద్ విశ్వనగరంగా మారి విద్య, ఉద్యోగ అవకాశాలతో పాటు ఐటి, సినిమా పరిశ్రమలకు వేదికగా నిలిచిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. నగరం ప్రపంచంతో పోటీపడేలా ముందుకు సాగుతున్నా, జనాభా వేగానికి తగినట్లుగా మౌలిక వసతులు పెంచుకోలేకపోతున్నామన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు విభాగాలుగా విభజించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో మ్యానుఫ్యాక్చరింగ్, రేర్‌లో అగ్రికల్చర్ రంగాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

**రెండేళ్లలోనే వంతెన నిర్మించాం..**

అంబర్‌పేట్ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవడంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, మూసీ మురికి ఒకవైపు, వరదలు మరోవైపు ఇబ్బంది పెడుతున్నాయని సిఎం అన్నారు. చిన్న వర్షం వచ్చినా మూసారాంబాగ్ బ్రిడ్జిపై వరద వచ్చి ప్రాణ నష్టం జరిగేదని, పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఎందుకు వంతెన కట్టలేకపోయిందని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం రెండేళ్లలోనే వంతెన నిర్మాణం పూర్తి చేసిందన్నారు. ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కడతామని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో వాటిని దళారులకే అప్పగించిందని, పేదలకు దక్కలేదని ఆరోపించారు. ఎక్కడి వారికి అక్కడే ఇళ్లు నిర్మించడమే ప్రయోజనకరమని చెబుతూ, అంబర్‌పేట్‌లో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు.

**బతుకమ్మ కుంటను పునరుద్ధరించి ప్రజలకు అప్పగించాం..**

బతుకమ్మ కుంటను చెరపట్టేందుకు గతంలో హెలికాప్టర్‌లో పూలు చల్లిన నేతలు ఎవరో అందరికీ తెలుసునని సిఎం వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం కుంటను పునరుద్ధరించి ప్రజలకు అప్పగించినట్లు తెలిపారు. ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి మళ్లీ కుంటను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆయనకు మద్దతిస్తున్నది ఎవరో ప్రజలు ఆలోచించాలన్నారు. హైడ్రా అంశంపై తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొడుతూ, ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్నది ఎవరో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.

**రూ.8.11 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన కెసిఆర్**

2023 డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సచివాలయంలో సమీక్ష నిర్వహిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసినట్లు తేలిందని సిఎం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 16 వేల కోట్ల మిగులుతో రాష్ట్రాన్ని కెసిఆర్‌కు అప్పగిస్తే, తొమ్మిదిన్నర ఏళ్లలో ఒకే కుటుంబం రాష్ట్రాన్ని రూ.8.11 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిందన్నారు. 60 ఏళ్లలో 16 మంది ముఖ్యమంత్రులు కలిపి రూ.70 వేల కోట్ల అప్పు చేస్తే, కెసిఆర్ ఒక్కరే తొమ్మిదిన్నర ఏళ్లలో అంతకు మించి అప్పులు చేశారని, ఫలితంగా నెలకు రూ.7,500 కోట్లు, ఏడాదికి రూ.85 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.





**ఉద్యోగులకు హామీ**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 32 నెలల్లో ఎప్పుడూ ఒకటో తేదీన జీతాలు ఆపలేదని, తుఫాన్లు, కరువు వచ్చినా వేతనాలు సకాలంలో ఇచ్చినట్లు సిఎం గుర్తు చేశారు. ఐదున్నర లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు 5వ తేదీనే జీతాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ వయోపరిమితి పెంపుతో మిగిలిన రూ.8 వేల కోట్ల రిటైర్‌మెంట్ బకాయిల్లో రూ.6 వేల కోట్లను రెండు నెలల్లోనే విడుదల చేసినట్లు చెప్పారు. ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించామన్నారు.

**వెయ్యి రోజుల్లో 72 వేల ఉద్యోగాలు..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 25 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, ఫలితంగా అడ్మిషన్లు లక్ష వరకు పెరిగాయని సిఎం తెలిపారు. పదేళ్లలో గ్రూప్1 నుంచి గ్రూప్4 వరకు నియామకాలు చేపట్టలేదన్నారు. తమ ప్రభుత్వం వెయ్యి రోజుల్లోనే 72 వేల ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. ఐటిఐలను ఏటిసిలుగా మారుస్తున్నట్లు, స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చివరగా, ప్రజాపాలనపై బురద జల్లేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అల్లరి మూకలను ఉసిగొల్పుతున్నారని ఆరోపిస్తూ, ప్రజా ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలే గమనిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు అసదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, శ్రీగణేశ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, నవీన్ యాదవ్, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంత్ రావు, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి, సిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన, జిహెచ్ఎంసి చీఫ్ఇంజనీర్ సహదేవ్‌రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహకం (మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. దీంతో ఎస్ఎఎస్‌సిఐ 2026–27లోని డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ) ఫర్ అగ్రికల్చర్–అగ్రిస్టాక్ కింద తెలంగాణ ఈ ప్రోత్సాహకానికి అర్హత సాధించిందన్నారు.అగ్రిస్టాక్ ద్వారా రైతుల వివరాలు, భూమి, పంటలు, ఎరువుల పంపిణీ తదితర అంశాలను డిజిటల్ గా అనుసంధానం చేయడం ద్వారా నిజమైన రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు అవకాశం ఉంటుందని తుమ్మల పేర్కొన్నారు. ఎరువుల పంపిణీలోనూ పర్యవేక్షణ, పారదర్శకత మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీని విజయవంతంగా పూర్తి చేసినందుకు కేంద్రం తెలంగాణకు రూ.424 కోట్ల ప్రోత్సాహకాన్నిమంజూరు చేసిందని మంత్రి తెలిపారు. తాజాగా ఎరువుల పంపిణీ వ్యవస్థలో తొలి మైలురాయిని పూర్తి చేయడంతో మరో రూ.175 కోట్లు లభించనున్నాయని చెప్పారు. డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ ప్రోత్సాహకాలు నిదర్శనమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## జలభద్రత నమూనా

(మొదటి పేజీ తరువాయి)

భూగర్భజలాల పెంపు, తాగునీటి భద్రతను బలోపేతం చేయవచ్చని చెప్పారు.దేశ జలభద్రతకు ఎదురవుతున్న సవాళ్లపై కేంద్రం, రాష్ట్రాలు ఒకే వేదికపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నందున ఈ సదస్సుకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జల సంరక్షణ నుంచి ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరా వరకు అన్ని అంశాల్లో కేంద్ర–రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని మరింత పెంచి, నిర్దిష్ట కాలపరిమితితో కూడిన జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అనుసరిస్తున్న సమగ్ర జలభద్రత విధానం దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## కించపరచొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఢిల్లీకి తరలి వెళ్లారని చెప్పారు. బిజెపి మత విశ్వాసాలు, దేవుళ్లను రాజకీయాలతో ముడిపెట్టి రాజకీయ లబ్ధి పొందే విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ప్రతి మార్పు వెనుక యువత కీలక పాత్ర పోషిస్తుందని, ప్రస్తుత తరం యువత విద్య, ఉద్యోగాలు, భవిష్యత్ అవకాశాలపై తీవ్ర ఆందోళనతో ఉన్నదని సాంబశివరావు తెలిపారు. ప్రభుత్వ విధానాలపై ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన నిరాశ, ఆగ్రహం యువతలో తిరుగుబాటు భావనకు దారితీస్తోందని, అందులో నుంచి పుట్టిందే జన్‌జీ ఉద్యమమని తెలిపారు. దేశంలో అందరికీ సమానంగా అందుబాటులో ఉండాల్సిన విద్య పూర్తిగా ప్రైవేట్‌పరం కావడం, దీంతో ఆర్థికభారం అయినప్పటికీ విద్యార్థులు పోటీ పరీక్షలకు కష్టపడి సిద్ధమవుతుంటే పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీలు, కుంభకోణాలు వారిని తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని అన్నారు. నీట్ సహా పలు పరీక్షల్లో చోటుచేసుకున్న వివాదాలు విద్యార్థుల్లో ప్రభుత్వంపై అసంతృప్తిని పెంచాయన్నారు. విద్యా విధానంలో చరిత్రను శాస్త్రీయ, హేతుబద్ధ దృక్పథానికి భిన్నంగా కాషాయీకరణగామార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.

**మోహన్ భగవత్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం:** ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తన విదేశీ పర్యటనలో భాగంగా అక్కడ భారతదేశం అందరిదనే భావన, వైవిధ్యంలో ఏకత్వం, సమ్మిళిత అభివృద్ధి వంటి అంశాలను ప్రస్తావించడం స్వాగతించదగిన విషయమని సాంబశివరావు అన్నారు. మోహన్ భగవత్ విదేశాల్లో మాట్లాడడం మాత్రమే కాకుండా అదే వైఖరిని దేశంలో కూడా స్పష్టంగా ప్రకటించి అమలు చేయాలని కోరారు. మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందే విధానాన్ని వీడనాడాలని, హిందూ మతాన్ని, రాముడిని ఒక రాజకీయ పార్టీకి మాత్రమే చెందిన వారిగా చూపడం సరైందికాదన్నారు. అన్ని మతాలు, కులాలను సమానంగా చూడాలని చెప్పారు. రాజకీయాలకు మతానికి, దేవుళ్లకు సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై రాజకీయాలు కొనసాగాలని స్పష్టం చేయాలని మోహన్ భగవత్‌ను సాంబశివరావు కోరారు.

**అధికార వ్యవస్థ వికేంద్రీకరణ జరగాలి :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులు అవసరంలేని అంశాల జోలికి వెళుతూ తమకు తాము చెడ్డ పేరు తెచ్చుకుంటున్నారని, ఇది ప్రభుత్వానికే మంచిదికాదని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించి స్కిల్ విశ్వవిద్యాలయంలో విలీనానికి సంబంధించి ప్రభుత్వం ముందుగా పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, మేధావులతో చర్చించిన అనంతరమే విద్యార్థులకు అన్ని విధాలుగా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అవినీతి రహిత పాలన ప్రభుత్వ బాధ్యత :**

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సాంబశివరావు అన్నారు. అవినీతి ఈ ఒక్క ప్రభుత్వానికి సంబంధించిన సమస్య కాదని, గత ప్రభుత్వాల కాలం నుంచి కొనసాగుతున్న సమస్యగా చూడాలని పేర్కొన్నారు. ఎసిబి అధికారులు అవినీతి కేసుల్లో చర్యలు తీసుకోవడం స్వాగతించదగినదేనని, వ్యవస్థలో అవినీతి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

**సిఎం స్థాయిని కించపరిచే వ్యాఖ్యల మంచిది కాదు:** కాంగ్రెసును అధికారంలోకి తీసుకురావడానికి రేవంత్ రెడ్డి కష్టపడ్డారని, ఎవరైనా వ్యాఖ్యలు చేసేటప్పుడు ముఖ్యమంత్రి హోదాను దృష్టిలో పెట్టుకోవడం మంచిదన్నారు. విమర్శలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేయాలనే తపనతో చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నామని, సమన్వయంతో ప్రభుత్వం పనిచేస్తే ప్రజలకు మెరుగైన పాలన అందించవచ్చని అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని మంచి పనులు చేసిందని, ఆర్‌టిసి, సింగరేణి సమ్మెలను నివారించడంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించడం అభినందనీయమని ఆయన అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలలో అసంతృప్తి కనిపిస్తుండడానికి ప్రధాన కారణం తమ శాఖలకు సంబంధించి ఆర్థికపరమైన అంశాలలో తాము స్వయంగా నిర్ణయాలు చేయలేకపోవడమేనని అన్నారు. బడ్జెట్లో కేటాయించిన నిధులను ఆయా శాఖల మంత్రులు నిర్ణయాలు తీసుకునే విధంగా, ఖర్చు పెట్టుకునే విధంగా ఉండాలని సూచించారు. సాదా బైనామాలతో పాటు 22ఎ భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు, ఇతర అవసరాలకు భూములు కేటాయించే సందర్భంలో నిర్ణయాలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసేందుకు ప్రభుత్వం జీఓ జారీ చేయడం హర్షణీయమని, అయితే ఇంకా అనేక రంగాల్లో ఆ జీఓ అమలు కావడంలేదని పేర్కొన్నారు. నెలకు రూ.8 వేల నుంచి రూ.9 వేల వరకు మాత్రమే వేతనం పొందుతున్న కార్మికులు ఉన్నారని, వారి పరిస్థితిని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, మెడికల్ తదితర విభాగాలలో ఇస్తున్నటువంటి జీతాలు తగ్గించడం అనేది చాలా అన్యాయమని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచాలని, తగ్గించడం వలన తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.

# తొలి రౌండ్‌లోనే ఓడిన జొకొవిచ్

## యుఎస్ ఓపెన్‌లో ఏడ్చిన మాజీ చాంపియన్

యూఎస్ ఓపెన్‌లో ఏడ్చిన మాజీ చాంపియన్.. టెన్నిస్ లెజెండ్ నోవాక్ జొకొవిచ్ ఏడ్చేశాడు. యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓడిన అతను.. చివరిసెట్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఓడిపోతున్నానన్న భావోద్వేగాన్ని అతను ఆపుకోలేకపోయాడు. సెర్బియా స్టార్ జొకొవిచ్ 7–6 (5), 5–7, 4–6, 6–2, 6–1 స్కోరుతో అర్జెంటీనా ప్లేయర్ మారియానో నవోని చేతిలో ఓటమి పాలయ్యాడు. 24 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన జొకొవిచ్ 39 ఏళ్ల వయసులో గట్టి పోటీ ఇచ్చాడు. చివరవరకు ఫస్ట్‌రౌండ్‌ను గట్టెక్కేందుకు ప్రయత్నించాడు. కానీ అతను ప్రయత్నం సఫలం కాలేదు. ఓ దశలో అతను తన టవల్లో కక్కేశాడు. నాలుగవ సీడ్ జొకొవిచ్ .. తొలిసారి యూఎస్ ఓపెన్‌లో ఫస్ట్ రౌండ్ లోనే నిష్క్రమించాడు. 2006 తర్వాత గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో అతను తొలి రౌండ్‌లో ఓడిపోవడం ఇదే మొదటిసారి. మ్యాచ్ ఓడిన తర్వాత మాట్లాడుతూ ఆ ఫీలింగ్‌ను తట్టుకోలేకపోయినట్లు చెప్పాడు. వాస్తవానికి ఈసారి యూఎస్ ఓపెన్‌లో టైటిల్ గెలిచేందుకు జొకొవిచ్‌కు మంచిఅవకాశం ఉండే. వరల్డ్ నెంబర్‌వన్ జాన్నిక్ సిన్నర్ గాయంవల్ల ఆడడం లేదు. ఇక డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్కరాజ్ చాలాగ్యాప్ తర్వాతగ్రౌండ్‌లోకి దిగాడు.

జొకొవిచ్ , నవోని మ్యాచ్ సుమారు 4 గంటల 36 నిమిషాల పాటు సాగింది. జొకొవిచ్ కెరీర్‌లో ఇదే అత్యధిక సమయం తీసుకున్న తొలి రౌండ్ మ్యాచ్ కావడం గమనార్హం. తీవ్రంగా పోరాడిన జొకొవిచ్ తన మెడికల్ డాక్టర్ తెచ్చిన పిల్స్ వేసుకున్నాడు. నాలుగవ, అయిదో సెట్స్ మధ్య అతను మెడికల్ టైమౌట్ కూడా తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జొకొవిచ్ సుమారు 70 అనవసర తప్పిదాలు చేశాడు.



### సింగిల్స్‌లో వీనస్ విలియమ్స్ ఓటమి

టెన్నిస్ లెజెండ్ వీనస్ విలియమ్స్ మరోసారి తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. ఇటీవలే సిన్సినాటి ఓపెన్‌లో సోదరి సెరీనా విలియమ్స్‌తో కలిసి డబుల్స్ తొలి మ్యాచ్‌లోనే కంగుతిన్న వీనస్.. ఈసారి యూఎస్ ఓపెన్‌లోనూ ఓటమి పాలైంది. అమెరికాకే చెందిన సోఫియా కెనిన్ చేతిలో వరస సెట్లలో మట్టికరిచింది వెటరన్. దాంతో.. గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 26వ మ్యాచ్‌లో రికార్డు నెలకొల్పిన తను అద్భుతం చేయలేకపోయింది. ఫలితంగా.. సింగిల్స్‌లో వరసగా 15వ పరాజయం మూటగట్టుకుందీ అమెరికా దిగ్గజం. ఒకప్పుడు మహిళల టెన్నిస్‌లో సంచలన విజయాలతో అలరించిన వీనస్ విలియమ్స్ ఇప్పుడు నిరాశపరుస్తోంది. 46 ఏళ్ల వయసులో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో యూఎస్ ఓపెన్ బరిలో నిలిచిన ఆమె తొలి రౌండ్ లోనే ఇంటిదారి పట్టింది. రికార్డు స్థాయిలో ఈ మెగా ఈవెంట్‌లో 26వ మ్యాచ్ ఆడిన వీనస్.. అమెరికా ప్లేయర్ చేతిలో ఓటమి పాలైంది. దీంతో సింగిల్స్‌లో వరసగా 15వ పరాజయం చవిచూసింది తను. తొలి సెట్‌ను 2–6తో కోల్పోయిన ఆమె.. రెండో సెట్‌లో పోరాడినా సోఫియాను నిలువరించలేకపోయింది. ఒక్క పాయింట్ తేడాతో సెట్‌ను, మ్యాచ్‌ను దక్కించుకున్న కెనిన్.. రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే.. సింగిల్స్‌లో ఓడినా సోదరి సెరీనా విలియమ్స్‌తో కలిసి డబుల్స్‌లో సత్తా చాటేందుకు సిద్ధమవ్వనుంది టెన్నిస్ గ్రేట్.



# థాయ్‌లాండ్‌పై భారత్ భారీ విజయం

మహిళల ఆసియా కప్‌ను భారత జట్టు భారీ విజయంతో ఆరంభించింది. టైటిల్ ఫేవరేట్లలో ఒకటి గా బరిలోకి దిగిన 'ఉమెన్ ఇన్ బ్లూ'.. బ్యాటింగ్ లో తడబడినా బంతితో రెచ్చిపోయి థాయ్‌లాండ్ పై 94 పరుగుల తేడాతో గెలిచింది. భారత్ నిర్దేశించిన 160 పరుగుల ఛేదనలో థాయ్.. 16.1 ఓవర్లలో 65 రన్స్‌కే ఆలౌటైంది. నాన్నాపాత్ (41) మినహా మిగిలిన బ్యాటర్లంతా తేలిపోయారు. భారత బౌలర్లలో దీప్తి (3/0) నందని (3/18) తలా మూడు వికెట్లు తీయగా శ్రీచరణి రెండు వికెట్లు పడగొట్టింది. మొదట షెఫాలీవర్మ (36 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 64) మెరుపులతో భారత్ నిర్ణీత ఓవర్లకు 9వికెట్లు కోల్పోయి 159/9 కే పరిమితమైంది. థాయ్ బౌలర్లలో లావోమి (3/26), సునిద (2/31) సంచలన బౌలింగ్‌తో ఉమెన్ ఇన్‌బ్లూను దెబ్బకొట్టారు. షెఫాలీకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఓపెనర్లు ఇన్నింగ్స్‌ను ధాటిగానే ప్రారంభించారు. తొలి ఓవర్లోనే మూడు ఫోర్లతో స్మృతి(19), మరుసటి ఓవర్లో రెండు బౌండరీలతో షెఫాలీ మెరుపు ఆరంభాన్నిచ్చారు. ఫనితమాయ మూడోఓవర్లో సిక్స్ కొట్టిన మంధాన తర్వాతి బంతికే రనౌట్‌గా నిష్క్రమించింది. తన కెరీర్‌లో తొలి టి20 ఆడిన ప్రతీక (22)తో కలిసి షెఫాలీ దూకుడుగా ఆడింది. సునిద 7వ ఓవర్లో 6,4తో అర్ధ శతకానికి చేరువైంది. లావోమి ఓవర్లో సిక్స్, సింగిల్‌తో టీ20ల్లో 19వ హాఫ్ సెంచరీని సాధించింది. కానీ మరుసటి బంతికే ప్రతీక క్లీన్బౌల్ అవడంతో భారత్ రెండో వికెట్ కోల్పోయింది. 11 ఓవర్లకు 107/2తో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన 12వ ఓవర్ నుంచి తడబడింది. థిపచ వేసిన ఆ ఓవర్లో హర్మన్ ఔట్ అవగా 13వఓవర్లో లావోమి.. షెఫాలీతో పాటు రిచానూ పెవిలియన్‌కు పంపి షాకిచ్చింది.దీప్తి (5) రనౌట్ అవగా సునిద 17వ ఓవర్లో ఫల్మలి (13), ప్రేమ రావత్ (6) పనిపట్టింది. ఆఖర్లో క్రాంతి (15 నాటౌట్) మెరుపులతో భారత్ 150 పరుగుల మార్కును దాటింది. బంతితో భారత్‌ను కట్టడిచేసిన థాయ్‌లాండ్.. బ్యాట్‌తో ఆ మ్యాజిక్ చేయలేకపోయింది.



## యువతరంగం

# పెరుగుతున్న అసంతృప్తి... రగులుతున్న యువత

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత యువ దేశాల్లో ఒకటని చెప్పుకోవడం చాలాకాలంగా అభివృద్ధి కథనంలో ఒక ఆకర్షణీయమైన భాగంగా మారింది. యువ జనాభా ఎక్కువగా ఉండటం వల్ల భారత్‌కు అపారమైన ఆర్థిక శక్తి ఉందని పాలకులు, ఆర్థికనిపుణులు చెబుతున్నారు. జనాభా నిర్మాణంలో ఈ అనుకూలతను డెమోగ్రాఫిక్ డివిడెండ్ (జనాభాపరమైన లాభం)గా పిలుస్తున్నారు. కానీ, యువత పెద్దసంఖ్యలో ఉండటం నిజంగా ఆర్థిక వరమా? లేక వారికి తగిన విద్య, నైపుణ్యాలు, ఉద్యోగాలు, సామాజిక భద్రత కల్పించలేకపోతే అదే యువ జనాభా ఒక పెద్ద సామాజిక ఒత్తిడిగా మారుతుందా? అనేప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. 2026లో దేశంలోని వివిధ ప్రాంతాల్లో యువత చేపడుతున్న నిరసనలను కేవలం ఒక పరీక్షలో ప్రశ్నాపత్రం లీక్ కావడం, ఒక నియామక ప్రక్రియ రద్దు కావడం, ఒక పరీక్ష వాయిదా పడటం లేదా పోలీసుల చర్యకు ప్రతిస్పందనగా చూడటం సరిపోదు.ఈ ఆందోళనల వెనుక చాలా సంవత్సరాలుగా పేరుకుపోతున్న అసంతృప్తి ఉంది. అది విద్యావ్యవస్థపై అసంతృప్తి. అది ఉద్యోగాల కొరతపై ఆందోళన. అది పోటీపరీక్షల అంతులేని చక్రంపై విసుగు. అది కుటుంబాలపై పెరుగుతున్న విద్యాఖర్చుల భారం. ముఖ్యంగా, చదివితే జీవితం మెరుగుపడుతుందనే పాత నమ్మ కం బలహీనపడటంపై కలిగిన నిరాశ. యువత అడుగుతున్న ప్రశ్న అందుకే మాకు ఉద్యోగం ఎప్పుడు వస్తుంది? అన్నదానికే పరిమితం కాదు. మేము ఇంతకాలం చదివింది, పరీక్షలు రాసింది, కోచింగ్ తీసుకున్నది, ఫీజులు చెల్లించింది, కుటుంబాన్ని అప్పుల్లోకి నెట్టింది.. ఎందుకు? ఎవరి కోసం? పాలకుల వద్ద ఈ ప్రశ్నలకు సమాధానం లేదు. యువ జనాభా ఆర్థిక సంపదగా మారాలంటే మూడు అంశాలు అవసరం. నాణ్యమైన విద్య, మార్కెట్‌కు సరిపోయే నైపుణ్యాలు, తగినంత ఉత్పాదక ఉపాధి. వీటిలో ఏదో ఒకటి బలహీనపడినా జనాభా అనుకూలత ప్రభావం తగ్గుతుంది. మూడూ బలహీనపడితే పరిస్థితి మరింత ప్రమాదకరం. భారతదేశం గత రెండు దశాబ్దాల్లో విద్యా అవకాశాలను విస్తరించింది. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కోర్సులు పెరిగాయి. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్, ఫార్మసీ వంటి కోర్సుల్లో లక్షలాది మంది ప్రవేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్నత విద్యపై ఆకాంక్ష పెరిగింది. అయితే విద్య విస్తరించినంత వేగంగా నాణ్యమైన ఉద్యోగాలు పెరగలేదు.

### విద్యావంతుల్లోనే అత్యధిక నిరుద్యోగం

యువ నిరుద్యోగితలో విద్యావంతుల వాటా పెరుగుతున్న విషయాన్ని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ కలిసి విడుదల చేసిన 'ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్' (భారత ఉద్యోగ నివేదిక) స్పష్టంగా చూపించింది. నిరుద్యోగ యువతలో 65.7 శాతం మందికి కనీసం మాధ్యమిక లేదా అంతకంటే ఎక్కువ విద్య ఉంది. ఈ గణాంకం ఒక ముఖ్యమైన వాస్తవాన్ని బయటపెడుతోంది: విద్య ఉద్యోగానికి హామీ ఇవ్వడం లేదు. ఇక్కడ మరో అపోహను తొలగించాలి. నిరుద్యోగుల్లో మూడింట రెండొంతులమంది గ్రాడ్యుయేట్లు అని చెప్పడం గణాంకపరంగా సరైన వ్యాఖ్య కాదు. ఐఎల్ఓ పేర్కొన్న 65.7శాతం అంటే నిరుద్యోగ యువతలో మాధ్యమిక లేదా అంతకంటే ఎక్కువ విద్య పొందిన వారి వాటా. అయినప్పటికీ ఈ సంఖ్య తీవ్రంగా ఆలోచించాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఒకప్పుడు విద్యలేని యువత ఉద్యోగం కోసం ఇబ్బంది పడేవారు. ఇప్పుడు విద్యావంతులైన యువత ఉద్యోగం కోసం పోరాడుతున్నారు. సమస్య ఇక్కడే మరింత సంక్లిష్టంగా మారింది. డిగ్రీల సంఖ్య పెరిగింది. ఉద్యోగానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలపై డిమాండ్ పెరిగింది. కానీ విద్యావ్యవస్థ మరియు ఉద్యోగ మార్కెట్ మధ్య అంతరం అలాగే ఉంది. దీంతో ఒక కొత్త తరహా అసురక్షిత భావన ఏర్పడింది. ఒక డిగ్రీ సరిపోదని యువత భావిస్తున్నారు. మరొక డిగ్రీ కావాలి. దానితో పాటు సర్టిఫికెట్ కావాలి. కోచింగ్ కావాలి. ఇంటర్న్‌షిప్ కావాలి. పరీక్ష రాయాలి. మళ్లీ పరీక్ష రాయాలి. విద్య జ్ఞానం కోసం కాకుం డా పోటీలో నిలబడేందుకు అవసరమైన ఆయుధంగా మారినపుడు దాని సామాజిక అర్థం మారిపోతుంది.



## ఉపాధి అవకాశాలకు 'డిడియుజికెవై'

దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియుజికెవై) గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా రూపొందించిన ముఖ్యమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం. ఇది గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు అవుతూ, గ్రామీణ పేద యువతను శిక్షణ ద్వారా స్థిరమైన ఉద్యోగాల్లో ప్రవేశపెట్టడంపై దృష్టి సారిస్తుంది. ముఖ్యంగా 15 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల గ్రామీణ యువత దీనికి అర్హులు కాగా, మహిళలు, దివ్యాంగులు, ప్రత్యేక వర్గాల వారికి గరిష్ట వయస్సు పరిమితి 45 సంవత్సరాల వరకు సడలింపు ఉంటుంది. ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ యువతను ఆర్థికంగా స్వావలంబన కలిగిన శ్రామిక శక్తిగా మార్చడం. ఇందుకోసం పూర్తిగా ఉచితంగా పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణ అందిస్తారు. రిటైల్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగం, వ్యవసాయం వంటి వివిధ రంగాల్లో మార్కెట్ అవసరాలకు సరిపోయే శిక్షణ ఇవ్వడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. శిక్షణ మాత్రమే కాకుండా ఉద్యోగ నియామకానికి సహాయం అందిస్తారు. ఉద్యోగం పొందిన తరువాత కూడా అభ్యర్థులకు మద్దతు కొనసాగడం ఈ పథకం ప్రత్యేకత. ఉద్యోగంలో నిలదొక్కుకునేందుకు కౌన్సెలింగ్, మార్గదర్శకత్వం, నిలుపుదల ప్రోత్సాహకాలు ఇస్తారు. దీని వల్ల యువత ఉద్యోగాలను దీర్ఘకాలంగా కొనసాగించే అవకాశాలు పెరుగుతాయి. అలాగే కెరీర్ పురోగతికి అవసరమైన మార్గనిర్దేశం కూడా అందించబడుతుంది. డిడియుజికెవై జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో భాగం గా అమలు అవుతూ, గ్రామీణ పేదరికాన్ని తగ్గించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. కనీస వేతనానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువ వేతనం కలిగిన ఉద్యోగాల్లో యువతను నియమించడం ద్వారా స్థిరమైన ఆదాయం కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. అభ్యర్థులు అధికారిక కౌశల్ పంజీ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని పొందవచ్చు. మొత్తంగా ఈ పథకం గ్రామీణ యువతకు నైపుణ్యాలు, ఉపాధి, మరియు ఆర్థిక భద్రతను అందిస్తూ గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.



# పొలం అమ్మి 'అర్జున్ రెడ్డి' సినిమా చేశాడు

### రోమాంచకం ప్రీ రిలీజ్‌లో విజయ్ దేవరకొండ




డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా 'రోమాంచకం' చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ సందీప్‌పై నాకున్న ప్రేమను మాటల్లో చెప్పలేను. అర్జున్ రెడ్డి టైమ్‌లో మేమిద్దరం ఒక యుద్ధం లాంటి ప్రయత్నం చేశాం. ఆ సినిమా వర్కవుట్ కాకుంటే ఏమయ్యేదో ఊహించలేకపోయాం. మాకు అప్పుడు డబ్బు లేదు, పేరు లేదు, ఇన్ఫ్లుయెన్స్ లేదు. పెళ్లిచూపులు కూడా రిలీజ్ కాలేదు కాబట్టి అభిమానులైన మీరు కూడా మా వెనక లేరు. జస్ట్ మేము ధైర్యంగా అడుగేశాం.డబ్బు లేనపుడు సందీప్ వాళ్ల బ్రదర్ ప్రణయ్, ఫాదర్‌తో పొలం అమ్మించి నాతో నా మీద నమ్మకంతో అర్జున్ రెడ్డి సినిమా చేశాడు. వాళ్ల ఫ్యామిలీ సంపాదన మొత్తం ఒక సినిమా మీద ఇన్వెస్ట్ చేశాడు. సందీప్ కోసం నేను ఎక్కడిదాకా అయినా వెళ్తా, నాకోసం సందీప్ ఎక్కడిదాకా అయినా వస్తాడు. ఆయన పిలిచాక నేను ఈ ఫంక్షన్ కు రాకుంటే నేను బతికి ఎందుకు? సుమంత్‌ను చూసినపుడు ఆయన కళ్లలో సినిమా పట్ల ఒక డ్రీమ్ కనిపించింది. గేయ రచయిత చంద్రబోస్ మాట్లాడారు సరదాగా సాగే యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. అయితే ఈ కథలో ఎంతో అర్థవంతమైన మాటలు, పాటలు రాసే సందర్భాలు ఉండటం విశేషం. రోమాంచకం సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ అవంతిక సునీల్ కుమార్, హీరో సుమంత్ ప్రభాస్ , డిఒపి పవన్ పప్పుల, మ్యూజిక్ డైరెక్టర్ వాసుకి వైభవ్ కొరియోగ్రాఫర్ గోవింద్ మాస్టర్, డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా, ప్రొడ్యూసర్ సందీప్ రెడ్డి వంగా తదితరులు పాల్గొన్నారు.



# వివేక్ ఆత్రేయతో రవితేజ కొత్త సినిమా

ఇరుముడి'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్న మాస్ మహారాజా రవితేజ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. 'సరిపోదా శనివారం'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న ట్యాలెంటెడ్ ఫిల్మ్‌మేకర్ వివేక్ ఆత్రేయతో రవితేజ జతకట్టనున్నారు.'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధిస్తూ, రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకెళ్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక వేడుకలో దర్శకుడు వివేక్ ఆత్రేయ, నిర్మాతలు లక్ష్మ ణ్, శ్రీని.. రవితేజను కలిసి బ్లాక్ బస్టర్ విజయానికి అభినందనలు తెలిపారు. రవితేజ, వివేక్ ఆత్రేయ, లక్ష్మ ణ్, శ్రీని, బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ కొత్త చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు రానుంది. వివేక్ ఆత్రేయ తనదైన ట్రీట్‌మెంట్‌తోరూపొందించే ప్రపంచంలోకి రవితేజ అడుగుపెట్టడం ద్వారా సరికొత్త సినీ అనుభూతి అందించనున్నారు. రవితేజ ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్, లార్జర్‌దేన్‌లైఫ్ పర్సనాలిటీకి వివేక్ ఆత్రేయ స్టైల్ ప్రత్యేకంగా నిలవనుంది.దర్శకుడు హసిత్ గోలితో రవితేజ చేయనున్న సినిమా పూర్తయిన తర్వాత ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.ఈ కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు: లక్ష్మ ణ్, శ్రీని.

## రీల్


# 'చకోర లూనార్ లవ్ బర్డ్ టైటిల్ పోస్టర్ రిలీజ్



శ్రవణ్, మలైకా టి వాసుపల్ జంటగా నటిస్తున్న సినిమా 'చకోర లూనార్ లవ్ బర్డ్. ఈ చిత్రాన్ని విఐపి వింటేజ్ ఐకానిక్ పిక్చర్స్ సారథ్యంలో హై జాయ్ కమర్షియల్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ డా.చింతాడ హేమారావు నిర్మిస్తున్నారు. 'చకోర లూనార్ లవ్ బర్డ్ సినిమాతో ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ దగ్గర ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన మంగా శ్రీనివాస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అక్టోబర్ 8న ఈ సినిమా థియేటర్ రిలీజ్ కి రాబోతోంది. అయితే ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ పోస్టర్ ను పూరి జగన్నాథ్ ఆవిష్కరించారు. 'చకోర లూనార్ లవ్ బర్డ్ సినిమా ఆడియోను ప్రముఖ ఆడియో లేబుల్ టి సిరీస్ రిలీజ్ చేయబోతోంది. ఇప్పటిదాకా తెలుగు తెరపై వచ్చిన ప్రేమ కథలకు భిన్నమైన లవ్ స్టోరీతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త లవ్ ఫీల్ ను పంచనుందని నిర్మాతలు భావిస్తున్నారు. శ్రవణ్, మలైకా టి వాసుపల్, అనుష్క లూహార్, యామిని, ఎల్ బి శ్రీరామ్, సుమన్, బ్రహ్మాజీ, ఇంద్రజ, మణి చందన, నెల్లూరు సుదర్శన్, ప్రభావతి, మాధవి ప్రసాద్, జనార్దన్, ఆకెళ్ళ గోపాల కృష్ణ, వంగపండు,వంశీ, సుమంత్, భాను, సూర్య మాకిరెడ్డి, తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి లైన్ ప్రొడ్యూసర్: కపర్ది, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : లాలం కన్నాజీ, పాటలు : రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, యాక్షన్ కొరియోగ్రఫీ రామ్ కిషన్, ప్రొడక్షన్ డిజైనర్ రామ్ చరణ్ తేజ్ లాభాని, డీవోపీ రుప్ప గోపీ కృష్ణ, ఎడిటర్ : మార్తాండ కె వెంకటేష్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రిన్స్ హెన్రీ, నిర్మాత డా. చింతాడ హేమారావు, రచన, దర్శకత్వం మంగా శ్రీనివాస్.

# 'ఐయామ్ గేమ్'ను చేస్తున్న అన్నపూర్ణ స్టూడియోస్

దుల్కర్ సల్మాన్ ఫాంటసీ థ్రిల్లర్ 'ఐయామ్ గేమ్' నుంచి రెండో సింగిల్ 'లూజర్' విడుదలైంది. జేక్స్ బిజోయ్ స్వరపరిచిన ఈ పాటను మలయాళంలో దుల్కర్ సల్మాన్ స్వయంగా ఆలపించారు. సుహైల్ కోయా సాహిత్యం అందించారు. మలయాళ వెర్షన్‌లో కె. బాలసరంగన్, జేక్స్ బిజోయ్ కూడా వోకల్ అందించారు.ఈ పాటను మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో విడుదల చేశారు. తమిళ, తెలుగు వెర్షన్లను బెన్నీ దయాల్ ఆలపించగా, విఘ్నేష్ రామకృష్ణ(తమిళ్), సనారే(తెలుగు) సాహిత్యం అందించారు. హిందీ వెర్షన్‌ను బెన్నీ దయాల్ పాడగా, నుమాన్ ఖోకర్ సాహిత్యం అందించారు. కన్నడ వెర్షన్‌లో సాయి మాధవ్ రెళ్ల వోకల్ అందించగా, హృదయ శివ సాహిత్యం రాశారు. ఈ చిత్రం సెప్టెంబర్ 3న విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విడుదల చేయనుంది. 'ఐయామ్ గేమ్'లోని స్టైలిష్ మూడ్ ఎనర్జీని ఈ పాట కనిపిస్తోంది. దక్షిణ భారతదేశంలోని 100కు పైగా లొకేషన్లలో చిత్రీకరించిన 'ఐయామ్ గేమ్' దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో 40వ చిత్రం. ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌తో పాటు ఆం టోనీ వర్గీస్, తమి ళ నటుడు దర్శకుడు మిస్కిన్, కాయదు లోహర్, కతిర్, పార్థ్ తివారీ, తమిళ నటి సంయుక్త విశ్వనాథన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# మహేంద్రగిరి వారాహిపై నాకు నమ్మకం ఉంది

### హీరో సుమంత్

సుమంత్ హీరోగా నటిస్తున్న ఆధ్యాత్మిక మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి'. మహేంద్రగిరి పర్వతాల నేపథ్యంతో, వారాహి మాత దైవశక్తి చుట్టూ అల్లుకున్న ఆసక్తికరమైన కథతో రూపొందుతోంది. సంతోష్ జగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మ ణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సుమంత్ మాట్లాడుతూ 'సుబ్రహ్మణ్యపురం' తర్వాత డైరెక్టర్ సంతోష్‌తో ఇది నా రెండో సినిమా. ఈ సినిమా దాదాపు మూడేళ్ల జర్నీ. ఇది చాలా పెద్ద బడ్జెట్‌లో, పెద్ద స్థాయిలో తీయాల్సిన సినిమా. అలాంటి సమయంలో మా నిర్మాతలు మధు , లక్ష్మ ణ్ ముందుకు వచ్చారు. సినిమాని చాలా అద్భుతంగా తీశారు. ఈ సినిమా మీద నాకు చాలా మంచి నమ్మకం ఉంది. ఆ నమ్మకం మీకు కూడా ఈ ట్రైలర్ ద్వారా కలిగిందని ఆశిస్తున్నాను. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన 'సార్' సినిమాలో నేను ఒక క్యారెక్టర్ చేశాను. తను వరుసగా హ్యాట్రిక్ సాధించాడు. ఈ సినిమాలో మా డీజే టిల్లు కూడా ఉన్నాడు. ఫస్ట్ టైమ్ మేము ట్రైలర్‌లో రివీల్ చేశాము. తను కీలక పాత్ర పోషించాడు. ఈ సినిమా మీద నాకు బలమైన నమ్మకం ఉంది. సెప్టెంబర్ 11న ఆ నమ్మకాన్ని మీరు చూడబోతున్నారన్నారు.



# 1960 నేపథ్యంలో 'భోగి'



చార్మింగ్ స్టార్' శర్వా హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న,లక్ష్మి రాధా మోహన్ సమర్పిస్తున్నారు. శర్వా పల్లెటూరి కుర్రాడి అవతార్‌లో కనిపించారు. పోస్టర్‌లో పల్లెటూరి వాతావరణం, ఆత్మీయమైన కుటుంబ అనుబంధాలు ఆకట్టుకునేలా కనిపిస్తున్నాయి. శర్వా తన తోబుట్టువులతో కలిసి కూర్చుని తాటికాయలను కొట్టి అందరికీ పంచుతూ కనిపించడం ప్రత్యేకంగా నిలిచింది. తోబుట్టువుల మధ్య ప్రేమ, అనుబంధంతో పాటు పల్లె జీవనశైలిని ప్రతిబింబించేలా ఈ పోస్టర్‌ను అందంగా డిజైన్ చేశారు. రాఖీ పండుగ స్ఫూర్తిని చూపించిన ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం 1960 నేపథ్యంలో తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్ లో సాగుతుంది. గ్రామీణ నేపథ్యం, బలమైన భావోద్వేగాలు, భారీ యాక్షన్ తో రూపొందుతున్న 'భోగి' ప్రేక్షకులకు సరికొత్త సినీ అనుభూతిని అందించనుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న 'భోగి' తెలు గు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



## వంగపల్లి ప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ

పర్మినెంట్ బస్‌స్టాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** వంగపల్లిలో పర్మినెంట్ బస్ స్టాప్‌ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేబీర్ల అయిలయ్య వంగపల్లి ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిచారు. గ్రామంలో పర్మినెంట్ బస్‌స్టాప్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిల య్య ప్రారంభించారు. ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగు పడేలా బస్ స్టాప్ పాయింట్‌ను ఏర్పాటు చేసి, బస్సు సర్వీసును ప్రారం భించారు. వంగపల్లి గ్రామానికి పర్మినెంట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరగా, వారి విజ్ఞప్తిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో వంగపల్లి గ్రామంలో పర్మినెంట్ బస్ స్టాప్ పాయింట్ ఏర్పాటు చేసి స్వయంగా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరించడమే ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యత అని అన్నారు. వంగపల్లి ప్రజల కోరిక మేరకు బస్ సర్వీసును ఏర్పాటు చేసి, వారి కోరికను నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పర్మినెంట్ బస్ స్టాప్ ఏర్పాటు కావడంతో వంగపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా భద్రత పోలీస్ ప్రథమ కర్తవ్యం

సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రజా భద్రత పోలీస్ ప్రథమ కర్తవ్యమని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. పోలీసు కార్యాలయాల వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం సూర్యాపేట డిఎస్‌పి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. కార్యాలయ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వివిధ రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిఎస్‌పి ధర్యాప్తు అధికారిగా వ్యవహరించే అట్రాసిటి కేసులు, తీవ్రమైన చీటింగ్ కేసులు, అలాగే ఫోక్సో కేసుల ధర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. చట్టప్రకారం నిర్దేశించిన పరిమిత సమయంలోనే ఈ కేసులకు సంబంధించిన విచారణను పూర్చి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరుతో పాటు, సిబ్బంది పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతర తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడం, రోడ్డు భద్రతా ప్రమాణాలను పెంపొందించడం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ తనికీ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్న కుమార్, సిఐలు రాజశేఖర్, వెంకటయ్య, డివిజన్ పరిధి వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు యాదవేందర్ రెడ్డి, మహేష్, అనిల్ రెడ్డి, స్టోర్ ఆర్ఎస్‌ఐ అశోక్, డిసిఆర్‌బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సిసి సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలపై డిఎస్‌పి విచారణ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని శివన్న గూడెం, ఖుదాబక్ష్‌పల్లి గ్రామాల్లో నాలుగు రోజుల వ్యవధిలో జరిగిన వరుస దొంగతనాలపై దేవరకొండ డిఎస్‌పి శ్రీనివాసరావు సోమవారం విచారణ చేపట్టారు.తాళం వేసి ఉన్న ఇళ్లలో జరిగిన చోరీలపై బాధితుల ఇళ్లను స్వయంగా సందర్శించి వివరాలు సేకరించారు. చోరీ జరిగిన తీరు,దొంగలు వచ్చిన దారి, సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజలు భయాందోళనకు గురికావద్దని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మూడు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశామని తెలిపారు.గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఆయన వెంట మర్రిగూడ ఎస్‌ఐ రాంబాబు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన నాయకుడు మల్లయ్య



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన నాయకుడు గాద గాని మల్లయ్య అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యం లో కామ్రేడ్ గాధగాని మల్లయ్య 21వ వర్ధంతి కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి గాదగాని మాణిక్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయి న మహేందర్ లతో కలిసి గాదగాని మల్లయ్య స్తూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం బోలగాని సత్యనారా యణ మాట్లాడుతూ ఉమ్మడి మోటకొండూరు గ్రామపంచాయతీలో రెడ్డిగట్టి శేషయ్య నాయకత్వంలో రేగు సిద్దయ్య, గాదగాని మల్లయ్య, కొల్లూరు ఇస్తారి లతో కలిసి 950 సర్వే నెంబర్ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచిన నాయకులు మల్లయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహా య కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోల శ్రీనివాసు, పశువుల నరసింహ, మారబోయిన నరేష్, గాదగాని మల్లేష్, మారబోయిన హేమలేష్, జహంగీర్, రేగు యాదయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణికి.. ఆరు దరఖాస్తులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి నకిరేకల్ మండలంలో ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో గన్నోజు బ్రహ్మాచారి తెలిపారు. ఇందులో మున్సిపల్ శాఖకు రెండు, తహసీల్దార్ కార్యాలయానికి మూడు,హౌసింగ్ శాఖకు ఒక దరఖాస్తు వచ్చినట్లు పేర్కొన్నారు.

## సిఎం పర్యటన నేపథ్యంలో
# నివేదికలు సిద్ధం చేయండి

అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం : ప్రజావాణిపై ప్రతి సోమవారం సమీక్ష



**ప్రజాపక్షం/నల్లగొండ:** త్వరలో ముఖ్యమంత్రి నల్లగొండ జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు వారి శాఖల నివేదికలను సీపీఓకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు. నల్లగొండ జిల్లా నివేదికతో పాటు నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించిన నివేదికను ప్రత్యేకంగా రూపొందించాలని సూచించారు.జిల్లాలో రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో అన్ని ప్రభుత్వ శాఖల భూములు, ఆస్తులను డీమార్క్ చేయించుకోవాలని, ఇది ఆయా శాఖల బాధ్యత అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1న దేవరకొండలో యూడీఐడీ కేంద్రాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృ నాయక్‌ను ఆదేశించారు.ఇకపై ప్రజావాణి దరఖాస్తులతో పాటు వివిధ పథకాల అమలుపై మండల ప్రత్యేక అధికారులతో (ఎంఎస్‌ఓ) ప్రతి సోమవారం లేదా మంగళవారం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం ఎంఎస్‌ఓలు మండల స్థాయిలో తహసీల్దార్,ఎంపీడీవో,మండలాధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వారాంతంలోగా నివేదిక సమర్పించాలన్నారు.జిల్లా, మండల, డివిజన్ స్థాయి ప్రజావాణిలలో వచ్చే ఫిర్యాదులపై ఇకపై ప్రత్యేకంగా సమీక్షిస్తామన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 44, ఇతర శాఖలకు 39 చొప్పున మొత్తం 83 దరఖాస్తులు వచ్చాయి. పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, భౌతికంగా ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్‌ఓ దశరథ్, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## విముక్త జాతుల అభ్యున్నతికి కృషి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సమాజంలో అత్యంత వెనుకబడిన విముక్త జాతుల సమగ్ర అభ్యున్నతికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన విముక్త జాతుల దినోత్సవ సభలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. చారిత్రక కారణాల వల్ల తీవ్ర అణిచివేతకు గురైన ఈ వర్గాలకు సామాజిక భద్రతతోపాటు ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బ్రిటిష్ పాలనా కాలంలో ప్రవేశపెట్టిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ వల్ల కొన్ని వీర కమ్యూనిటిలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని అన్నారు. పుట్టుకతోనే నేరస్తులుగా ముద్ర వేసి సమాజానికి దూరం చేసిన ఆనాటి దురాచారాలు వారి అభివృద్ధికి పెద్ద ఆటంకంగా మారాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఆ చట్టం రద్దయినప్పటికి, నేటికి ఆ వర్గాలు అనేక రకాలుగా వెనుకబడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో వారికి తగిన గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, గృహ వసతి కల్పించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జడ్‌పి సిఈఓ శిరీష, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విశాల్, మాజీ శాసన సభ్యులు దోసపాటి గోపాల్, కౌన్సిలర్ ఊర రామ్మూర్తి, టిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, యాదవ సంఘం నాయకులు కోడి లింగయ్య, పూసల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బహుజన మహాసభ సంఘం నాయకులు వీరబోయిన వెంకట్ యాదవ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు చిన్న శ్రీరాములు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా నగరాభివృద్ధికి కృషి

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి





**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు తమ డివిజన్లలో నెలకొన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని,ఎన్నికల అనంతరం పార్టీలకు అతీతంగా ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.తనకు ఏ డివిజన్‌పై వివక్ష లేదని, కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఒక డివిజన్‌ను సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు.కార్పొరేషన్ పరిధిలో మిగిలిన సీసీ రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఏ డివిజన్‌లోనైనా సమస్యలు ఉంటే జనరల్ బాడీ సమావేశం దృష్టికి లేదా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**గడియారం సెంటర్‌లో కమర్షియల్ కాంప్లెక్స్‌పై భిన్నాభిప్రాయాలు**

గడియారం సెంటర్‌లో ఖాళీగా ఉన్న స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టే అంశంపై జనరల్ బాడీ సమావేశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పలువురు కౌన్సిలర్లు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.అయితే మరికొందరు కౌన్సిలర్లు దీనిని వ్యతిరేకించారు.కవులు,కళలకు,కళాకారులకు పుట్టినిల్లుగా పేరున్న నల్లగొండ జిల్లా కేంద్రంలో మున్సిపల్ స్థలంలో కళాభారతి నిర్మాణం చేపట్టాలని గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ,డిప్యూటీ మేయర్ అమీర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ... బద్లావ్ జరూరి హై....

**ప్రజాపక్షం/దేవరకొండ:** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) పిలుపు మేరకు సెప్టెంబర్ 01న న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో తలపెట్టిన ప్రతిష్టాత్మక బద్లావ్ జరూరీ హై (మార్పు తప్పనిసరి) రామ్ లీలా మైదానంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల బృందం ఆదివారం ఢిల్లీకి పయనమైంది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వారి ప్రయాణాన్ని ఉద్దేశించి సిపిఐ డిండి మండల కార్యదర్శి కనకాచారి మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, విద్వేశ పూరిత విధానాల వల్ల కార్మికులు, కర్షకులు, యువత నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వవైఫల్యాలను నిలదీస్తూ, దేశాన్ని సరైన ప్రజాస్వామ్య మార్గంలో నడిపించేందుకు ఈ బద్లావ్ జరూరీ హై సభ చారిత్రాత్మక మలుపు కానుందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం నుండి తరలివెళ్లిన ఈ ప్రతినిధి బృందం ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే జాతీయ స్థాయి నిరసన ప్రదర్శనలో క్రియాశీలకంగా పాల్గొని, కేంద్ర ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పనుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, సిపిఐ దేవరకొండ మండల కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, పోలే వెంకటయ్య, ఉప్పునుంతల వెంకటయ్య, సహాయ కార్యదర్శులు శైలేష్, రామస్వామి, అంజల్‌రావు, సినియర్ నాయకులు బిక్షం, కార్యవర్గ సభ్యులు శ్రీనయ్య, రవీందర్‌శర్మ, శేఖరచారి, జయ రాములు, జమిల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## పోక్సో కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు,రూ.5 వేల జరిమానా

బాధితురాలికి రూ.7 లక్షల పరిహారం

**ప్రజాపక్షం/నల్లగొండ:** డిండి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో అత్యాచారం కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ నల్లగొండ ఫాస్ట్ ట్రాక్ కోర్టు తీర్పు ఇచ్చిందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.దిండి పోలీస్ స్టేషన్‌లో 2020లో నమోదైన కేసుకు సంబంధించి ఎస్‌సి పోక్సో 2021లో సోమవారం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఫర్ రేప్ అండ్ పోక్సో యాక్ట్ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కేసు వివరాలు: దిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన ముదావత్ మల్లేష్ (23),తండ్రి పర్వతాలు, ఆటో డ్రైవర్‌పై ఐపీసీ సెక్షన్ 376(2), 506,పోక్సో చట్టం 2012లోని 5 ఆర్‌డబ్ల్యూ 6 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సేకరించిన ఆధారాలు,సాక్ష్యాలను కోర్టులో సమర్పించి ప్రాసిక్యూషన్ అభియోగాలను నిరూపించింది.నిందితుడిని ఐపీసీ 376(2) కింద దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం 10 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని,అలాగే బాధితురాలికి రూ.7 లక్షల పరిహారం అందించాలని ఆదేశించింది.ఈ కేసులో హెడ్ కానిస్టేబుల్ ఎం. రాములు మొదటి దర్యాప్తు అధికారిగా, సీఐ డి.వెంకటేశ్వర్లు రెండవ దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు.స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ ప్రాసిక్యూషన్ తరఫున వాదించగా, భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ ఎం. కల్పన బాధితురాలికి న్యాయ సహకారం అందించారు.బాలికలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా పోలీస్ శాఖ కృషి చేస్తోందని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని మంగళితండ, కాపుగల్లు, కూచిపూడి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు. మంగలితండ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయ భవనాన్ని, కూచిపూడి గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, కాపుగల్లులో రూ.24లక్షల వ్యయంతో నిర్మించిన మరో అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే తమ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు వెచ్చించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ధరావత్ బాబ్జీ, కాసాని సంధ్య, అప్పారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్సకాని శంభేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త గుర్వయ్యలు పాల్గొన్నారు.

## న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయండి

ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆదిరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా కోర్టులో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను తక్షణమే భర్తీ చేసి, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆదిరెడ్డి కోరారు. నల్లగొండ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పి.వసంత్‌ను ఐఏఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ కోర్టుల్లో పలు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉండటంతో కేసుల విచారణపై ప్రభావం పడుతోందన్నారు.ఫ్యామిలీ కోర్టు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి,స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అదనపు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయడానికి రికమెండ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.న్యాయస్థానాల్లో కేసుల భారం తగ్గించి,కక్షిదారులకు సకాలంలో న్యాయం అందించేందుకు అదనపు కోర్టుల ఏర్పాటు ఎంతో అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి,సీనియర్ నాయకులు గుండె వెంకటేశ్వర్లు,గోగికార్ జవహర్‌లాల్,ఎం.డి నజీరుద్దీన్,నాయకులు ఐలేష్,బరిగేల నగేష్,బరిగేల వెంకటేష్,కొండాపురం అరుణ్‌కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వరమే పరిష్కారం



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** అధికారులు ప్రజావాణిలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం జరుగు ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 70 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా పరిషత్ సిఈఓ శిరీష, సిపిఓ కిషన్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహారావు పాల్గొన్నారు.



### పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 74 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 47, సర్వే ల్యాండ్స్ 5, ఉపాధి కల్పన 3, గ్రామీణ అభివృద్ధి 2, పంచాయతీ 2, మున్సిపాలిటీ 2, ఎంపీడీవో లు 2, బీసీ వెల్ఫేర్ 2, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, సంక్షేమ, ఉద్యానవన, ఎల్.డి.యం, చేనేత మరియు జౌళి, మార్కెటింగ్, కోపరేటివ్, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కృతిక, సాత్విక్, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఢిల్లీ ధర్నాకు సిపిఐ, ఎఐటియుసి శ్రేణులు



ప్రజాపక్షం/మావల: సిపిఐ, ఎఐటియుసి జాతీయ కమిటీల పిలుపు మేరకు 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో భాగంగా నాయకులు నాగపూర్ స్టేషన్ నుంచి డిల్లీకి బయలుదేరారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ నాయకత్వంలో కారికులు, విద్యార్థులు ఈ ప యనమయ్యారు.విలాస్ మాట్లాడుతూ.. కేంద్రం తెచ్చిన 4 కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, కనీస పెన్షన్ రూ. 10,000 అందించాలని డిమాండ్ చేశా రు. జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరా రు.నాయకులు నారాయణ రెడ్డి, నరేష్, మున్సిఫ్, అశోక్, శేఖర్ పాల్గొన్నారు.

## నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్‌లకు మోక్షం కల్పించాలి

### సిపిఐ డిమాండ్



ప్రజాపక్షం/కోటగిరి : నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి నిరుపేదలకు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ సోమవారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి పంపిణీ చేయాలని ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.మండల కేంద్రంలో పాలిటెక్నికల్ కాలేజీ దగ్గర గత ప్రభుత్వం 2023లో 6.4 కోట్లతో 120 ఇల్లు నిర్మాణం చేపట్టారని ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్లకు అప్పజెప్పామని సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి నిధులు లేక మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయారని దాంతో స్వంతింటి కల నిరుపేదలకు లేకుండా పోయిందని, లక్షల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మధ్యలోనే వదిలేయటంతో శిథిలావస్థకు చేరటంతో పేద ప్రజల కిరాయి ఇళ్లోల్ల నివసిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని స్వంత స్థలాలు లేక పేద ప్రజలు ఎంతమంది ఉన్నారని వారి కోసం అయినా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకుని నిలిచిపోయిన నిర్మాణ పనుణ పనులను వెంటనే పూర్తి చేసి గ్రామంలోని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తుందని, లేని యెడల దశల వారిగా ఉద్యమాలు చేపడుతామన్నారు.సిపిఐ మండల నాయకులు గంగాధర్, రవి, సాయిలు, రాజయ్య పాల్గొన్నారు.


## కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/భీమ్‌గల్ : భీమ్‌గల్ పురపాలక కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మీ (11),షాదీముబారక్ (4)పథకాల లబ్ధిదారులకు చెక్కులపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 15 చెక్కులను లబ్ధిదారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరె నాగమణి స్వామి కౌన్సిలర్లతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకాలతో వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మున్సిపల్ కమీషనర్ గజానంద్, కౌన్సిలర్లు మహ్మద్ అంజుమ్‌అలీ, తోట సతీష్, నీలం రవి, నాయకులు నర్సయ్య, నాగేంద్రబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యల ను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా,ప్రజలు విద్య,వైద్యం,ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు,భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు.డిఆర్ఓ రాథోడ్ రమేష్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి డాక్టర్ రేవంత్

ప్రజాపక్షం/కాసిపేట : వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ రేవంత్ సూచించారు. సోమవారం పెద్ద ధర్మారం గ్రామంలో వైద్య శిబిరం, డ్రై డే కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో పైరిత్రం పిచికారీ చేయడంతో పాటు ఇంటింటి జ్వర సర్వే చేపట్టి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో మొత్తం 46 మందికి ఒపి పరీక్షలు నిర్వహించగా, నలుగురు జ్వర బాధితులను గుర్తించారు. వారికి ఆర్డి మలేరియా, డెంగీ పరీక్షలు చేయగా నెగెటివ్ వచ్చిందని, అవసరమైన వారికి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పి హరీష్, ఎఎన్ఎం కోమల, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, బ్రీడింగ్ చెకర్ కిరణ్, ఆశా కార్యకర్త రేహానా పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకే ప్రభుత్వ ప్రాధాన్యం : కలెక్టర్



ప్రజాపక్షం/మంచిర్యాల : ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విశేషంగా కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సోమవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. గోదావరి తీరంలో 2027 పుష్కర ఘాట్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నా ణ్యమైన విద్యతో పాటు పోషకాహారంతో కూడిన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. సింగరేణి సంస్థ సిఎస్ఆర్ కింద రూ.8 కోట్ల నిధులు అందించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు 7 శాతం పెరిగాయని, దాదాపు 4 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ నుం చి సర్కారు బడుల్లో చేరారని వివరించారు. గో దావరి పుష్కరాల కోసం జిల్లాలోని ఘాట్ల వద్ద సుమారు 6 లక్షల మంది భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని 17 మండలాల పరిధిలో గల 691 పాఠశాలలు, 13 జూనియర్ కళాశాలల్లోని దా దాపు 50 వేల మంది విద్యార్థులకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వేడివేడిగా అల్పాహారం అందుతుందని తెలిపారు. పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ.12 కోట్లు, గూడెం సత్యనారాయణ స్వామి, మంచిర్యాల విశ్వనాథ ఆలయాల అభివృద్ధికి రూ.58 కోట్లు వెచ్చించి శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎ. భాస్కర్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, సింగరేణి అధికారులు బుద్ధ ప్రకాష్, రాధాకృష్ణ, హరే కృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు సత్య చంద్ర దాస్, కాంతయ్యదాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భానేష్, కార్పొరేటర్లు చిలువేరు జ్యోతి, శేరు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



ప్రజాపక్షం/బెల్లంపల్లి : రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం మండలంలోని చాకపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సమగ్ర భూ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ సర్వే సరిహద్దుల చట్టం 1923 ప్రకారం గ్రామంలో చేపట్టే రీ సర్వే ప్రక్రియపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే ద్వారా హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు స్పష్టంగా నమోదవుతాయన్నారు. భూ రికార్డుల సమస్యలను పరిష్కరించి రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించడంతో పాటు రైతులు సరైన పత్రాలతో సహకరించాలని కోరారు. సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్, సర్పంచ్ జంబి మౌనిక నరేష్, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

ప్రజాపక్షం/మెదక్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా బేటీ బచావోబేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులకు రాఖీలు కట్టి, బాలికల రక్షణ, విద్య, సమానత్వం, సాధికరతకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలనే సందేశాన్ని అందించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బాలికల హక్కులు, భద్రత, విద్య భవిష్యత్ అభివృద్ధికి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, వారి విద్యను ప్రోత్సహించడం, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాఖీ వేడుకల ద్వారా అన్నాచెల్లెళ్ల అనుబంధంతో పాటు బాలికల భద్రత గౌరవాన్ని కాపాడాలనే సామాజిక బాధ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. అధికారులు, విద్యార్థులు సంబంధిత సిబ్బంది పాల్గొని "బాలికలను రక్షిద్దాంబాలికలను చదివిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లో కి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేశారు.

## విముక్త జాతుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### కలెక్టర్ కె.హరిత



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జిల్లాలోని విముక్త జాతుల ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం, సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విముక్త జాతుల దినోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. విముక్త జాతుల వారికి గూడు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింపజేయడంతో పాటు పిల్లల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. బ్రిటిష్ కాలం నాటి నిర్బంధ చట్టాన్ని స్వాతంత్ర్యం వచ్చాక రద్దు చేసి డి నోటిఫైడ్ ట్రైబ్స్‌గా గుర్తించారని వివరించారు. వారి సంప్రదాయ వృత్తులు, కళలు, జానపద ప్రదర్శనలు తెలంగాణ సంస్కృతికి ఎంతో విలువైన సంపద అని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పించి ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, సమాజంలో సమాన గౌరవం దక్కేలా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నదీమ్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, విముక్త జాతుల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రూ.200 కోట్ల గురుకులాన్ని మండల కేంద్రంలోనే నిర్మించాలి

### సామాజిక కార్యకర్త తిరుపతి

ప్రజాపక్షం / పెంచికలపేట్ : పెంచికలపేట్ మండలానికి మంజూరైన రూ.200 కోట్ల ప్రభుత్వ సమీకృత గురుకుల పాఠశాలను మండల కేంద్రంలోనే నిర్మించాలని సామాజిక కార్యకర్త ఎలగందుల తిరుపతి డిమాండ్ చేశారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి సర్వే మ్యాప్ సిద్ధం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఎలకపల్లి శివారులోని సర్వే నంబర్ 61 భూమి వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా కోరామని, అధికారులు మ్యాప్ సిద్ధం చేయకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. అలాగే మండల కేంద్రం నుంచి కాగజ్‌నగర్ డిపోకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టిసి బస్సులు సక్రమంగా నడవకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దరోగపల్లి సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి ప్రజావాణిలో వినతి అందజేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా బస్సులను వేళకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిటి చిన్ను, పెంచికలపేట్ సర్పంచ్ షేక్ ఉస్మాన్, నాయకులు బిట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, ధమాజీ హరీష్, లచ్చన్న, రమేష్, పురుషోత్తం, శేఖర్ పాల్గొన్నారు.



## రూ.5 లక్షలతో సైడ్ డ్రైయిన్ పనులు

ప్రజాపక్షం / వాంకిడి : గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచి మురుగునీటి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ బెండారే కృష్ణాజీ తెలిపారు. మండలంలోని బంబార గ్రామ పంచాయతీ పరిధిలో రూ.5 లక్షల వ్య యంతో చేపట్టనున్న సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులను సోమవారం పూజలు నిర్వహించి ప్రారంభించారు.మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పనులను నాణ్యతాతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వార్డు సభ్యులు సాలక్క, గంగారాం, మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్, శ్యాంరావు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## వేగవంతంగా రైల్వే ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియ

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్రంలో చేపట్టే రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. రైల్వేలైన్ల విస్తర్ణ, డబ్లింగ్ ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా జిల్లాలో చేపట్టాల్సి ఉన్న భూసేకరణ ప్రక్రియ విషయమై సిఎస్ సంజయ్ జాజు సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ ఆయా జిల్లాల వారిగా నిర్దేశిత రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై సంబంధిత కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలలో అనవసర జాప్యానికి తావు లేకుండా భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో భూయజమానులతో సంప్రదింపులు జరుపుతూ నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి శివారులో బైపాస్ లైన్ కోసం భూసేకరణ ప్రక్రియ పురోగతిలో ఉందని కలెక్టర్ భవేష్ మిశ్రా సిఎస్ దృష్టికి తెచ్చారు. నిజామాబాద్ మీదుగా కొనసాగే ముత్కేడ్‌మేడ్చల్ డబ్లింగ్ పనులకు కూడా భూసేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ రాజేంద్రకుమార్, అధికారులు పాల్గొన్నారు.౦.

## రాష్ట్రసాధనలో గైని పాత్ర కీలకం



### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

ప్రజాపక్షం/నిజామాబాద్ : తెలంగాణ రాష్ట్రసాధనలో గైని గంగారాం పాత్ర కీలకమని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం 40 సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ లో విధులు నిర్వహిస్తూ సూపరింటెండెంట్‌గా పదవి విరమణ చేస్తున్న టీఎన్‌జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారాం పదవి విరమణమహోత్సవ కార్యక్రమం టీఎన్‌జీఓ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జెఎసి జిల్లా చైర్మన్ టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమంత్‌కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర చైర్మన్ టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి హుస్సేని ముజీబ్, రాష్ట్ర సహాధ్యక్షులు ముత్యాల సత్యనారాయణగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశవేణు పాల్గొని గైని గంగారాం ఆదర్శ దంపతులను శాలువతో గజమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించటంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించటంలో ముఖ్య పాత్ర పోషించాలని గుర్తు చేశారు. ప్రవీన్‌రాజ్, సూర్యప్రకాష్, కార్తీక్, మారుతి, గీతారెడ్డి, రాజేశ్వర్, చరణ్, సుధాకర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ రామ్ లీలా మైదానంకి చేరుకున్న సంగారెడ్డి జిల్లా ప్రతినిదులు



ప్రజాపక్షం/సంగారెడ్డి : న్యూఢీల్లీ రామ్ లీలా మైదానం క్లి సంగారెడ్డి జిల్లా ప్రతినిదులు చేరుకున్నట్లు సిపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ తెలిపారు. రామ్ లీలా మైదానంలో పర్యవేక్షణలో భాగంగా సిపిఐ ఎంపిపి సంతోష్ కుమార్ ని కలవడం జరిగింది. అనంతరం స్టేజ్ పర్యవేక్షణలో ఉన్న తెలంగాణ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర సహాయ కార్యదర్శిలు, ఈటీ నరసింహ తక్కడపల్లి శ్రీనివాస్ ,రాష్ట్ర సెక్రటేరియట్ మెంబర్స్,బాల నరసింహ శంకర్ జిల్లా పార్టీ నాయకులు ఉన్నారు.

## పాలన చేతకాక కాంగ్రెస్ కౌన్సిలర్లపై తప్పుడు ఆరోపణలు

### మున్సిపల్ చైర్మన్ తీరుపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం



ప్రజా పక్షం/ఖానాపూర్ : మున్సిపాలిటీలో పాలనను సక్రమంగా నిర్వహించలేక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ కౌన్సిలర్లు మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్‌ను కాంగ్రెస్ కౌన్సిలర్లు వేధిస్తున్నారంటూ చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు.సోమవారం ఖానాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ,మున్సిపల్ కమిషనర్ మాట్లాడిన తీరు పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి ప్రజలకు స్పష్టమవుతుందన్నారు. కమిషనర్ తనను సరెండర్ చేయాలని కోరినట్లు స్వయంగా చెప్పారని, అందుకు గల పరిస్థితులను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.పాలకవర్గంలోని కొందరు,ముఖ్యంగా చైర్ పర్సన్ భర్త మున్సిపల్ పరిపాలనా వ్యవహారాల్లో అతిగా జోక్యం చేసుకుంటూ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం వల్లే సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఆ సమస్యలను పక్కదారి పట్టించేందుకే తమపై నిందలు వేస్తున్నారని పేర్కొన్నారు.మున్సిపల్ సాధారణ సమావేశానికి చైర్‌పర్సన్ తో పాటు బీజేపీ కౌన్సిలర్లు సకాలంలో హాజరు కాకపోవడం వల్లే సమావేశం వాయిదా పడిందని, దీనిపై సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ కౌన్సిలర్లపై ఆరోపణలు చేయడం సరికాదని ప్రశ్నించారు.మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు.. అవినీతి, అక్రమాల్కు, ఏకపక్ష నిర్ణయాలకు మాత్రమే వ్యతిరేకం అని స్పష్టం చేశారు. అభివృద్ధి పేరుతో అధిక బిల్లులా..? అభివృద్ధి అంటే రూ. 33 వేల వాహన భత్యం బిల్లు పెట్టుకోవడమా? నాలుగు రోజులు వాటర్ ట్యాంకర్ తిప్పి రూ. 99 వేల బిల్లు చెల్లించే ప్రయత్నమా? బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వచ్చినప్పుడు జరిగిన సమావేశం ఖర్చుల పేరుతో రూ. 75 వేల బిల్లు పెట్టే ప్రయత్నమా? రోడ్డు ప్యాచ్ వర్క్ పేరుతో రూ.10 వేల పనికి రూ. 99 వేల వరకు బిల్లు చూపించే ప్రయత్నమా? అని కౌన్సిలర్లు ప్రశ్నించారు.ఖానాపూర్ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నాయకత్వంలో పనిచేస్తామని, ప్రజా ప్రయోజనాల విషయంలో ఎలాంటి ఒత్తిడికి తలొగ్గబోమని తెలిపారు.ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు,11వ వార్డు కౌన్సిలర్ రాజురా సత్యం,7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్,నాయకులు జమాల్ ఖురేషి, అమనుల్లా ఖాన్, షబ్బీర్ పాషా, జన్నారపు శంకర్,కుర్మా శ్రీనివాస్,భూక్యా గోవిందద్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సునడుపుతూ గుండెపోటుతో డ్రైవర్ మృతి

ప్రజాపక్షం/పాపన్నపేట: మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన పోతేదార్ సురేందర్(58) ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సు నడుపుతుండగా, గుండెపోటుకు గురై, స్టీరింగ్ మీదనే మృతి చెందాడు.గత కొన్నేళ్ల నుండి నారాయణఖేడ్ డిపోలో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా ఆదివా రం హైదరాబాద్ డ్యూటీపై వెళ్ళాడు. బోయిన్ పల్లి ప్రాంతంలో తీవ్రమైన గు ండెపోటుకు గురి కాగా, బస్సును పక్కన నిలిపి, స్టీరింగ్ పై అలాగే వడి పోయాడు. ఆయన తీసుకున్న నిర్ణయం వల్ల, పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణికులు, వెంటనే ఆసుపత్రికి తరలించేలోగానే సురేందర్ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. అంత్యక్రియలు పాపన్నపేటలో జరిగాయి.

## టీచర్ సస్పెన్షన్

### విద్యార్థినులతో అనుచిత ప్రవర్తన ఆరోపణలు

ప్రజాపక్షం/పాపన్నపేట : విద్యార్థినులతో అనుచితంగా ప్రవర్తించాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పాపన్నపేట ఉన్నత పాఠశాల టీచర్‌ను సస్పెండ్ చేస్తూ మెదక్ డీఈఓ రాజు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు విచారణ జరిపి, జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక అందజేశారు. ఇందుకు కనుగుణంగా ఆయన టీచర్‌ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు అందజేశారు.








ఫొటోలు
కె.అనిల్ కుమార్














## ఒకరోజు ముందే ఢిల్లీలో ఎర్రదండు

దేశ రాజధాని ఢిల్లీని రామ్ లీలా మైదానం ఎర్ర జెండాలతో నిండిపోయింది. సిపిఐ ఆధ్వర్యంలో రామ్‌లీలా మైదానంలో మంగళవారం నిర్వహించనున్న భారీ ర్యాలీకి దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణులు తరలివచ్చారు. రామ్ లీలా మైదాన్‌కు బిహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ నుండి వేలాదిగా సిపిఐ కార్యకర్తల రాకతో ఢిల్లీ వీధులు సందడిగా మారాయి. రైల్వే స్టేషన్లు, బస కేంద్రాలు, పార్టీ కార్యాలయాల వద్ద సందడి కనిపిస్తోంది.













# నల్లగొండలో భగ్గుమన్న రాజకీయ కక్షలు

**మంత్రి అద్దె ఇంటిపై బిజెపి శ్రేణులు కోడిగుడ్లు,టమాటాలతో దాడి.. మంత్రి ఫ్లెక్సీల ధ్వంసం**
**తీవ్ర ఉద్రిక్తత**
**బిజెపి కార్యాలయం, ఇందిరాభవన్ వద్ద భారీ పోలీసు బందోబస్తు**

**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం రాజకీయ వాతావరణం ఒక్కసారిగా భగ్గుమంది. అధికార కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య చోటుచేసుకున్న వరుస ఘటనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి.పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అద్దెకు ఉంటున్న ఇంటి వద్దకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి తన అనుచరులతో కలిసి వెళ్లి కోడిగుడ్లు,టమాటాలతో దాడి చేయడంతో పాటు అక్కడ ఏర్పాటు చేసిన మంత్రి ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన ఘటనతో వివాదం మొదలైంది.మంత్రి నివాసం వద్ద జరిగిన ఈ ఘటన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకోవడంతో పాటు పరస్పరం రాళ్లు రువ్వుకున్నట్లు సమాచారం.దీంతో అక్కడ భయానక వాతావరణం నెలకొంది.

**మంత్రి నివాసం వద్ద ఉద్రిక్తత**

శ్రీనగర్ కాలనీలోని మంత్రి అద్దె నివాసం వద్దకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని లక్ష్యంగా చేసుకుని నిరసన వ్యక్తం చేస్తూ కోడిగుడ్లు, టమాటాలు విసిరారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మంత్రి ఫ్లెక్సీలను ధ్వంసం చేశారు.ఈ ఘటనతో కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం



వ్యక్తం చేశాయి.సమాచారం అందుకున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది.పరిస్థితి మరింత విషమించకుండా పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు.

**బిజెపి కార్యాలయం వైపు కాంగ్రెస్ శ్రేణులు**

మంత్రి నివాసం వద్ద జరిగిన ఘటనను నిరసిస్తూ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ జిల్లా కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. పోలీసులు వారిని అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలను కాంగ్రెస్ కార్యకర్తలు చించివేసినట్లు సమాచారం. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాలు పరస్పరం నినాదాలు చేసుకుంటూ ఆందోళనకు దిగాయి.మంత్రి నివాసం వద్ద జరిగిన ఘటనకు ప్రతిచర్యగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు.

**భారీగా పోలీసుల మోహరింపు**

పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని డీఎస్‌పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీగా మోహరించారు.మంత్రి నివాసం, క్యాంపు కార్యాలయం, బీజేపీ జిల్లా కార్యాలయం, ఇందిరాభవన్ పరిసరాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మంత్రి నివాసం వద్ద జరిగిన ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు




డిమాండ్ చేస్తుండగా.. తమ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు కోరుతున్నారు. ఒకేరోజు చోటుచేసుకున్న వరుస పరిణామాలతో నల్లగొండలో కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ విభేదాలు తారస్థాయికి చేరాయి. ఇరువర్గాల ఆందోళనలు, పరస్పర దాడుల ఆరోపణల నేపథ్యంలో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు కీలక ప్రాంతాల్లో భారీ బందోబస్తు కొనసాగిస్తున్నారు.

## చురుగ్గా రుతుపవనాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశామన్నారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయన్నారు. వర్షాల సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

## యూత్ కాంగ్రెస్ యత్నం

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్దకు చేరుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. కార్యాలయానికి నల్లరంగు పూసి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ జెండాతో పాటు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో బిజెపి కార్యాలయం పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## పదపద.. ఢిల్లీ వెళ్దాం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నాటికి వేల సంఖ్యలో రామ్ లీలా మైదాన్ కు బీహార్ ,ఉత్తర పదేశ్ ,పంజాబ్ ,తెలంగాణ , పశ్చిమ బెంగాల్ నుండి పెద్ద ఎత్తున సిపిఐ శ్రేణులు చేరుకున్నారు. వీరి కోసం ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేశారు. ఎవరికి వారికి తెచ్చుకున్న సద్దులు భోజనాలు తిని వారంతా అక్కడే విశ్రమించారు. రామ్ లీలా మైదానంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

**12 ఏళ్ల వైఫల్యాలను ఎండగట్టేందుకే..**

ప్రధాని మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం 12 ఏళ్ల వైఫల్యాలను ఎండ గ డుతూ, కేంద్రంలో ప్రభుత్వం మారి తీరాల్సిందేననే నినాదంతో సిపిఐ దేశవ్యాప్తంగా ప్రచారోద్యమాన్ని నిర్వహించింది. ఆగస్టు 6 నుంచి 12వ తేదీల వరకు అన్ని రాష్ట్రాల్లో పాదయాత్ర నిర్వహించి పెరుగుతున్న ధరలు నిరుద్యోగం, సహా విద్య వైద్యం సామాజిక న్యాయం కనీస మద్దతు ధర తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లింది. ఈ కార్యక్రమానికి ముగింపుగా సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో బదలావ్ జరూర్ హై పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తుంది.

**ఉత్తరప్రదేశ్ లో అరెస్టులపై రాజా ఆగ్రహం**

ఢిల్లీలో జరగనున్న బదలావ్ జరూరి హై సభకు రాకుండా సిపిఐ నాయకులు కార్యకర్తలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, పోలీసులు అడ్డుకోవడం పట్ల సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన రామ్ లీలా మైదాన్ లో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ యూపీలోని అత్రాస్ అలీగ్‌డ తదితర జిల్లాలలో సిపిఐ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి పోలీసులు అడ్డుకుంటున్నారని కొందరు అరెస్ట్ చేశారని తెలిపారు. సిపిఐ ర్యాలీతో పాలకులు కాంపితులవుతున్నారని, అందుకే ఇలాంటి దుశ్చర్యల పాల్పడుతున్నారని విమర్శించారు. వందేళ్ల చరిత్ర గల సిపిఐ కి ప్రజాస్వామ్యంలో రాజకీయ కార్యకలాపాలు ప్రదర్శన నిర్వహించుకునే రాజ్యాంగపరమైన హక్కు ఉందని,దీనిని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. బదలావ్ జరూరి హై సభకు మంచి స్పందన లభిస్తోందని, అన్ని రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఢిల్లీకి ప్రజలు చేరుకుంటున్నారని రాజా తెలిపారు.

**ఢిల్లీ చేరుకున్న సిపిఐ తెలంగాణ నేతలు**

దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రజాస్వామ్య హక్కుల హననం, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ చేపట్టిన 'చలో ఢిల్లీ—బద్లావ్ జరూరీ హై' కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.సెప్టెంబర్1న న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సభకు తెలంగాణ శ్రేణులు సోమవారం ఢిల్లీ చేరుకున్నాయి. సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఈ.టి.నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఎం.బాల నరసింహ తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. సిపిఐ రాజ్యసభ సభ్యులు, జాతీయ కార్యదర్శి సందోష్ కుమార్‌తో కలిసి వారు రామ్‌లీలా మైదాన్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఈ.టి.నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా కార్మికులు, కర్షకులు, యువత, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రజాస్వామ్య హక్కులపై దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలను సమీకరించడమే 'బద్లావ్ జరూరీ హై' కార్యక్రమం లక్ష్యమని వారు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో నడిపించేందుకు ఈ సభ చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుందని తెలంగాణ ప్రతినిధులు తెలిపారు.

రామ్‌లీలా మైదాన్‌లో జరిగే జాతీయ స్థాయి నిరసన ప్రదర్శనలో తెలంగాణ బృందం క్రియాశీలకంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పనుందని తెలిపారు.

## గ్రీన్‌హబ్‌గా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులు, పర్యావరణహిత పరిశ్రమలను ఆకర్షించే లక్ష్యంతో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులు సదస్సులో పాల్గొనాలని కోరారు. గ్రీన్ బిల్డింగ్స్ కేవలం సంపన్న వర్గాలకే పరిమితం కాకూడదని భట్టి అన్నారు. సామాన్యుల ఇళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లోనూ పర్యావరణహిత నిర్మాణాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. 'గ్రీన్ అంటే ఖరీదైనదనే అపోహ తొలగాలి' అన్నారు.సహజ కాంతి, నీరు, విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించేలా భవనాలను రూపొందిస్తే పర్యావరణంతో పాటు నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. విద్యుత్ ఆదా చేయడం అంటే విద్యుత్ ఉత్పత్తి అవసరాన్ని తగ్గించడమేనని పేర్కొన్నారు. నగరాలు, పరిశ్రమలు, డేటా సెంటర్ల అవసరాలకు అనుగుణంగా సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన వనరులపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. సుస్థి ర మౌలిక వసతుల ప్రయోజనాలు హైదరాబాద్‌కే కాకుండా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు చేరాలని చెప్పారు. రాబోయే రోజుల్లో పర్యావరణహిత నిర్మాణమే సాధారణ నిర్మాణ విధానంగా మారాలని ఆకాంక్షించారు.

## మరో నిర్భయ ఘటన

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వచ్చి, తన కజిన్ (బంధువు) నివసిస్తున్న నోయిడా సెక్టార్ 63కి వెళ్లే బస్సు ఎ క్కింది. వర్షం పడుతుండటంతో, రాత్రి 9 గంట ల సమయంలో ఆమె పొరపాటున పరి చౌక్ వద్ద బస్సు దిగింది అని 11వ తరగతి చదువుతున్న ఆ విద్యార్థిని పోలీసులకు చెప్పింది. కురుస్తున్న వ ర్షంలో నిలబడి ఉండగా, తన కజిన్ ఇంటికి ఇం కా సుమారు 25 కిలోమీటర్ల దూరం ఉందని ఆమె గ్రహించి రవాణా కోసం వెతుకుతుండగా, ఒక బస్సు ఆమె దగ్గరకు వచ్చి ఆగింది. తాము నోయిడా సెక్టార్ 63కి వెళ్తున్నామని, అక్కడ ఆమె ను దించుతామని కండక్టర్ ఆమెకు చెప్పాడు. అతని మాటలను నమ్మి ఆమె బస్సు ఎక్కింది. అయితే, ఆ రాత్రి ఆ బస్సు ప్రయాణికులను చేరవేర్చే విధుల్లో లేదు. సాంకేతిక లోపం తలెత్తడం తో మరమ్మతుల కోసం దానిని గ్రేటర్ నోయిడాలోని సూరజ్‌పూర్‌లో ఉన్న వర్క్‌షాప్‌కు తీసుకెళ్లినట్లు ట్రావెల్ కంపెనీ, దర్యాప్తు అధికారుల ద్వారా వెల్లడైంది. కాగా, నిందితులిద్దరూ సాయంత్రం 5 గంటల సమయంలో వర్క్‌షాప్ నుండి బస్సును తీసుకుని, రాత్రి 9 గంటల ప్రాంతంలో తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. వారు సూరజ్‌పూర్ నుండి పరి చౌక్ వైపు, అడ్వాంట్ ప్రాంతం, నోయిడా సెక్టార్ 93 మీదుగా ప్రయాణించి, ఆ తర్వాత ఢిల్లీ, కశ్మీరీ గేట్ వైపు వెళ్లారు. అత్యాచారానికి పాల్పడిన తరువాత బాలికను కశ్మీరీ గేట్ వద్ద వదిలివేయగా, అక్కడి నుండి ఆమె ఆటోరిక్షాలో పోలీస్ స్టేషన్‌కు చేరుకోగలిగింది. కాన్పూర్‌కు చెందిన బస్సు డ్రైవర్ కుల్‌దీప్ (39), కండక్టర్ సందీప్ (26) అనే నిందితులను ఉత్తర ఢిల్లీలోని తిమార్‌పూర్ పార్కింగ్ స్థలం నుండి ఆగస్టు 4న అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ దుర్ఘటన సమయంలో, కండక్టర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించాడని, డ్రైవర్ కూడా ఆ చర్యలో సహకరించాడని పోలీసులు పేర్కొన్నారు. ఆమె ప్రతిఘటిస్తే చం పేస్తామని ఆ ఇద్దరు వ్యక్తులు బెదిరించారని పోలీసులు తెలిపారు. అనంతరం ఆ బాలికకు నిర్వహించిన వైద్య పరీక్షలో అత్యాచారం జరిగినట్లు నిర్ధారణ అయింది. ఫోరెన్సిక్ పరీక్ష సమయంలో, బస్సు లోపల బాలిక జుట్టు పోగులను ఒక బృందం స్వాధీనం చేసుకుందని పోలీసులు తెలిపారు. అదే రోజు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు, ఫోరెన్సిక్ దర్యాప్తు ఇంకా కొన సాగుతున్నందున దాని గేట్లను ఇపు ్పడు మూసివేశారు. అవసరమైన లాంఛనాలను పూర్తి చేసిన తర్వాత, పోలీసులు బాలికను ఆమె కుటుంబానికి అప్పగించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com